

జ్ఞాని పురుష్ దాదా భగవాన్ నిర్వచించిన

# కర్మ విజ్ఞానం





Telugu

జ్ఞాని పురుష్ దాదా భగవాన్ నిర్వచించిన

# కర్మ విజ్ఞానం

మూల గుజరాతి సంకలనం - డా.నీరు బెహన్ అమీన్

తెలుగు అనువాదం - మహాత్మగణం

**ప్రకాశకులు :** అజీత్ సి.పటేల్
దాదా భగవాన్ విజ్ఞాన్ ఫౌండేషన్
1, వరుణ్ అపార్ట్‌మెంట్, 37,శ్రీమాలి సొసైటీ
నవరంగ్‌పురా పోలీస్ స్టేషన్ ఎదురుగా,
నవరంగ్‌పురా, అహ్మదాబాద్ – 380009
గుజరాత్, భారత్
**ఫోన్:** + 91 7935002100, +91 9328661166/77

**కాపీ రైట్ :** © Dada Bhagwan Foundation,
5, Mamta Park Society, B\h. Navgujarat College,
Usmanpura, Ahmedabad -380014, Gujarat, India.
**Email :** info@dadabhagwan.org
**Tel :** +91 9328661166/77

**All Rights Reserved. No part of this publication may be shared, copied, translated or reproduced in any form (including electronic storage or audio recording) without written permission from the holder of the copyright. This publication is licensed for your personal use only.**

**మొదటి ముద్రణ** : November 2025 (500 Copies)

**భావ మూల్యం** : 'పరమ వినయం', మరియు "నాకు ఎంతమాత్రం తెలియదు. అదే భావన

**ధర** : Rs. 75

**ముద్రిక** : అంబా మల్టి ప్రింట్
హెచ్.బి.కపాడియా న్యూ హైస్కూల్ ఎదురుగా,
ఛత్రల్–ప్రతాప్పురా రోడ్, ఛత్రల్,
తాలూకా. కలోల్, జిల్లా.
గాంధీనగర్ – 382729, గుజరాత్.
**ఫోన్:** +91 79 3500 2142

**ISBN/eISBN** : 978-81-981667-8-4

**Printed in India**

# త్రిమంత్రం



నమో అరిహంతాణం

నమో సిద్ధాణం

నమో ఆయరియాణం

నమో ఉవజ్ఝాయాణం

నమో లోయే సవ్వ సాహూణం

ఏసోపంచణమోక్కారో,

సవ్వాపావప్పణాసణో

మంగళా ణం చ సవ్వేసిం,

పడమం హవయీ మంగళం

ఓం నమో భగవతే వాసుదేవాయ

ఓం నమో శివాయ

జై సచ్చిదానంద







# దాదా భగవాన్ ఎవరు?

అది జూన్ 1958 లో ఒక సాయంత్రం సమయం సుమారు 6:00, ప్రదేశం రద్దీగా ఉన్న సూరత్ పట్టణ రైల్వే స్టేషన్‌లో ప్లాట్‌ఫార్మ్ నం.3.లో బెంచీ మీద కూర్చునివున్న శ్రీ అంబాలాల్ మూల్జీ భాయ్ పటేల్ అనే దేహమందిరంలో, ప్రకృతిపరంగా, అక్రమ రూపంలో, ఎన్నో జన్మలుగా వ్యక్తమయ్యేందుకు ఆత్రుతగా ఎదురుచూస్తున్న 'దాదా భగవాన్' పూర్ణ రూపంలో ప్రకటితమయ్యారు, ఆధ్యాత్మిక అద్భుతంలా. ఒక గంట సమయంలోనే ఆయనకు విశ్వ దర్శనం అయింది. "నేనెవరు? భగవంతుడు ఎవరు? విశ్వాన్నంతా ఎవరు నడిపిస్తున్నారు? కర్మ అంటే ఏమిటి? ముక్తి అంటే ఏమిటి?" ఇలాంటి ప్రపంచంలో ఆధ్యాత్మిక ప్రశ్నలన్నిటికీ సమాధానం వచ్చింది. ఈ విధంగా దైవం, విశ్వానికి సంబంధించిన ఒక అద్వితీయమైన పూర్ణ స్వరూప దర్శనం కావించింది, దాని ఫలస్వరూపమే శ్రీ అంబాలాల్ మూల్జీ భాయ్ పటేల్, గుజరాత్‌లోని చరోతర్ క్షేత్రంలోని భాదరణ్ గ్రామంలో పాటీదార్, ఒక కాంట్రాక్ట్ పని చేసే వ్యక్తి, అయినా కూడా సంపూర్ణ వీతరాగ పురుషుడు.

"వ్యాపారంలో ధర్మం పాటించాలి కాని, ధర్మాచరణలో వ్యాపారం చేయగూడదు" అనే సిద్ధాంతంతోనే ఆయన జీవితమంతా గడిపారు. ఆయన ఎప్పుడూ ఎవరి దగ్గరి నుంచీ డబ్బు తీసుకోలేదు సరికదా తన ఆదాయం నుంచే తీర్థయాత్రలు చేసే భక్తులకు ఆర్థిక సహాయం చేసారు.

ఆ విధంగా ఆయనకు కేవలం రెండు గంటలలోనే సిద్ధించిన అద్భుతమైన జ్ఞానాన్ని ఉపయోగించి, ఆయన ఎందరో ముముక్షువులకు ఆత్మజ్ఞానాన్ని ప్రసాదించారు. దాన్ని ఆయన అక్రమ మార్గం అని అన్నారు. అక్రమ అంటే ఒక క్రమం లేని అర్థం. క్రమం అంటే ఒక మెట్టు పైన మరో మెట్టుని క్రమంగా ఎక్కుతూ వెళ్ళటం. అక్రమ మార్గమంటే షార్ట్‌కట్‌లో లిఫ్ట్ ద్వారా పైకి చేరుకోవటం.

ఆయన "దాదా భగవాన్ ఎవరు" అన్న రహస్యాన్ని స్వయంగా చెప్తూ, "మీ ముందు కనిపిస్తున్న ఈ ఆకారం దాదా భగవాన్ కాదు. ఈయన ఎ.ఎమ్.పటేల్. మేము ఒక జ్ఞానపురుషుడను, లోపల ప్రకటితమైనది దాదా భగవాన్. దాదా భగవాన్, 14 లోకాలకు నాధుడు. ఆయన మీలో కూడా ఉన్నాడు. అందరిలోనూ ఉన్నాడు. మీలో అవ్యక్త రూపంలో ఉన్నాడు, నాలో సంపూర్ణ రూపంలో వ్యక్తమై ఉన్నాడు. ఆ దాదా భగవాన్ గారికి నేను కూడా ప్రణామం చేస్తాను"

# ఆత్మజ్ఞానానికి ప్రత్యక్ష లింక్

"నేను నా చేతులతో కొందరికి సిద్ధిని ప్రసాదించబోతున్నాను. నా తర్వాత ముందుకు నడిపేవాళ్ళు ఉండాలి కదా! నా తర్వాత కూడా మనుషులకు మార్గం చూపించేవాళ్ళుండాలి కదా!"

–దాదాశ్రీ

పరమ పూజ్య దాదాశ్రీ పల్లెపల్లెకు దేశవిదేశాలలో తిరుగుతూ ముముక్షువులకు సత్సంగం, ఆత్మజ్ఞాన ప్రాప్తిని కలిగిస్తూవచ్చారు. వీరు తమ జీవితకాలంలోనే పూజ్య డా.నీరు బెహన్ అమీన్ (నీరూ మా) కి ఆత్మజ్ఞానాన్ని కలిగించి జ్ఞానసిద్ధిని ప్రసాదించారు. దాదాశ్రీ దేహాన్ని చాలించిన తర్వాత నీరూ మా, ముముక్షువులకు సత్సంగం, ఆత్మజ్ఞాన ప్రాప్తిని నిమిత్త భావనతో చేస్తూవస్తున్నారు. పూజ్య దీపక్ భాయ్ దేశాయ్‌కి దాదాశ్రీ, సత్సంగాన్ని నిర్వహించే సిద్ధిని ప్రసాదించారు. నీరు మా సమక్షంలోనే, ఆమె ఆశీర్వాదంతోనే పూజ్య దీపక్ భాయి దేశవిదేశాలలో ఎన్నో ప్రాంతాలకు వెళ్ళి, ముముక్షువులకు ఆత్మజ్ఞాన ప్రాప్తిని కలిగించి వచ్చారు. ఆ పని ఇప్పటికీ నీరూమా దేహాంతం తర్వాత కూడా కొనసాగుతూనేవుంది. ఆత్మజ్ఞాన ప్రాప్తి తర్వాత ఎందరో ముముక్షువులు ప్రపంచంలో ఉంటూ, తమ తమ బాధ్యతలను సక్రమంగా నెరవేరుస్తూ, ముక్త పురుషులుగా ఆత్మానందాన్ని అనుభవిస్తున్నారు.

ఈ గ్రంథంలో ముద్రితమైన వాణి, మోక్షార్థుల మార్గదర్శనంలో ఎంతో ఉ పయోగకరం. కానీ, మోక్షప్రాప్తి కోసం ఆత్మజ్ఞానాన్ని పొందటం అవసరం. అక్రమ మార్గంలో ఆత్మజ్ఞానాన్ని పొందేందుకు ఇప్పటికీ మార్గం తెరిచేవుంది. దీపకళిక మరో దీపాన్ని వెలిగించినట్లుగానే, ప్రత్యక్షంగా ఆత్మజ్ఞాని నుంచే ఆత్మజ్ఞాన ప్రాప్తిని కలిగించుకొని తన ఆత్మను జాగృతం చేసుకోవచ్చు.

# విన్నపం

జ్ఞాని పురుషులు పూజ్య దాదాభగవాన్ శ్రీముఖం నుంచి వెలువడ్డ ఆధ్యాత్మిక, వ్యావహారిక జ్ఞానానికి సంబంధించిన వాణిని రికార్డ్ చేసి, దానిని సంకలన సంపాదకీయాలతో పుస్తక రూపంలో ప్రచురించటం జరుగుతుంది. వివిధ విషయాల మీద వెలువడిన అద్భుతమైన సారస్వత సంకలనాన్ని ఈ పుస్తకాలలో చూస్తారు. అవి కొత్తగా చేరిన పాఠకులకు కూడా ఒక వరంలా పనిచేస్తుంది.

ఈ అనువాదాలలో, స్వయంగా దాదాజీ వాణిలాగానే వినిపించే విధంగా ఉండేందుకు విశేష ప్రయత్నాలు జరిగాయి. ఈ కారణంగా కొన్ని సందర్భాలలో తెలుగు వ్యాకరణానికి భిన్నంగా ఉందనిపించవచ్చు. కానీ, దాని వెనుకనున్న లక్ష్యాన్ని పరిగణనలోకి తీసుకుంటే ప్రయోజనకరంగా ఉంటుంది.

ఈ పుస్తకంలో ఎన్నో చోట్ల నిఘంటువులలోని వాక్యాలు కాక, దాదాశ్రీ ఉపయోగించిన వ్యాక్యాలను ఎక్కువ స్పష్టత రావటం కోసం తీసుకుని రాయటం జరిగింది. అందువలన కొన్ని చోట్ల ఇంగ్లీషు పదాలనే దీనికి మూలమైన హిందీ పుస్తకంలో హిందీ పదాలలా రాయటం జరిగింది. అదే దాదాశ్రీ శ్రీముఖం నుంచి వెలువడిన గుజరాతీ మాటలనైతే యథాతథంగా ఇటాలిక్స్‌లో రాయటం జరిగింది. ఎందుకంటే, వాటికి సమానమైన, వాటి పూర్తి అర్థాన్నిచ్చే హిందీ పదాలు లేవు కనుక. కాకపోతే వాటికి దగ్గర్లో ఉన్న హిందీ పదాలను ఆ పుస్తకాలలో చివర్లో ఇచ్చారు.

ఒక జ్ఞాని వాక్యాలను హిందీలో అనువాదం చేయటానికి వారి వంతు ప్రయత్నం చేసామని చెప్తున్నారు. అదే ప్రయత్నం తెలుగులో కూడా జరిగింది. కాకపోతే దాదాశ్రీ అందించిన ఆత్మజ్ఞానాన్ని యథాతథంగా పొందాలంటే, దాన్ని గుజరాతీలో చదివితేనే ఆ పని పూర్తిగా జరుగుతుంది. జ్ఞానపు లోతులలోకి వెళ్ళాలంటే, ఆ వాక్యాలలోని మర్మాన్ని పూర్తిగా అవగతం చేసుకోవాలంటే గుజరాతీ భాషను నేర్చుకోమని మేమివ్వగల సలహా.

అనువాదంలోని లోపాలకు మమ్మల్ని క్షమించవలసిందిగా ప్రార్థన.

# సంపాదకీయం

అకల్పిత, అనిర్ధారిత ఘటనల గురించి మనకి సామాన్యంగా టి.వి., వార్తాపత్రికల ద్వారా తెలుస్తాయి. ఉదాహరణకు, ప్లేన్ క్రాష్ అయింది, 400 మంది చనిపోయారు, పెద్ద బాంబు బ్లాస్ట్ అయింది, అగ్ని ప్రమాదం జరిగింది, భూకంపం వచ్చింది, వెయ్యిమంది మరణించారు అనేవి. యాక్సిడెంట్‌లో ఎంతోమంది మరణించారు, కొందరు రోగాలతో మరికొందరు జన్మ తీసుకుంటూనే చనిపోయారు. ఆకలి బాధతో కొందరు ఆత్మహత్య చేసుకున్నారు. ధర్మాత్ముడు తప్పు పనిచేస్తూ పట్టుబడ్డాడు. ఎందరో బిచ్చగాళ్ళు ఆకలితో చనిపోయారు. కానీ, సాధువులు, భక్తులు, జ్ఞానుల వంటి ఉన్నతమైన మహాత్ములు ఆత్మానందంలో జీవిస్తున్నారు. ప్రతి రోజు, ఢిల్లీలో జరిగే అత్యాకాండలు తెలుస్తుంటాయి. ఇలాంటి వార్తల వలన ప్రతివారి హృదయాలలో ఒక పెద్ద ప్రశ్న గుర్తు తలెత్తుతుంది– దీని రహస్యమేమిటి అని. దీని వెనుక గుహ్య కారణం ఏమైనా దాగి ఉందా? నిర్దోషులైన శిశువులు జన్మలోనే వికలాంగులు ఎందుకు అవుతున్నారు? హృదయం ద్రవిస్తుంది. బాగా మంథనం చేసిన తర్వాత కూడా సమాధానం దొరకదు. చివరకు, సమాధానం దొరకక, అంతా వారివారి కర్మలే అని హృదయ భారంతో సరిపెట్టుకుని వూరుకుంటాం. కర్మ అని అంటారు కదా, ఏమిటా కర్మ అంటే? ఏవిధంగా అది బంధిస్తుంది? అది ఎలా మొదలౌతుంది? మొట్టమొదటి కర్మ ఎక్కడి నుంచి మొదలైంది? కర్మల నుండి ముక్తి లభిస్తుందా? కర్మను అనుభవించటాన్ని తప్పించుకోవచ్చా? ఇదంతా భగవాన్ చేయిస్తారా లేక కర్మ చేయిస్తుంటుందా? మృత్యువు తర్వాత ఏమౌతుంది? కర్మ బంధం ఎవరు వేస్తారు? దాన్ని అనుభవించేవారెవరు? ఆత్మా, దేహమా?

కర్మ అని లోకలు దేన్ని అంటారు? ఉద్యోగ వ్యాపారాలు చెయ్యటం, పుణ్యకార్యాలు చెయ్యటం, దాన ధర్మాలు చెయ్యటం, వీటన్నిటినీ కర్మలను ఆచరించటం అంటారు. ఒక జ్ఞాని వాటిని కర్మలు అనడు, కర్మ ఫలాలు అంటాడు. పంచేంద్రియాలతో చూసేవాటిని, అనుభవం చెందేవాటిని, స్థూలమైనవాటిని, కర్మ ఫలాలు అంటే, డిశ్చార్జ్ కర్మలు అంటారు. పూర్వ జన్మలో ఛార్జ్ చేసినవి, ఈ

రోజు డిశ్చార్జ్ అవటానికి వచ్చాయి. రూపం తీసుకుని వచ్చాయి. ఇక ఇప్పుడు కొత్తగా ఛార్జ్ చేసే కర్మలు ఏవైతే ఉన్నాయో, అవి సూక్ష్మ రూపంలో ఉంటాయి. వాటి ఛార్జింగ్ పాయింట్ ఎవరికీ తెలియదు.

ఒక సేఠ్ దగ్గర ఒక ట్రస్ట్ సంస్థ ధర్మం పేరు మీద దానం చెయ్యమని ఒత్తిడి చేస్తే, ఆ సేఠ్ ఐదు లక్షల రూపాయలను దానం చేసాడు. ఆ తర్వాత ఆ సేఠ్ మిత్రుడు సేఠ్‌తో, 'అరె, ఇలాంటివాళ్ళకు నువ్వెందుకు ఇస్తావు? వీళ్ళంతా దొంగలు. నీ డబ్బులు తినేస్తారు' అంటాడు. అప్పుడు ఆ సేఠ్, 'వాళ్ళల్లో ఒక్కొక్కరినీ నేను గుర్తిస్తాను. కానీ ఏం చెయ్యను? ఆ సంస్థ ఛైర్‌మన్ నా వియ్యంకుడు. అందువలన అతని ఒత్తిడి మీద ఇవ్వవలసివచ్చింది. లేకపోతే ఐదు రూపాయలైనా ఇచ్చేవాడినా?' అంటాడు. ఐదు లక్షల రూపాయల దానం ఇచ్చిన సేఠ్ ఇతరుల దృష్టిలో ధన్యుడనిపించుకున్నాడు. అది అతని డిశ్చార్చ్ కర్మ అయితే సేఠ్ దాని ఛార్జింగ్ ఎలా చేసుకున్నాడు? ఐదు రూపాయలైనా ఇస్తానా! అని. అంటే లోపల సూక్ష్మంలో దానికి వ్యతిరేకంగా ఛార్జ్ చేసుకున్నాడు. దానివలన మరుజన్మలో అతను ఎవరికీ ఐదు రూపాయలు కూడా ఇవ్వలేడు. ఇక ఒక పేదవాడు ఆ సంస్థకి ఐదు రూపాయలు దానమిచ్చి, 'నా దగ్గరే గనక ఉంటే ఐదు లక్షలు ఇచ్చివుండేవాడిని!' అంటాడు. హృదయపూర్వకంగా ఇచ్చేవాడు మరు జన్మలో ఐదు లక్షల రూపాయలు ఇవ్వగలుగుతాడు. అలా బయటకు కనిపించేదంతా ఫలమైతే, లోపల సూక్ష్మంలో పడే బీజం గురించి ఎవరికీ తెలియదు. అంతర్ముఖులు అయినపుడు కనిపిస్తుంది. అది అర్థమైనప్పుడు భావం చెడిపోవటం జరుగుతుందా?

పూర్వ జన్మలో 'బాగా తాగి తిని అనుభవించాలి' అనే కర్మని బంధించుకుని వస్తే, అది సంచిత కర్మ! అది సూక్ష్మంలో స్టాక్‌లో ఉంటుంది. అది ఫలితాన్నివ్వటానికి సుముఖంగా ఉన్నపుడు, జంక్ ఫుడ్ (రద్దీ) తినటానికి ప్రేరణ కలుగుతుంది, దానితో తింటారు. అది ప్రారబ్ధ కర్మ. దానికి మళ్ళీ ఫలం వస్తుంది. అంటే, ఎఫెక్ట్ నుంచి ఎఫెక్ట్ వస్తుంది. దానివలన పొట్టలో నొప్పి, రోగాలు వస్తాయి. అవి క్రియమాణ కర్మలు!

పరమ పూజ్య దాదాశ్రీ కర్మ సిద్ధాంతాన్ని కూడా దాటి ఉండే 'వ్యవస్థిత శక్తి' ని 'జగత్ నియంత' అన్నారు. కర్మ అతనిలో అంశ మాత్రమే అవుతుంది. 'వ్యవస్థితం' లో కర్మ ఒదిగిపోతుంది కానీ కర్మలో 'వ్యవస్థితం' ఒదగదు. కర్మ అనేవి పూర్వ జన్మ నుంచి మనం బీజ రూపంలో సూక్ష్మంలో తీసుకునివచ్చినవి. అంతమాత్రంచేత ఏమీ కాదు. ఆ కర్మ ఫలం రావాలంటే ఆ బీజం వృక్షమై ఫలం వచ్చేటప్పటికి అందులో ఎన్ని సంయోగాలు అవసరమౌతాయి! విత్తనానికి నేల కావాలి, నీరు కావాలి, ఎరువు, శీతోష్ణాలు, టైయిమ్, ఈ సంయోగాలన్నీ జమకూడినపుడు మామిడి చెట్టు తయారౌతుంది, మామిడి పండు వస్తుంది. అవన్నీ ఫలాలని దాదాశ్రీ చాల అందమైన వివరణనిచ్చారు. కర్మ బీజాలు లోపల సూక్ష్మంలో పనిచేస్తుంటాయి.

చాలమందికి వచ్చే ప్రశ్న ఏమిటంటే, మొదటి కర్మ బంధం ఎలా ఏర్పడింది అని. ముందు కర్మా లేక ముందు దేహమా? ఇది ఎలాంటి ప్రశ్నంటే గుడ్డు ముందా, కోడి ముందా అన్నట్లుంటుంది. నిజానికి వాస్తవంలో ముందు 'కర్మ' అనేది ఏమీ లేదు వర్ల్డ్‌లో. కర్మ, ఆత్మ అనాది కాలం నుంచే ఉన్నాయి. మనం కర్మ అనేది జడతత్వానిది, ఆత్మ అనేది చైతన్య తత్వం. రెండు తత్వాలు వేరువేరు. తత్వమనేది సనాతనమైనది. సనాతనమైనది ఏదైతే ఉంటుందో దానికి ఆది ఎక్కడుంటుంది? ఇది ఆత్మ, జడతత్వాల సంయోగం. వాటిలో ఆరోపించిన భావాల ఆరోపణ జరుగుతూనేవస్తోంది. వాటి ఫలం ఇదిగో ఇలా ముందు నిలిచింది. సంయోగం వియోగ స్వభావం కలిగినటువంటిది. అందువలన సంయోగాలు వస్తాయి, తిరిగి పోతాయి. అందువలన వివిధ రకాల అవస్థలు ఎదురౌతుంటాయి, పోతుంటాయి. దానిలో రాంగ్ బిలీఫ్ కలిగేదేమిటంటే, 'ఇది నేను, ఇది నాది' అనేది. దానితో ఈ రూపమాన జగత్తు భాసితమౌతుంది. ఈ రహస్యం తెలిసినపుడు, ప్రపంచంలో రెండే వస్తువులు ఉంటాయి– శుద్ధాత్మ, సంయోగం. ఈ మాత్రం కూడా తెలుసుకోకపోవటంతో, రకరకాలుగా స్థూలమైన భాషలో కర్మ, దురదృష్టం, ప్రారబ్ధం అని అనవలసివచ్చింది. కానీ విజ్ఞానం చెప్పేది ఇదే– సంయోగాలన్నిటినీ దాటినట్లయితే ఆత్మలోనే ఉండగలుగుతారు. అప్పుడు కర్మ అనేదేమీ మిగిలి ఉండదు.

కర్మ బంధం ఎలా ఏర్పడుతుంది?
కర్తృత్వ భావనతో కర్మబంధం ఏర్పడుతుంది.

కర్తృత్వ భావమని దేన్ని అంటారు?
చేసేవారు వేరెవరో కానీ, 'నేను చేస్తున్నాను' అనుకునేది కర్తృత్వ భావం.

కర్తృత్వ భావం దేనివలన కలుగుతుంది?
అహంకారంతో.

అహంకారమని దేన్నంటారు?

స్వయంగా తాను కానపుడు, అక్కడ 'నేను' అనేది ఆపాదించుకుంటే, దాన్ని అహంకారమని అంటారు. అహంకారమనేది ఆరోపించుకున్న భావం. 'నేను చందూ భాయ్‌ని' అనుకుంటే అది అహంకారం. నిజానికి మీరు చందూలాలా? లేక చందూలాల్ మీ పేరా? పేరునే 'నేను' అనుకుంటారు, శరీరాన్ని 'నేను' అనుకుంటారు. నేను భర్తను అనేది రాంగ్ బిలీఫ్. వాస్తవానికి మీరు ఆత్మ స్వరూపులు, శుద్ధాత్మ మాత్రమే కానీ మీరు ఆ భావనలో లేరు. ఆ జ్ఞానంలో లేరు. అందుకే 'నేను చందూలాల్‌ని' నేను ఈ శరీరాన్ని అని అనుకుంటూవుంటారు. ఇదే అజ్ఞానం. దీనివలనే కర్మబంధం ఏర్పడేది!

*దేహధ్యాస వదిలిపెడితే నీవు కర్మకు కర్తవు కావు,*
*భోక్తవు కావు అన్నదే ధర్మంలోని మర్మం అని తెలుసుకో*
*–శ్రీమద్ రాజచంద్ర*

*నీవు జీవుడవైతే హరి కర్త అవుతాడు*
*శివుడవైతే పవిత్రమైన పదార్థానివి*
*–అఖా భగత్*

'నేను చందూలాల్‌ని' అనుకునేది జీవ దశ. 'నేను చందూలాల్‌ని కాను, వాస్తవానికి నేను శుద్ధాత్మను' అనే భావన జ్ఞానం, దాన్ని 'శివపదం' అన్నారు. మీరు స్వయంగా శివం, ఆత్మే పరమాత్మ, దాని స్వభావం ప్రాపంచిక విషయాలలో

ఏ కర్మాచరణ చేసేది కాదు. స్వాభావికంగానే ఆత్మ అక్రియ, అసంగం అయినది. నిరంతరం తాను 'ఆత్మ అని, స్వయంగా ఏమీ చేయను' అనే ధ్యాస కలిగి ఉంటే వారిని జ్ఞాని అంటారు. ఆ తర్వాత వారికి ఏ కొత్త కర్మయినా అంటదు. పూర్వపు డిశ్చార్జ్ కర్మలన్నీ ఫలాన్నిచ్చి డిశ్చార్జ్ అయిపోతాయి.

పూర్వజన్మలో నాటిన కర్మ బీజం బాపతు ఫలాలు ఈ జన్మలో లభిస్తాయి. అలాంటప్పుడు ఆ ఫలాలను ఎవరు ఇచ్చినట్లు? భగవానా? కాదు. వాటిని ప్రకృతి ఇస్తుంది. దీన్నే దాదాశ్రీ సైంటిఫిక్ సర్కమ్‌స్టాన్షియల్ ఎవిడెన్స్– 'వ్యవస్థిత శక్తి' అన్నారు. ఈ చార్జ్‌కి డిశ్చార్జ్ నేచురల్లీ, ఆటోమేటికల్లీ జరిగిపోతుంది. ఆ ఫలాన్ని అనుభవించేటప్పుడు అజ్ఞానంతో ఇష్టాయిష్టాలు, రాగద్వేషాలు చేయకుండా ఉండలేరు. దానివలన కొత్తగా బీజం వేస్తాడు. మరుజన్మలో వాటి ఫలితాలను అనుభవించాల్సివస్తుంది. జ్ఞాని అయినవాడు కొత్త బీజాలు పడకుండా నిలువరిస్తాడు. దానివలన పూర్వపు ఫలాలు పూర్తవటం, మోక్షపదం ప్రాప్తించటం జరుగుతుంది.

ఎవరైనా అవమానపరచినా, నష్టం కలిగించినా, వాళ్ళు కేవలం నిమిత్తులు, నిర్దోషులు. కారణం లేకుండా కార్యాన్వితులెలా అవుతారు? స్వయంగా అవమాన పడవలసిన బంధాన్ని వెంటతెచ్చుకున్నారు. దాని ఫలితం, దాని ఎఫెక్ట్ వచ్చితీరుతుంది. అందులో కనిపించే ఇతర వ్యక్తులంతా నిమిత్తులే. కేవలం బీజం తోనే ఫలం రాదు. అవసరమైనవన్నీ ఒక దగ్గర కూడితేనే అది వృక్షంగా తయారౌతుంది, తినటానికి ఫలాలు లభిస్తాయి. అందువలన ఈ ఫలాలు ఏవైతే వస్తాయో, ఇతర నిమిత్తమైనవేమీ లేకుండా ఎలా వస్తాయి? అవమానపడే విత్తనాన్ని మనమే నాటాము కనుక దాని ఫలమే మనకి వస్తుంది. అవమానం కలగటం కోసం ఎవరైనా నిమిత్తులు అవసరమే కదా. మరి అజ్ఞానంతో ఆ నిమిత్తులను దోషులుగా పరిగణించి వారి మీద కషాయం పెంచుకుంటే, మరో కర్మబంధాన్ని మనిషి జోడించుకుంటాడు. ఎదుటివాడు కేవలం నిమిత్తుడే, నిర్దోషే, నాకు కలుగుతున్న ఈ అవమానం నా కర్మ ఫలమే అనే ఈ జ్ఞానం కలిగివున్నట్లయితే, కొత్తగా మరో కర్మబంధం ఏర్పడదు, అంతవరకు ముక్తులౌతూ వుండగలుగుతారు. ఎదుటివారు దోషులుగా కనపడుతుంటే, వెంటనే వారిని నిర్దోషులుగా చూడండి.

వాళ్ళని ఒకవేళ దోషులుగా చూస్తే, దాని కోసం షూట్ ఎట్ సైట్ ప్రతిక్రమణ చేసినట్లయితే, ఆ బీజం దగ్ధమౌతుంది, ఇక మొలకెత్తదు.

ఇతర నిమిత్తమైనవన్నీ జమకూడినప్పుడు, మీరు స్వయంగా నాటిన బీజ ఫలం రావటం, స్వయంగా అనుభవించవలసిరావటం, ఆ ప్రాసెస్ అంతా ఓన్లీ సైంటిఫిక్ సర్కమ్‌స్టాన్షియల్ ఎవిడెన్స్ అవుతుంది, దాన్నే దాదాశ్రీ, 'వ్యవస్థిత శక్తి' ఫలితాన్నిస్తుంది అని అంటారు.

'జ్ఞాని పురుష్ పరమ పూజ్యశ్రీ దాదా భగవాన్ తన జ్ఞానావలోకనంతో ప్రపంచానికి 'కర్మ విజ్ఞానం' అందజేసారు. అది దాదాశ్రీ వాణిలో సంక్షిప్తంగా పుస్తక రూపంలో పొందుపరచటం జరిగింది. ఇది, పాఠకులకు ఎదురయ్యే సమస్యలకు సమాధానాలను వెతుక్కోవటంలో ఉపయోగపడుతుంది.

జై సచ్చిదానంద

**-డా.నీరు బెహన్ అమీన్**

### దాదా భగవాన్ నిర్వచించిన

# కర్మ విజ్ఞానం

## చేస్తున్నారా లేక చెయ్యవలసివస్తుందా?

**దాదాశ్రీ:** నీ విషయంలో ఎప్పుడైనా ఇష్టం లేకుండానే ఏమైనా చెయ్యవలసి వస్తుందా? అలా ఎప్పుడైనా నీ విషయంలో జరిగిందా? అలా జరుగుతుందా లేదా?

**ప్రశ్నకర్త:** ఔను. అలా జరుగుతుంది.

**దాదాశ్రీ:** లోకంలో ఇతరులకు కూడా అలా జరుగుతుండవచ్చు కదా? ఇష్టం లేకుండానే చెయ్యవలసివస్తుందంటే, అందుకు కారణమేమిటి? పూర్వజన్మలో చేసినదాని ఎఫెక్ట్ వచ్చిందన్నమాట. తప్పనిసరై చేస్తారంటే ఏమిటి దానికి కారణం?

ఈ ఎఫెక్ట్‌నే లోకులు కాజ్ అని అంటారు, ఆ ఎఫెక్ట్‌ని అర్థమే చేసుకోరు కదా! ఈ జగత్తులో మనుషులు దీన్ని కాజ్ అంటారు అంటే, ఇది నా ప్రమేయంతో చేసింది కాదు కాని ఈ పనిని నేను ఎలా చేసాను అని అనవద్దా? ఏ కర్మ చేసే ఇష్టమే లేదో, దాన్ని 'నేను చేసాను' అని ఎలా అంటారు? 'మీరు ఆ కర్మను చేసారు' అని ప్రపంచం ఎందుకు అంటోంది? ఎందుకంటే కనిపిస్తున్న క్రియనే లోకంలో 'కర్మ చేయటం' అని అంటారు. 'ఇతనే ఈ కర్మ బంధాన్ని ఏర్పరచుకున్నాడు' అంటారు మనుషులు. కానీ జ్ఞానికి ఇది పరిణామం అని అర్థమౌతుంది.

## భూమి మీదకు ఎవరు పంపించారు?

**ప్రశ్నకర్త:** మా అంతట మేమే జన్మ తీసుకున్నామా లేక పంపించేవారు వేరెవరైనా ఉన్నారా?

**దాదాశ్రీ:** పంపించేవారంటూ ఎవరూ లేరు. మీ కర్మలే మిమ్మల్ని తీసుకెళ్తాయి. వెంటనే అక్కడ జన్మ లభిస్తుంది. మంచి కర్మలైతే మంచి చోట జన్మ లభిస్తుంది, చెడు కర్మలుంటే చెడ్డ చోట లభిస్తుంది.

## కర్మ సిద్ధాంతం ఏమిటి?

**ప్రశ్నకర్త:** కర్మ పరిభాష ఏమిటి?

**దాదాశ్రీ:** ఏ పని చేసినా దాన్ని, 'నేను చేస్తున్నాను' అనే ఆధారం దానికి ఇచ్చినట్లయితే అది కర్మ అవుతుంది. 'నేను చేస్తున్నాను' అనే ఆధారమివ్వటాన్ని 'కర్మబంధం పెట్టుకోవటం' అవుతుంది. 'నేను చెయ్యటం లేదు', 'ఎవరు చేస్తున్నారు' అన్నవి తెలుసుకుంటే అది నిరాధారమౌతుంది, అలా కర్మ వదలిపెడుతుంది.

**ప్రశ్నకర్త:** కర్మ సిద్దాంతం ఏమిటి?

**దాదాశ్రీ:** నూతిలో 'నేను దొంగని' అని అంటే ఆ నుయ్యి ఏమంటుంది?

**ప్రశ్నకర్త:** 'నువ్వు దొంగవి' అని మన మాటకే ప్రతిధ్వని వస్తుంది.

**దాదాశ్రీ:** అంతే, అంతే! నీకు అది ఇష్టం లేకపోతే, 'నువ్వు మహారాజువి' అను. అప్పుడు అది కూడా 'నువ్వు మహారాజువి' అంటుంది. నీకు ఏది ఇష్టమో అది అను. ఇదే కర్మ సిద్ధాంతం! వకీలు అవటం నీకు ఇష్టమైతే వీకల్ కోర్స్ చెయ్యి, డాక్టర్ అవటం ఇష్టమైతే డాక్టర్ కోర్స్ చెయ్యి. కర్మ అంటే యాక్షన్. రియాక్షన్ అంటే ఏమిటి? అది ప్రతిధ్వని. రియాక్షన్ ప్రతిధ్వని అవుతుంది. దాని ఫలం రాకమానదు.

నుయ్యి ఏమంటుంది? ఈ జగత్తంతా నీ ప్రాజెక్టే అంటుంది. నువ్వు కర్మ అని దేన్నయితే అంటావో అది ప్రాజెక్ట్.

**ప్రశ్నకర్త:** కర్మ సిద్ధాంతం అనేది ఉందా లేదా?

**దాదాశ్రీ:** జగత్తంతా కర్మ సిద్ధాంతమే. వేరే ఏమీ లేదు. అది మీ ప్రమేయం వలనే బంధం అవుతుంది. ఈ ప్రొజెక్షన్ అంతా మీదే. ఈ దేహం కూడా మీరు తయారుచేసుకుందే. మీకు ఏమేం లభిస్తాయో అవన్నీ మీరు తయారుచేసుకున్నవే. అందులో వేరేవాళ్ళ చెయ్యి ఏమీ లేదు. అనంత జన్మల నుంచీ, హోల్ అండ్ సోల్ రెస్పాన్సిబిలిటీ అంతా మీదే.

## మీ సొంత ప్రొజెక్షనే

నూతిలోకి పోయి ఎవరైనా ప్రోజెక్ట్ చేస్తే, దానిమీద లోకులు, 'ఔను. ప్రాజెక్ట్ చేసే అవసరమైతే ఉంది' అంటారు. ఎందుకలా అంటారు అని నేను అడిగితే, 'నూతిలోకి పోయి నేనే అన్నాను, నువ్వు దొంగవి అని. అప్పుడు నుయ్యి నన్ను, 'నువ్వు దొంగవి' అన్నది. అప్పుడు నేను ప్రాజెక్ట్‌లో మార్పు చేసి, 'నువ్వు రాజువి' అంటే, అది కూడా 'నువ్వు రాజువి' అన్నది. కనుక, ఆ ప్రాజెక్ట్ నీ చేతిలోనే ఉన్నదా లేక వేరే ఎక్కడైనానా? ప్రాజెక్ట్‌లో మార్పు చేయటం అనేది నిజమే కానీ, అది నీ చేతిలో లేదు. అంటే, స్వతంత్రం ఉన్నది, లేదు కూడా. 'లేదు' అన్నది ఎక్కువ, 'ఉన్నది' అన్నది తక్కువగా ఉంది. అలా ఇది పరసత్తా జగత్తు. సరైన జ్ఞానం లభించిన తర్వాత స్వతంత్రమే కాని, అప్పటి వరకు స్వతంత్రం లేదు.

కాని, ఇప్పుడు ప్రాజెక్ట్ ఎలా మూతపడుతుంది? 'నేను ఇది, నేను అది' అనేదానిలో నుంచి స్వస్వరూపం దొరికేంత వరకు ఇలా తిరుగాడుతూనేవుండాలి. నేను ఈ దేహాన్ని కాను. ఈ కళ్ళు కూడా నేను కాను. లోపల చాలా స్పేర్‌పార్ట్‌లు ఉన్నాయి. ఇప్పటి వరకు నాకు అనిపించేది వాటన్నిటిలోను, 'నేను' 'చందూభాయ్‌ని' అని. ఈ సారాన్ని తీసుకోలేరు కనుకనే వాళ్ళేమనుకుంటారు? ఈ త్యాగం చేస్తున్నది

నేనే అని. అందువలన 'నేను' అనేది అతనికి ఎక్కడా నిలవదు. తపస్సు చేసేది 'నేనే' అనుకుంటాడు. ఈ సామాయిక చేసేవాడు 'నేనే' ఈ వ్యాఖ్యానం చేస్తున్నది అనుకుంటాడు. 'నేను చేస్తున్నాను' అనే భావన ఉన్నంతవరకు, కొత్త ప్రాజెక్ట్‌ని తయారు చేసుకుంటూనేవుంటాడు. పాత ప్రాజెక్ట్ ప్రకారం అనుభవించవలసి వస్తుంది. కర్మ సిద్ధాంతం అర్థమైతే, మోక్ష సిద్ధాంతం అర్థం చేసుకుంటారు.

## రాంగ్ బిలీఫ్‌తో కర్మబంధం

మీ పేరేమిటి?

**ప్రశ్నకర్త:** చందూభాయ్.

**దాదాశ్రీ:** నిజంగా చందూభాయ్‌వా?

**ప్రశ్నకర్త:** అలా ఎలా చెప్పగలం? అందరికీ అనిపించేదే నిజం.

**దాదాశ్రీ:** అంటే వాస్తవంగా చందూభాయ్‌వే కదా? కాదా? మీకు నమ్మకం లేదా? 'మై నేమ్ ఈజ్ చందూభాయ్' అంటావా లేదా?

**ప్రశ్నకర్త:** నాకు నమ్మకం ఉంది కూడా.

**దాదాశ్రీ:** మై నేమ్ ఈజ్ చందూభాయ్, నాట్ ఐ! అయితే మరి వాస్తవంగా మీరు చందూభాయా లేక వేరే ఎవరైనానా?

**ప్రశ్నకర్త:** అది నిజమే. కాస్త వేరుగానే ఉంది. ఇది వాస్తవం.

**దాదాశ్రీ:** లేదు. చందూభాయ్ అనేది గుర్తించేందుకు ఉన్న సాధనం, 'భాయ్, ఈ దేహం కలిగినవాడు, ఈ భాయ్, ఇతను చందూభాయ్' అని. మీరు కూడా ఈ దేహం పేరు 'చందూభాయ్' అనే అనుకుంటారు. అయితే మరి 'మీరు ఎవరు' అన్నది తెలుసుకోవద్దా?

**ప్రశ్నకర్త:** అది తెలుసుకోవాలి. తెలుసుకునే ప్రయత్నం చేయాలి.

**దాదాశ్రీ:** అంటే మీరు చందూభాయ్ కాకపోయినా మీరు అలా ఆరోపించుకుంటారు, చందూభాయ్ పేరుతో లాభం పొందుతుంటారు, ఇది ఎలా జరుగుతోంది? 'ఈమెకి నేను భర్తను. ఇతనికి మామను, ఇతనికి బాబాయిని' ఇలా లాభం పొందుతున్నారు, దానితో నిరంతరం కర్మబంధాన్ని ఏర్పరచుకుంటున్నారు. మీరు ఆరోపించుకున్న భావంలోనే ఉన్నంతకాలం, కర్మబంధం ఏర్పడుతూనే వుంటుంది. 'నేనెవరు?' అన్నది మీకు ఎప్పుడైతే అర్థమౌతుందో, ఆ తర్వాత మీకు కర్మబంధం ఏర్పడదు.

ఇప్పుడు కర్మబంధం ఏర్పడుతూనేవుంది. రాత్రి నిద్రలో కూడా కర్మబంధం ఏర్పడుతూనేవుంటుంది. ఎందుకంటే, 'నేను చందూభాయ్‌ని' అనే భావనలోనే నిద్రపోతారు కనుక. 'నేను చందూభాయ్‌ని' అనేది మీ రాంగ్ బిలీఫ్. దానివలనే కర్మబంధం ఏర్పడేది.

అన్నిటికన్నా పెద్దదైన కర్మ అని భగవాన్ దేన్ని అన్నారు? రాత్రిపూట 'నేను చందూభాయ్‌ని' అనుకుంటూ నిద్రలోకిపోయి, ఆత్మని బస్తాలో మూటగట్టిపడేసారు. అదే అన్నిటికన్నా పెద్దదైన కర్మ!

## కర్తృత్వ భావనతో కర్మబంధం

**ప్రశ్నకర్త:** కర్మబంధం దేనివలన ఏర్పడుతుంది? దీన్ని కాస్త వివరంగా చెప్పండి.

**దాదాశ్రీ:** కర్మబంధం దేనివలన కలుగుతుందన్నది మీకు చెప్తాను. కర్మ మీరు చెయ్యరు కానీ మీరు, 'నేను చేస్తున్నాను' అని భావిస్తుంటారు కనుకనే మీకు ఆ బంధం పోదు. భగవాన్ కూడా కర్త కారు. భగవాన్ కర్త అయితే ఆయనకీ బంధం ఏర్పడుతుంది. కనుక భగవాన్ కర్త కారు, మీరూ కర్త కారు. కానీ మీరేమో, నేను చేస్తున్నాను' అని అనుకుంటూవుంటారు, దానితోనే కర్మ బంధం ఏర్పడుతుంది.

కాలేజ్‌లో పాసయ్యారంటే అది వేరే శక్తితో జరుగుతుంది కానీ మీరేమో నేను పాసయ్యాను అని అంటారు. అది ఆరోపిత భావం. దానితో పడుతుంది కర్మబంధం

## వేదాంతం కూడా నిరీశ్వరవాదాన్ని అంగీకరిస్తుంది

**ప్రశ్నకర్త:** అయితే మరి ఏదైనా శక్తితోనే జరుగుతున్నప్పుడు, ఎవరైనా దొంగతనం చేస్తే అది తప్పు కాదు, ఎవరైనా దానం చేస్తే అది కూడా, అలా అందరూ సమానులే అనాలి కదా!

**దాదాశ్రీ:** ఔను. సమానమనే అనుకోవాలి కానీ, వాళ్ళు ఆ సమానత్వాన్ని నిలబెట్టుకోవటం లేదు. దానమిచ్చేవాడు ఛాతీ విరుచుకుని తిరుగుతుంటాడు కనుక అతనికి బంధం పడుతుంది. దొంగతనం చేసేవాడు, 'నన్నెవరూ పట్టుకోలేరు పెద్దపెద్దోళ్ళ ఇళ్ళలోనే దొంగతనం చేసాను' అంటాడు. అందువలన అతను బంధంలోకి వస్తాడు. 'నేను చేసాను' అని అనకపోతే ఏదీ అంటదు.

**ప్రశ్నకర్త:** ఒక నమ్మకం ఏమిటంటే ప్రాథమిక తరగతిలో మేము ఈశ్వరుడే కర్త అని అనుకునేవాళ్ళం. తర్వాత వచ్చి వేదాంతంలో కూడా నిరీశ్వర వాదం తప్ప మరేమీ లేదు. ఉపనిషత్తులలో కూడా ఉన్నది నిరీశ్వరవాదమే. ఈశ్వరుడు కర్త కాడు. కర్మఫలాలను అందరూ అనుభవించవలసిందే. మరి ఈ కర్మ ఫలాలు జన్మజన్మలకూ వస్తూనేవుంటాయా?

**దాదాశ్రీ:** ఔను. తప్పకుండా. కర్మ ఎలాంటిదంటే, మామిడి పండు నుంచి చెట్టు, చెట్టు నుంచి మామిడి పండు, మళ్ళీ పండు నుంచి మామిడి చెట్టు, చెట్టు నుంచి మామిడి పండు!

**ప్రశ్నకర్త:** ఇది నెమ్మదినెమ్మదిగా ముందుకెళ్ళే నియమం అయింది. ఇది జరుగుతూనే వుంటుంది.

**దాదాశ్రీ:** కాదు. ఇదే కర్మ ఫలం. ఈ ఫలం మామిడి పండు రూపంలో వచ్చిందంటే, ఆ ఫలం నుంచి విత్తనం కిందపడుతుంది, తిరిగి చెట్టు అవుతుంది. ఆ చెట్టు నుంచి మళ్ళీ పండు వస్తుంది, పండు నుంచి మళ్ళీ చెట్టు పుడుతుంది, మళ్ళీ ఆ చెట్టు నుంచి పండు వస్తుంది. ఇది నడుస్తూనేవుంటుంది. కర్మ నుంచి కర్మబీజం పడుతూనేవుంటుంది.

**ప్రశ్నకర్త:** అంటే శుభాశుభ కర్మ బంధాలు పడుతూనేవుంటాయా, వదిలిపెట్టవా?

**దాదాశ్రీ:** ఔను. పైనుండే గుజ్జుని తినేస్తే టెంకె కింద పడుతుంది.

**ప్రశ్నకర్త:** దానివలన తిరిగి అక్కడ మామిడి చెట్టు ఉత్పన్నమౌతుంది.

**దాదాశ్రీ:** వదలదు కదా!

మీరు ఈశ్వరుడినే కర్తగా భావిస్తున్నప్పుడు మళ్ళీ మిమ్మల్ని మీరే కర్తగా ఎందుకు భావిస్తారు? వీళ్ళు తిరిగి కర్త అయిపోతారు. కేవలం మనిషే అలా 'నేను కర్తను' అనే భావనలో ఉంటాడు. కర్త అనుకున్నచోట ఆశ్రితత లేకుండా పోతుంది. అప్పుడు భగవాన్, 'భాయ్ నువ్వే చేస్తున్నట్లయితే ఇక నేను వేరు నువ్వు వేరు' అంటారు మరి ఇక మీకు భగవాన్‌తో ఏం పని?

స్వయంగా కర్తగా భావించటం వలనే కర్మబంధం ఏర్పడుతుంది. నిన్ను నీవు ఆ కర్మకి కర్తగా భావించకపోతే కర్మ విలయమైపోతుంది.

## మహాభజనలోని మర్మం ఇదే

అందుకే అఖా భగత్ ఇలా అంటారు.

*'నీవు జీవుడవైతే హరి కర్త అవుతాడు*
*శివుడవైతే నీవు పవిత్రమైన పదార్థానివి.'*

అంటే, నీవు శుద్ధాత్మవైతే సరే. కానీ నీవు జీవుడవైతే, నీ పైన కర్త హరి అవుతాడు. ఒకవేళ నీవు శివుడే అయితే పవిత్రమైన పదార్థమౌతావు. పైన హరి అనేవాడెవరూ లేరు. అప్పుడు జీవుడు-శివుడు మధ్య భేదం పోతుంది. దానితో పరమాత్మ అయేందుకు తయారీ జరుగుతుంది. భగవాన్ మీద భక్తి చూపేవారంతా జీవుడు-శివుడి మధ్య భేదాలు. ఇక్కడ జ్ఞానం లభించిన తర్వాత జీవుడు-శివుడు మధ్య భేదం తొలగిపోతుంది.

*కర్తృత్వం వదిలిపోతే కర్మ వదిలిపోతుంది*
*ఇదే మహాభజనలోని మర్మం*

'నేను చందూభాయ్‌ని, ఇది నేనే చేసాను' అనుకున్నప్పుడే ఛార్జ్ అవుతుంది. అంటే వ్యతిరేకపు నమ్మకం వలన కర్మబంధం ఏర్పడుతుంది. ఆత్మజ్ఞానం కలిగిన తర్వాత 'నీవు' చందూభాయ్‌వి కావు. వ్యావహారికంగాను, నిశ్చయంగా వాస్తవంలోను చందూభాయ్‌వి కావు. ఇక్కడ 'నేను చేసాను' అన్నది వ్యావహారికంగా అవుతుంది. అందువలన, కర్తృత్వ భావన పోతే, కర్మ వదిలిపోతుంది, కర్మబంధం పట్టుకోదు.

'నేను కర్తను కాను' అనే జ్ఞానం కలిగినప్పుడు, ఆ నమ్మకం స్థిరపడ్డప్పటి నుంచి కర్మ వదిలిపోతుంటుంది, కర్మబంధం ఆగిపోతుంటుంది. అంటే ఛార్జ్ అవటం నిలిచిపోతుంది. అదే మహాభజనలోని మర్మం. మహాభజన అని దేన్నంటారు? సర్వశాస్త్రాల సారాన్ని మహాభజన అంటారు. ఇదైతే మహాభజనకి కూడా సారం.

## చేసినవాడే అనుభవిస్తాడు

**ప్రశ్నకర్త:** కర్మానుసారంగానే ఫలితం దక్కుతుందని మన శాస్త్రాలు చెప్తాయి.

**దాదాశ్రీ:** తన ఫలితానికి తానే బాధ్యుడు. భగవాన్ ఇందులో చెయ్యి పెట్టనే లేదు. ఇకపోతే ఈ ప్రపంచంలో మీరు స్వతంత్రులే. మీ పైన (బాస్, వరిష్ఠ యజమాని) ఎవరు? మీకు అండర్‌హ్యాండ్‌గా ఉండే అలవాటయింది కనుకనే మీకు పైవాడు ఒకడు దొరుకుతాడు. లేకపోతే మీ పైన అంటూ ఎవరూ లేరు, మీకు అండర్‌హ్యాండ్ కూడా ఎవరు లేరు. అలాంటిది ఈ వర్ల్డ్! దీన్ని అర్థం చేసుకోవాలి అంతే కాని మరేమీ లేదు.

వర్ల్డ్ అంతా అన్ని చోట్లకీ తిరిగివచ్చాను. పైన ఎవరో ఉండే జాగా అంటూ ఏమీ లేదు. భగవాన్ పేరుతో మీ పైన ఎవరూ లేరు. మీకు కలిగే ఫలితాలకు మీరే బాధ్యులు. ఈ జగత్తునంతా భగవాన్ సృష్టించారని వర్ల్డ్ అంతా నమ్ముతుంది. కానీ

పూర్వజన్మ సిద్ధాంతాన్ని అర్థం చేసుకున్నవారు, భగవాన్ సృష్టించాడని నమ్మలేరు. పూర్వజన్మ అంటే ఏమిటంటే, 'నేను కర్తను, నేను భోక్తను. నా కర్మల ఫలితాన్నే నేను అనుభవిస్తున్నాను. ఇందులో భగవాన్ ప్రమేయం ఏమీ లేదు.' స్వయంగా చేసింది ఏదైతే ఉందో దానంతటినీ సొంత బాధ్యత మీదనే చేస్తారు. ఎవరి బాధ్యత ఇదంతా? అర్థమైందా?

**ప్రశ్నకర్త:** ఇప్పటివరకు, భగవంతుడిదే బాధ్యత అనుకుంటూ వచ్చాను.

**దాదాశ్రీ:** లేదు. స్వయంగా మీ బాధ్యతే! హోల్ అండ్ సోల్ రెస్పాన్సిబిలిటీ మీదే కానీ, అతన్నెందుకు తుపాకీతో కొట్టారు? అతను రెస్పాన్సిబుల్ కనుక అతనికి ఆ ఫలం దక్కింది. ఆ కొట్టే మనిషి రెస్పాన్సిబిలిటీ వస్తుంది, అప్పుడు అతనికి ఆ ఫలితం దక్కుతుంది. దాని టైమ్ వచ్చినపుడు ఆ ఫలితం వస్తుంది.

చెట్టు మీద మామిడి పిందె ఈ రోజు కాస్తే, ఈ రోజుకీరోజే దాన్ని తెచ్చి రసం పిండలేరు. దాని టైమ్ వచ్చినపుడు, అది పెరిగి పెద్దై, పక్వానికి వచ్చినపుడు, దాని రసం తీయటం సాధ్యమౌతుంది. అలాగే తుపాకీ గుండు తగులుతుంది కదా అది కూడా పక్వానికి వచ్చి తయారౌతుంది, అప్పుడే తగులుతుంది. ఒట్టిగా తగలదు. మరి తుపాకీతో కొట్టినవాడు ఈ రోజు ఇంత చిన్న మామిడి పిందెని తయారు చేసుకున్నాడు. అది పెరిగి పెద్దయిన తర్వాత పక్వానికి వస్తుంది. ఆ తర్వాతనే దానికి రసం వస్తుంది.

## కర్మబంధం ఆత్మకా లేక దేహానికా?

**ప్రశ్నకర్త:** మరి కర్మబంధం ఎవరికి, ఆత్మకి కలుగుతుందా లేక దేహానికా?

**దాదాశ్రీ:** ఈ దేహమే స్వయంగా కర్మ అయినపుడు దానికి వేరే బంధం ఎలా కలుగుతుంది? బంధం ఎవరికైతే కలుగుతుందో, ఎవరైతే జైలులో ఉన్నారో,

అతనికే బంధం. జైలుకి బంధమా లేక జైలులో ఉన్నవాళ్ళకి బంధం కలిగిందా? అంటే, ఈ దేహమే జైలు, దాని లోపల కూర్చునివున్నాడే అతనికి కలిగింది బంధం. 'నేను బంధింపబడివున్నాను, నేను దేహాన్ని, నేను చందూభాయ్‌ని' అని ఎవరైతే నమ్ముతారో, వాళ్ళకే బంధం ఉంటుంది.

**ప్రశ్నకర్త:** అంటే మీరు చెప్పేదేమిటంటే, ఆత్మకి దేహం ద్వారా కర్మబంధం ఏర్పడుతుంది, దేహం ద్వారా కర్మను వదిలేస్తుందనా?

**దాదాశ్రీ:** కాదు. అలా కాదు. ఆత్మ ఇందులో చెయ్యే పెట్టదు. వాస్తవానికి ఆత్మ వేరుగా, స్వతంత్రంగా ఉంటుంది. విశేషభావం వలనే ఈ అహంకారమనేది పైకి వస్తుంది, దానివలనే కర్మబంధం కలుగుతుంది, అదే ఆ కర్మను అనుభవిస్తుంది. 'మీరు శుద్ధాత్మ' కానీ, 'నేను చందూభాయ్‌ని' అని అంటారు. మీరే లేనపుడు, అక్కడ 'నేనున్నాను' అనే అరోపించుకోవటం అహంకారమౌతుంది. పరాయి స్థానాన్ని తన సొంత స్థానమని నమ్మటమే ఇగోయిజమ్. ఆ అహంకారం వదిలినట్లయితే సొంత స్థానానికి వచ్చిచేరగలుగుతారు. అక్కడ బంధమనేదే ఉండదు.

## కర్మ అనాది నుంచే ఆత్మ సాంగత్యంలో ఉంది

**ప్రశ్నకర్త:** అయితే ఆత్మకి కర్మరహిత స్థితి అంటూ ఉంటే అది ఎప్పుడు ఉంటుంది?

**దాదాశ్రీ:** ఎవరికైతే ఒక్క సంయోగానికి కూడా *వర్గణా* (పాశం, బంధం) లేకపోతే అతనికి కర్మ ఎప్పటికీ అంటుకోదు. ఎవరికైతే ఏ ప్రకారమైన *వర్గణా* లేకుండా, అతనికి ఏవిధమైన కర్మ బాకీయే లేకపోతే కర్మ అంటనే అంటదు. ప్రస్తుతం సిద్ధగతిలో ఉన్న సిద్ధ భగవంతులకు ఏవిధమైన కర్మ అంటదు. *వళగణా (విడిపోకుండా అంటుకునివుండే శక్తి)* అంతమైనట్లయితే అంటుకోదు.

ఈ ప్రపంచంలో *విడిపోకుండా అతుక్కునివుండే గుణం* నిలిచి వుండబట్టి, కర్మ *అంటుకోవటం* అనేది అనాది కాలం నుంచీ వస్తూవుంది. ఇదంతా సైంటిఫిక్

సర్కమ్‌స్టాన్షియల్ ఎవిడెన్స్. తత్వాలన్నీ గతిలో ఉంటాయి. అలా తత్వాలన్నీ గతిలో ఉండబట్టే ఇదంతా ఈ విధంగా ఉంది. ఈ భ్రాంతి అంతా ఉత్పన్నమైంది. భ్రాంతి అంటే విశేషభావం. దాని మూల స్వభావానికి బదులుగా విశేషభావం ఉత్పన్నమైంది, దాని కారణంగా ఈ మార్పంతా జరిగింది. అంటే, ఇంతకు ముందు ఆత్మ కర్మరహితంగా ఉన్నదనేది ఎప్పుడూ జరగలేదు. అంటే ఎవరైనా జ్ఞానిపురుష్ దగ్గరకు వచ్చేటప్పటికి అతని కర్మభారాలు చాలవరకు తేలికౌతాయి, అలా తేలికైన కర్మలతో కూడివుంటాడు. తేలికైన కర్మలు కలిగినవారు కనుకనే జ్ఞానిపురుష్ లభిస్తాడు. ఆ కలవటం కూడా సైంటిఫిక్ సర్కమన్‌స్టాన్షియల్ ఎవిడెన్స్. ఒకవేళ ప్రయత్నపూర్వకంగా చేయదలచుకుంటే అది జరగదు. సహజ ప్రయత్నం, సహజరూపంలో జరిగితే, అప్పుడు కార్యం నెరవేరుతుంది.

కర్మ సంయోగం, వియోగం దాని స్వభావం.

## ఆత్మ, కర్మల సంబంధం....

**ప్రశ్నకర్త:** అయితే ఆత్మ, కర్మల మధ్య ఎలాంటి సంబంధం ఉంది?

**దాదాశ్రీ:** రెండిటి మధ్య కర్తరూపపు లింకు లేకపోతే రెండూ విడిపోతాయి. ఆత్మ, ఆత్మ స్థానంలోను, కర్మ, కర్మ స్థానంలోను వేరుగా ఉంటాయి.

**ప్రశ్నకర్త:** సరిగ్గా అర్థం కాలేదు.

**దాదాశ్రీ:** కర్త అవకపోతే కర్మ అనేది ఉండనే ఉండదు. కర్త ఉంటేనే కర్మ. మీరీ కార్యం చేస్తున్నారంటే దానికి మీరు కర్త అవకపోతే అప్పుడు మీకు కర్మ అంటదు. 'నేను చేసాను' అని మీకున్న కర్త అనే హోదా కారణంగా కర్మ బంధం పడుతుంది.

**ప్రశ్నకర్త:** అంటే కర్మయే కర్తా?

**దాదాశ్రీ:** 'కర్త' అనేది కర్త. కర్మ కర్త కాదు. మీరేమంటారు? 'నేను చేసాను' అంటారా లేక 'కర్మ చేసింది' అంటారా?

**ప్రశ్నకర్త:** 'నేను చేస్తున్నాను' అనేది లోపల ఉంటుంది కదా! 'నేను చేసాను' అనే అంటాము.

**దాదాశ్రీ:** ఔను. అది 'కర్త'. 'నేను చేస్తున్నాను' అని అంటారు కనుకనే మీరు కర్త అవుతారు. లేకపోతే 'కర్మ' కర్త కాదు. 'ఆత్మ' కూడా కర్త కాదు.

**ప్రశ్నకర్త:** ఒకవైపు కర్మ, మరోవైపు ఆత్మ ఉంటే, వాటిని వేరుచేయటం ఎలా?

**దాదాశ్రీ:** వేరుగానే ఉన్నాయి. ఈ లింకు విడిపోతే కదా. కానీ ఇది కేవలం కర్త అనే హోదా లింకు. ఈ లింకు కారణంగానే బంధంలో ఉన్నట్లుగా కనిపిస్తుంది. కర్తృత్వ భావన పోతే, కర్త కూడా పోతాడు, 'నేను చేసాను' అనేవాడు కూడా పోతాడు, అప్పుడు అంతా అయిపోతుంది. ఇక రెండూ విడిగానే ఉంటాయి.

## కర్మ బంధం ఏర్పడుతుందే, అదే అంతఃక్రియ

**ప్రశ్నకర్త:** మనిషికి కర్మ అనేది వర్తిస్తుందా లేదా?

**దాదాశ్రీ:** నిరంతరం కర్మబంధాలు వేసుకుంటూనేవుంటారు. వేరే ఏమీ చెయ్యరు. మనిషి అహంకారం ఎలాంటిదంటే, తినడు, తాగడు, సంసారం చెయ్యడు, వ్యాపారం చెయ్యడు, కేవలం అహంకారమే చేస్తుంటాడు, 'నేను చేస్తున్నాను' అని. దానివలన కర్మలన్నీ అంటుకుంటూవుంటాయి. అది కూడా ఆశ్చర్యకరమే కదా? ఇది ప్రూవ్ చెయ్య (నిరూపించ) గలిగేదే. తినడు, తాగడు అనేది ప్రూవ్ అవుతుంది. దానితోపాటు కర్మ చేస్తుంటాడు అనేది కూడా ప్రూవ్ అవుతుంది. కేవలం మనిషే కర్మబంధాన్ని ఏర్పరచుకుంటూవుంటాడు.

**ప్రశ్నకర్త:** శరీరం కోసం తినటం తాగటం చేసి, స్వయంగా కర్మ చేయడేమో?

**దాదాశ్రీ:** అదేమిటంటే, ఎవరైనా కర్మ చేస్తుంటే అది కళ్ళకి కనపడదు. మీకు కనిపిస్తుందా? కళ్ళకి కనిపించేదేదైతే ఉందో, దాన్ని లోకులు కర్మ అని అంటారు.

ఇతను ఇది చేసాడు, అతను అది చేసాడు, ఇతను అతన్ని కొట్టాడు అని, అలా కర్మ బంధం ఏర్పడింది అని. లోకంలో అలాగే అంటారు కదా?

**ప్రశ్నకర్త:** ఔను. అలాగే కనిపిస్తుంది కనుక అలాగే అంటారు.

**దాదాశ్రీ:** కర్మ అంటే అతని ప్రవృత్తి ఏమిటి? అతను తిట్టినా కర్మ బంధం, కొట్టినా కర్మబంధం. తిన్నా కర్మబంధం, నిద్రపోతున్నా కర్మ బంధం ఏర్పడుతుంది. ఇలాంటి ప్రవృత్తి ఏదైనా కూడా, లోకులు దాన్నే కర్మ అని అంటారు. కానీ వాస్తవానికి కనిపించేది ఏదైతే ఉందో, అది కర్మ ఫలం. కర్మ కాదు.

కర్మబంధం పడ్డప్పుడు అంతర్దాహం జరుగుతుంది. చిన్నపిల్లవాడికి చేదు మందు వేస్తే ఏం చేస్తాడు? ముఖం మాడ్చుకుంటాడు కదా! మిఠాయి తినిపిస్తే? సంతోషపడతాడు. ఈ జగత్తులో రాగద్వేషాలు కేవలం జీవులకే ఉంటుంది. అవన్నీ కాజెస్, వాటి నుంచే ఈ కర్మలు ఉత్పన్నమౌతాయి. మీకు ఇష్టమైనవి, ఇష్టం కానివి, ఈ రెండిటి వలనా కర్మ ఏర్పడుతుంది. ఇష్టం లేనివి కష్టపెట్టిపోతాయి. అంటే దుఃఖాన్ని కలిగించి పోతాయి. పసందైనవి సుఖాన్నిచ్చి పోతాయి. అంటే కాజెస్ పూర్వజన్మలో వేసినవి, అవి ఈ జన్మలో ఫలాన్నిస్తాయి.

## కర్మ బీజ నియమం

**ప్రశ్నకర్త:** కర్మబీజానికి ఈ బీజం పడుతుందా, ఇది పడదా అనే తెలివి ఉంటుందా?

**దాదాశ్రీ:** ఔను. 'ఈ పలహారం ఎంత బాగా తయారైంది, దీన్ని నేను తిన్నాను' అని అంటే బీజం పడుతుంది. 'నేను తిన్నాను' అంటే తప్పు లేదు. 'ఎవరు తింటారు' అన్నది మీరు తెలుసుకోవాలి– 'నేను తినను, తినేవాళ్ళు తింటారు' అని. కానీ వీళ్ళు స్వయంగా కర్త అయిపోతారు. కర్త అయినప్పుడే బీజం పడుతుంది.

తిట్లుతిడుతుంటే వాళ్ళ మీద ద్వేషం లేక, పువ్వులు వేసారు, లేకపోతే ఎత్తుకుని తిప్పారు అంటే, వాళ్ళ మీద రాగం లేకపోతే, ఆ మనిషికి కర్మ అంటదు.

**ప్రశ్నకర్త:** అయినా రాగద్వేషాలు తెలియకపోతే అందుకు ఉపాయం ఏమిటి?

**దాదాశ్రీ:** అందుకు బహుమానం లభిస్తుంది. వచ్చే జన్మలోకి అతను వెళ్ళటం అనేది జరుగుతూనేవుంటుంది.

## దేహం, ఆత్మల సంబంధం

**ప్రశ్నకర్త:** దేహం, ఆత్మల మధ్య ఉండే సంబంధం బాగా వివరంగా చెప్పరూ!

**దాదాశ్రీ:** ఈ దేహం ఏదైతే ఉందో, అది ఆత్మకి ఉన్న అజ్ఞానం చేత ఉత్పన్నమైన పరిణామం. ఏయే 'కాజెస్' చేసారో వాటి 'ఎఫెక్ట్' ఇది. ఎవరైనా మీకు పువ్వులు చల్లితే మీరు ఆనందపడతారు. ఎవరైనా తిట్టినట్లయితే మీరు కోపం తెచ్చుకుంటారు. ఆ కోపం తెచ్చుకోవటం, ఆనందపడటంలో బయట జరిగేదానికి విలువేమీ లేదు. లోపల అంతర్భావం వలన కర్మ ఛార్జ్ అవుతుంది. అది తిరిగి రాబోయే జన్మలో డిశ్చార్జ్ అవుతుంది. ఆ సమయంలో అది 'ఎఫెక్టివ్'. మనోవాక్కాయకర్మలు మూడూ ఎఫెక్టివ్. ఎఫెక్టివ్‌ని అనుభవించే సమయంలో కొత్త కాజెస్ ఉత్పన్నమౌతాయి, అవి తిరిగి ఆ తర్వాత జన్మలో ఎఫెక్టివ్ అవుతాయి. అలా కాజెస్ అండ్ ఎఫెక్ట్, ఎఫెక్ట్ అండ్ కాజెస్ చక్రం తిరుగుతూనేవుంటుంది. పునర్జన్మ ఇలా ఉంటుందన్నది ఫారిన్ సైంటిస్ట్‌లకు కూడా అర్థమౌతుంది. అప్పుడు వాళ్ళు ఆనందపడతారు, ఇదంతా ఎఫెక్ట్ & కాజెస్ అని.

కనుక ఇదంతా ఎఫెక్ట్. మీరు వకాలత్ చేస్తున్నారు అంటే, అదంతా ఎఫెక్ట్. ఎఫెక్ట్‌లో అహంకారం ఉండగూడదు, 'నేను చేసాను' అని. ఎఫెక్ట్ దానంతటదే వస్తుంది. ఈ నీళ్ళు కిందకు పోతాయి కదా, అవి 'నేను పోతున్నాను' అని అనవు. అవి సముద్రం వైపు నాలుగు వందల మైళ్ళు ఇటు అటు తిరుగుతూ పోతుంది కదా! కానీ మనిషి ఎవరి కేసైనా గెలిపిస్తే 'నేను కేసుని గెలిపించాను' అంటారు. అలా అహంకారం చూపిస్తే దానితో కర్మబంధం ఏర్పడుతుంది, కాజ్ ఏర్పడుతుంది. దాని ఫలం తిరిగి ఎఫెక్ట్‌లో వస్తుంది.

## కారణ కార్య రహస్యం

ఎఫెక్ట్ అంటే ఏమిటో మీరు అర్థం చేసుకున్నారా? తనంతటతానుగా అవుతుండేది ఏదైతే ఉందో, అది ఎఫెక్ట్. మనం పరీక్షకు పోతాం కదా అది కాజ్ అవుతుంది. మనం పరిణామం గురించి ఆలోచించవద్దు. అది ఎఫెక్ట్. ఈ జగత్తంతా ఎఫెక్ట్ గురించి చింతిస్తుంటుంది. నిజానికి కాజ్ గురించి చింతించాలి.

ఈ విజ్ఞానం నీకు అర్థమైందా? విజ్ఞానం సైద్ధాంతికం. అవిరోధమైనది. నీవు బిజినెస్ చేసి రెండు లక్షలు సంపాదించావు. అది కాజ్ అవుతుందా ఎఫెక్టా?

**ప్రశ్నకర్త:** కాజెస్.

**దాదాశ్రీ:** అవి ఎలా కాజెస్ అవుతాయో నాకు కాస్త అర్థమయ్యేట్లు చెప్పు. ఇచ్ఛానుసారం చేయగలుగుతారా?

**ప్రశ్నకర్త:** మనం బిజినెస్ చేస్తాం కదా, అందులో అయ్యేదేదో అవుతుంది కదా అది ఎఫెక్ట్ అవుతుంది. కానీ బిజినెస్ చేసేందుకు కాజెస్ అయితే చెయ్యవలసి వుంటుంది కదా? అప్పుడే బిజినెస్ చెయ్యగలుగుతాం కదా?

**దాదాశ్రీ:** లేదు. కాజెస్‌లో వేరే ఏదో రిలేటివ్ వస్తువు ఉపయోగం జరగదు. బిజినెస్ అయితే, శరీరం బాగుంటే, మెదడు చురుకుగా ఉంటే, అన్నీ బాగుంటేనే చెయ్యగలుగుతాం కదా! వీటన్నిటి ఆధారంతో జరిగేది ఏదైతే ఉందో అది ఎఫెక్ట్. మరి ఒక వ్యక్తి నిద్రపోతూపోతూ, 'ఇది పాడవుతుంది, అలా అవుతుంది' అనుకుంటూవుంటే, అవన్నీ కాజెస్ అవుతాయి. ఎందుకంటే అందుకు ఏదైనా ఆధారం లేక ఏ వస్తువు అవసరమూ లేదు కనుక.

**ప్రశ్నకర్త:** అంటే మనం చేసే బిజినెస్‌ని ఎఫెక్ట్ అంటారా?

**దాదాశ్రీ:** ఎఫెక్ట్ అనే అంటారు కదా! బిజినెస్ ఎఫెక్ట్ మాత్రమే. పరీక్షా ఫలితాలు వచ్చాయి అంటే, అందుకోసం ఏమైనా చెయ్యవలసివుంటుందా? పరీక్షలో చేయవలసింది కాజెస్ అనవచ్చు. ఏమైనా చెయ్యవలసి ఉంటుందా? ఫలితాల విషయంలో ఏమైనా చెయ్యవలసివస్తుందా?

**ప్రశ్నకర్త:** లేదు.

**దాదాశ్రీ:** అలాగే ఇందులో కూడా ఏమీ చెయ్యవలసిన అవసరం ఉండదు. అవన్నీ జరిగిపోతూనేవుంటాయి. మన శరీరం ఉపయోగపడుతుంది, ఇక అంతా జరిగిపోతూనేవుంటుంది. కాజ్‌లో స్వయంగా చేయవలసివుంటుంది. ఈ కర్తృత్వ భావం ఏదైతే ఉందో, అది కాజ్, మిగతావన్నీ ఎఫెక్ట్. భోక్తా భావం కాజ్.

**ప్రశ్నకర్త:** ఏ భావం ఉన్నా, అవన్నీ కాజెస్. ఔనా?

**దాదాశ్రీ:** ఔను. ఎక్కడ ఎవరి హెల్ప్ అవసరం లేదో అది. మీరు ఫస్ట్ క్లాస్ భోజనం తయారుచేస్తారు అంటే అదంతా ఎఫెక్ట్. అందులో మీరు, 'నేను ఎంతటి మంచి భోజనాన్ని తయారుచేసాను, ఎంత బాగా చేసాను' అనుకుంటే ఆ భావం మీకు కాజ్ అవుతుంది. అలా భావించకపోతే అంతా ఎఫెక్ట్సే. వినగలిగేవి, చూడగలిగేవి అవన్నీ ఎఫెక్ట్స్. కాజెస్‌ని చూడలేము.

**ప్రశ్నకర్త:** అంటే పంచేంద్రియాలతో చెయ్యగలిగిందంతా ఎఫెక్ట్.

**దాదాశ్రీ:** ఔను. అది ఎఫెక్ట్. జీవితమంతా ఎఫెక్ట్. దానిలో భావం ఏదైతే ఉంటుందో, ఆ భావం కాజ్. ఆ భావానికి కర్త అవసరం. లోకంలోనివారంతా కర్తలు.

కర్మబంధం పడగానే ఆగిపోతే పని జరుగుతుంది. అలా మీకు అనిపిస్తుంది కదా? మీకు కర్మబంధం పడకుండా ఆగిపోతాయా? ఎప్పుడైనా చూసారా అది? శుభంలో పడితే శుభ బంధం, లేకపోతే అశుభం ఎలాగూ అవుతుంది. కర్మ వదిలిపెట్టదు 'నేనెవరు అన్నది, ఇదంతా చేస్తున్నదెవరు?' అన్నది తెలుసుకుంటే కర్మబంధమే పడదు.

## మొట్టమొదటి కర్మ ఎలా కలిగింది?

**ప్రశ్నకర్త:** కర్మ థీరీ ప్రకారం కర్మబంధం ఏర్పడుతుంది, దాన్ని అనుభవించవలసి వస్తుంది. ఈరకంగా మీరు కాజ్ & ఎఫెక్ట్ చెప్పారు కదా, అందులో ముందు కాజ్, తర్వాత దాని ఎఫెక్ట్. కనుక మనం తార్కిక దృష్టితో చూసి వెనక్కి వెళ్ళి చూస్తే, మొదటి కాజ్ ఏవిధంగా వచ్చివుంటుంది?

**దాదాశ్రీ:** అనాదిలో ముందు లేదు కదా! ఈ మాలను చూసావా గోళాకారం. సూర్యనారాయణుడు తిరుగుతుంటాడు కదా, దాని బిగినింగ్ అని ఎక్కడి నుండి చూడగలం?

**ప్రశ్నకర్త:** దానికి బిగినింగే లేదు.

**దాదాశ్రీ:** కనుక, ఏదో ఒక దగ్గరి నుంచి ఈ ప్రపంచానికి బిగినింగ్ అనేది ఉంది. అంతా గుండ్రంగా, రౌండ్‌గానే ఉంది. కానీ ఇందులోంచి విడుదల అవవచ్చు. బిగినింగ్ లేదు దీనికి! ఆత్మ ఉన్నది కనుక విడుదల అవవచ్చు. కానీ దానికి బిగినింగ్ లేదు. పూర్తిగా రౌండ్‌గా ఉంది. అన్నీ రౌండే. ఏదీ చతురస్రంగా లేదు. చతురస్రంగా ఉంటే మనం చెప్పగలిగివుండేవాళ్ళం, ఇదిగో ఈ మూల నుంచి మొదలైంది, ఈ మూల వరకు ఉన్నదని. రౌండ్‌లో మూలలు ఎక్కడుంటాయి? జగత్తంతా రౌండ్‌గానే ఉంది. అందులో బుద్ధి పనిచేస్తుందా, లేదు. అందువలన బుద్ధితో చెప్పు, 'ఒక పక్కకి వెళ్ళి కూర్చో' అని. బుద్ధిని ఉపయోగించి తెలుసుకోలేము. జ్ఞానంతో తెలుసుకోవచ్చు.

'గుడ్డు ముందా, కోడి ముందా?' అరె భాయ్, దాన్ని ఒక పక్కకు పెట్టు. దాన్ని పక్కకి పెట్టి ముందుకెళ్ళి చెప్పు. లేకపోతే గుడ్డు లేక కోడి అవాల్సివస్తుంది. దాన్ని వదిలేపెట్టరు! దేనికైతే సమాధానం లేదో అదంతా గుండ్రంగానే ఉంది. ఈ మనిషి తిప్పి తిప్పి మాట్లాడుతున్నాడు అని అంటారు కదా!

**ప్రశ్నకర్త:** కానీ, జన్మకి ముందు నుంచే కర్మ ఎక్కడి నుండి వచ్చింది అనే ఈ ప్రశ్న వస్తూనేవుంటుంది కదా? ఎనభైనాలుగు లక్షల ప్రదక్షిణాలు అయిపోయాయి. ఈ పాపపుణ్యాలు ఎక్కడి నుంచి, ఎప్పటి నుంచి మొదలయ్యాయి?

**దాదాశ్రీ:** అనాది నుంచి.

**ప్రశ్నకర్త:** దానికి ఆరంభమనేది ఏదో ఒకటి ఉండాలి కదా!

**దాదాశ్రీ:** బుద్ధి మొదలైన దగ్గరి నుంచే ప్రారంభం. బుద్ధి ఎండ్ అయినపుడు ఇదీ అంతమౌతుంది. అర్థమైందా? ఇకపోతే అనాది నుంచే!

**ప్రశ్నకర్త:** ఈ బుద్ధి అనేదాన్ని ఎవరు ఇచ్చారు?

**దాదాశ్రీ:** ఇచ్చేవారెవరు? మన పైన ఎవరూ లేరు కదా! వేరెవరూ లేరు కదా! ఇచ్చేవారెవరైనా ఉంటే వారిని పైవారు అంటారు. మన పైన ఎవరైనా ఉంటే, వాళ్ళెప్పుడూ మన తల మీదనే ఉంటారు. ఇక ప్రపంచంలో మోక్షమనేదే ఉండదు. పైన ఎవరైనా ఉంటే మోక్షం ఉంటుందా ఎక్కడైనా?

**ప్రశ్నకర్త:** కానీ, అన్నిటికన్నా ముందుగా, ఈ శరీరం లభించటానికి కారణమైన ఏ కర్మ జరిగింది?

**దాదాశ్రీ:** ఈ శరీరాన్ని ఎవరూ ఇవ్వలేదు. ఇదంతా ఆరు తత్త్వాలు కలిసినపుడు, అవి ఎదురెదురుగా అలా జాయింట్ అయినపుడు 'దాని' ఈ అవస్థలన్నీ ఉత్పన్నమయ్యాయి. ఈ శరీరం ఇవ్వనేలేదు. ఇది మీకు ఇలా కనిపించటం ఉందే, అదే తప్పు. భ్రాంతి వలన అలా కనిపిస్తుంది. ఆ భ్రాంతి తొలగిపోతే ఇక ఏమీ మిగలదు. 'నేను చందూభాయ్‌ని' అని మీరు అనుకునేది ఏదైతే ఉందో, దానివలనే ఇదంతా నిలిచింది.

## కర్మ ఒకటా లేక అనేక జన్మలకి చెందిందా?

**ప్రశ్నకర్త:** ఈ కర్మలన్నిటినీ ఒకే జన్మలో అనుభవించలేము కనుక వాటన్నిటినీ అనుభవించేందుకు అనేక జన్మలను తీసుకోవలసివస్తుందా? కర్మలు పూర్తి అయేంత వరకు మోక్షమెక్కడిది?

**దాదాశ్రీ:** ఆ జన్మలోని కర్మలు పూర్తవగానే శరీరం వదిలిపెట్టటం జరుగుతుంది. ఇక మోక్షం అనేది ఎక్కడుంది? అంతేకాక అప్పటివరకు లోపల కొత్త కర్మ బంధాలను వేసుకుంటువుంటారు. కనుక ఇక మోక్షమనే మాట ఎక్కడిది? పాతవి, ఇతర పూర్వపు కర్మలు రావు. మీరు ఇప్పుడు కూడా కర్మబంధాన్ని వేసుకుంటున్నారు. ఇప్పుడు మీరీ మాట మాట్లాడుతున్నారు కదా, ఈ క్షణంలో కూడా పుణ్యకర్మబంధాన్ని వేసుకుంటున్నారు. పుణ్యానుబంధీ పుణ్యకర్మని వేసుకుంటున్నారు.

## చేసేదెవరు, అనుభవించేదెవరు?

**ప్రశ్నకర్త:** దాదా, పూర్వజన్మలో చేసిన కర్మలను ఈ జన్మలో అనుభవిస్తారు కదా, మరి పూర్వజన్మలో ఆ శరీరంతో అనుభవించిన తర్వాత ఆ శరీరం కాలిపోయింది, ఆత్మేమో నిర్వికారమైంది. ఆ ఆత్మ వేరే శరీరాన్ని తీసుకుని వస్తుంది. కానీ, ఈ శరీరానికి పూర్వజన్మ శరీరం ద్వారా చేసిన కర్మలను ఎందుకు అనుభవించవలసివస్తోంది?

**దాదాశ్రీ:** ఆ శరీరం ద్వారా చేసిన కర్మలను ఆ శరీరం అనుభవించే వెళ్ళిపోతుంది.

**ప్రశ్నకర్త:** అయితే?

**దాదాశ్రీ:** ఇది చిత్రించిన మానసిక కర్మ. సూక్ష్మ కర్మ. మనం దాన్ని కాజల్ బాడీ అంటాము కదా, కాజెస్.

**ప్రశ్నకర్త:** సరే కాని ఆ శరీరం చేసిన భావం కదా?

**దాదాశ్రీ:** భావం దేహం చేసింది కాదు.

**ప్రశ్నకర్త:** మరి?

**దాదాశ్రీ:** దేహం కేవలం స్వయం తన ఫలాన్ని అనుభవించింది కదా! రెండు దెబ్బలు వేస్తే దేహానికి ఫలితం లభించేస్తుంది. కానీ, దాని యోజనలో ఉన్నది రూపం తీసుకుని వచ్చింది.

**ప్రశ్నకర్త:** సరే, కాని యోజన చేసింది ఎవరు? ఆ శరీరమే యోజన చేసింది కదా?

**దాదాశ్రీ:** దేహానికి దీనితో సంబంధమేమీ లేదు కదా! అదంతా చేసేది అహంకారమే.

## ఈ జన్మలోది ఈ జన్మలోనేనా?

**ప్రశ్నకర్త:** ఈ కర్మ ఫలాలన్నిటినీ ఈ జన్మలోనే అనుభవించాలా లేక వచ్చే జన్మలో కూడా అనుభవించవలసివుంటుందా?

**దాదాశ్రీ:** పూర్వజన్మలో చేసిన కర్మలు యోజనల రూపంలో ఉంటాయి. అంటే కాగితం మీద రాసుకున్న యోజన. అవి ఇప్పుడు రూపందాల్చుతాయి. ఫలితం ఇవ్వటానికి సుముఖంగా ఉన్నపుడు వాటిని ప్రారబ్ధ కర్మలు అంటారు. ఎంత కాలానికి పరిపక్వమౌతాయి? యాభై, డెబ్బై ఐదు, లేక వంద సంవత్సరాలలో పరిపక్వమౌతాయి. అప్పుడు ఫలితాన్నివ్వటానికి సుముఖమౌతాయి.

పూర్వజన్మలో పడ్డ కర్మ బంధాలు, ఎన్నో సంవత్సరాలలో పరిపక్వానికి వచ్చి, ఇక్కడ ఆ ఫలితాన్నిస్తాయి. అవి అలా ఫలితాన్నిచ్చే సమయంలో లోకులు ఏమంటారు? ఇతను కర్మబంధాన్ని తెచ్చుకున్నాడు అని. ఏ కర్మబంధం వేసుకున్నాడు? అని అడిగితే, ఈ మనిషి ఇతన్ని రెండు దెబ్బలు వేసాడు. అందుకు అతనికి దాని ఫలితాన్ని అనుభవించవలసివస్తుంది అని అంటారు. అతనికి ఇక్కడే అది లభిస్తుంది. ఎందుకంటే అతను దెబ్బలు వేసాడు కానీ దెబ్బలు తిన్నవాడు ఢీలా పడిపోయాడు. కానీ అవకాశం దొరికినపుడు దానికి ప్రతీకారం తీర్చుకోకుండా ఉండడు! కానీ లోకంలో మనుషులు, చూడు చివరకు కర్మ ఫలితాన్ని అనుభవించాడు కదా ఆఖరికి, అంటారు. దీన్నే 'ఇక్కడే అనుభవించటం' అని అంటారు. కానీ మనవాళ్ళు, నీవనేది నిజమే అని అంటారు. దాని ఫలితం అనుభవించాల్సిందేలే కాని, అతను రెండు దెబ్బలు ఎందుకు వేసాడు? ఏ కారణంగా? ఆ కారణం దొరకదు అతనికి. 'అతనే కొట్టాడు' అంటాడు. కానీ అతని కర్మోదయం ఆ పని చేయిస్తుంది. పూర్వం చేసిన కర్మ ఉందే, అది ఆడిస్తుంది.

**ప్రశ్నకర్త:** అతను రెండు దెబ్బలు వేసాడు అంటే అది అతని కర్మ ఫలమే కాని కర్మ కాదు. ఇది సరియేనా?

**దాదాశ్రీ:** ఔను. అది కర్మ ఫలం. అందుకే ఉదయించిన అతని కర్మ అతనిచేత ఆ పని చేయిస్తుంది, అతను రెండు దెబ్బలు వేస్తాడు. అప్పుడు ఆ దెబ్బలు

తినేవాడు ఏమంటాడు? 'భాయ్ మరో ఒకటి రెండు వెయ్యి!' అని, అప్పుడు అతను అంటాడా 'నేనేమైనా బుద్ధిలేని మూర్ఖుడినా?' అని, అలా కాకుండా అతను కోప్పడుతాడు. ముందుగా కొట్టినతనికి కారణం ఉంది. ఇద్దరి మధ్య ఉన్న లెక్క బయటకు రాదు ఏమాత్రమూ. ఈ జగత్తంతా ఇంతే, లెక్కలు వేసుకుంటుంది. ఒక్కో అణాపైసలతో సహా లెక్క ఉంది. అందువలన ఈ జగత్తు ఏమాత్రం భయపడవలసింది కానేకాదు. పూర్తిగా ప్రశాంతంగా నిద్రపోగలిగేది. కానీ అలా, నాకేమీ కాదులే అని పూర్తిగా భయం లేకుండా కూడా ఉండకూడదు.

## కర్మఫలం- లోకుల భాషలో, జ్ఞాని భాషలో

**ప్రశ్నకర్త:** అంతా ఇక్కడే అనుభవిస్తారు అని అంటారు. అది తప్పా?

**దాదాశ్రీ:** అనుభవించాల్సిందంతా ఇక్కడే కాని, అది లౌకిక భాషలో చెప్పబడింది. అలౌకిక భాషలో దాని అర్థమేమిటి?

పూర్వజన్మలో అహంకారం, మానము వలన కర్మబంధం ఏర్పడింది. ఈ జన్మలో దాని పూర్తి బిల్డింగ్ తయారౌతుంది. అప్పుడు అతనికి ఈ జన్మలో మానం లభిస్తుంది. ఎందువలన మానం లభించింది? కర్మానుసారం మానం పొందుతాడు. మరి అలా మానం పొందితే లోకం ఏమంటుంది? 'ఇతను కర్మను పోగుచేసు కుంటున్నాడు అని అనుకుంటున్నాడు' అని. లోకులు దీన్ని కర్మ అంటారు. కానీ, భగవాన్ భాషలో ఇది కర్మ ఫలం వచ్చినట్లు. ఫలం అంటే గౌరవం ఇవ్వవలసి లేకపోయినా గౌరవం ఇవ్వవలసివస్తుంది, అలా జరుగుతుంది.

జగత్తులోని లోకులు, 'ఇతను క్రోధం తెచ్చుకుంటాడు, మాన్యతను కోరుకుంటాడు, అహంకారంలో ఉంటాడు' అంటారు. ఆ ఫలాన్ని ఇక్కడికిక్కడే అనుభవించవలసివుంటుంది. మాన్యతా ఫలం ఇక్కడేమి వస్తుందో కాని, అపకీర్తి వ్యాపిస్తుంది, చెడ్డ పేరు వ్యాపిస్తుంది. అతను దాన్ని ఇక్కడే అనుభవిస్తాడు. అతను మాన్యతను ఆశిస్తున్నపుడు మనసులో ఇదేదో తప్పు జరుగుతోంది, అలా జరగకూడదు, నేను నా మాన్యతా భావాన్ని లయం చేసుకోవటం అవసరం అని అనుకుంటే కొత్త కర్మ బంధం ఏర్పడుతుంది. దానివలన తర్వాతి జన్మలో గౌరవం తగ్గిపోతుంది.

కర్మ థీరీయే అలాంటిది! తప్పు చేస్తున్న సమయంలో లోపల భావం మారిపోతే దానికి అనుగుణంగా కర్మ బంధం ఏర్పడుతుంది. ఒకవేళ తప్పు చేసి, ఆ పైన 'ఇలాగే చెయ్యాలి' అని ఆనందపడుతుంటే, కొత్త కర్మ ధృఢంగా తయారౌతూ వుంటుంది, కచ్చితమౌతూవుంటుంది. దాన్ని మరి అనుభవించవలసిందే!

సైన్స్ అంతా పూర్తిగా అర్థం చేసుకోవలసిందే. వీతరాగుల విజ్ఞానం చాల గుప్తమైనది.

## ... లేక ఈ జన్మలోనిది వచ్చే జన్మలోనా?

**ప్రశ్నకర్త:** అయితే, ఈ జన్మలో చేసిన కర్మ ఫలాలను వచ్చే జన్మలో లభించవచ్చా?

**దాదాశ్రీ:** ఔను. ఈ జన్మలో లభించవు.

**ప్రశ్నకర్త:** అంటే, ఇప్పుడు మేము అనుభవిస్తున్నదంతా పూర్వజన్మ ఫలమా?

**దాదాశ్రీ:** ఔను. పూర్వజన్మ ఫలమే. దానితోపాటుగా తర్వాత జన్మలో అనుభవించేందుకు కొత్త కర్మ బంధాన్ని తగిలించుకుంటున్నావు. అందువలన మీరు కొత్త కర్మను మంచిదైయ్యుండాలి. ఇప్పటిది పాడైంది కానీ కొత్తది అలా పాడవకుండా చూసుకోండి చాలు.

**ప్రశ్నకర్త:** ప్రస్తుతం కలియుగం నడుస్తూవుంది. కలియుగ ప్రభావం వలన ఇప్పుడు మనుషులు మంచి కర్మలు చేయలేరు.

**దాదాశ్రీ:** మంచి కర్మల అవసరం లేదు.

**ప్రశ్నకర్త:** మరి దేని అవసరం ఉంది?

**దాదాశ్రీ:** లోపల సద్భావన ఉండటం అవసరం. మంచి కర్మలనేవి ప్రారబ్ధం మంచిదైతే జరుగుతాయి, లేకపోతే జరగవు. కానీ మంచి భావనైతే చేసుకోవచ్చు, ప్రారబ్ధం సరిగ్గా లేకపోయినప్పటికీ.

## చెడు కర్మల ఫలం ఎప్పుడు?

**ప్రశ్నకర్త:** మంచి, చెడు కర్మల ఫలాలు ఈ జన్మలోనే అనుభవించవలసి వస్తుందా లేక తర్వాత జన్మలోనా, మరి జీవికి మోక్షగతి ఎలా ప్రాప్తిస్తుంది?

**దాదాశ్రీ:** కర్మ ఫలం నష్టం కలిగించదు. కర్మబీజంతోనే నష్టం కలుగుతుంది. కర్మబీజాలు పడటం ఆగిపోతే, మోక్షగతికి వెళ్ళటానికి కర్మఫలం అడ్డుపడదు, కర్మబీజం అడ్డుపడుతుంది. బీజం ఎలా అడ్డుపడుతుంది? నీవే నాటావు కనుక నీవు దీన్ని ఆస్వాదించి పో, దాని ఫలాన్ని రుచిచూడు. దాన్ని తినకుండా నీవు పోలేవు. అంటే, అవే అడ్డంకులు కలిగించేవి. ఇక ఈ కర్మ ఫలాలు అడ్డంకులు కావు. ఫలం ఏమంటుందంటే, 'నువ్వు నీ తరఫు నుంచి తిని పో' అని.

**ప్రశ్నకర్త:** కానీ మీరు అన్నారు, ఒక శాతం కర్మ చేసినా దాన్ని అనుభవించ వలసిందేనని.

**దాదాశ్రీ:** ఔను. అనుభవించి తీరవలసిందే. అనుభవించక తప్పదు. కర్మఫలాలను అనుభవిస్తూనే మోక్షంలోకి వెళ్ళే మార్గం ఉంది. కానీ కర్మ బంధాలు పడుతున్నప్పుడు మోక్షం కలుగదు. ఎందుకంటే అవి కర్మ బంధాలు పడినట్లయితే, ఆ ఫలాలను తినటానికి మరింకా ఉండవలసివస్తుంది.

**ప్రశ్నకర్త:** మనం మంచి, చెడు కర్మలు ఏవైతే చేస్తామో, వాటిని ఈ జన్మలోనే అనుభవించవలసి ఉంటుందా లేక తర్వాత జన్మలోనా?

**దాదాశ్రీ:** ఏ కర్మలనైతే మనుషులు, 'ఇతను చెడు కర్మ చేసాడు, ఇతను దొంగతనం చేసాడు, ఇతను లుచ్ఛా పని చేసాడు, ఇతను మోసం చేసాడు', అని చూడగలుగుతారో, వాటన్నిటినీ ఇక్కడే అనుభవించవలసివుంటుంది. ఆ కర్మల వలనే లోపల రాగద్వేషాలు ఏవైతే ఉత్పన్నమౌతాయో, వాటి ఫలాలను వచ్చే జన్మలో అనుభవించవలసివస్తుంది.

# ప్రతి జన్మకీ పూర్వజన్మ సారం

**ప్రశ్నకర్త:** ఇప్పుడీ కర్మలు ఏవైతే ఉన్నాయో, అవి అనంత జన్మలవా?

**దాదాశ్రీ:** ప్రతి జన్మ, అనేక జన్మల సార రూపంలో ఉంటుంది. అన్ని జన్మలవీ ఒకేసారి జరగవు. ఎందుకంటే నియమం ప్రకారం, ఫలం పరిపక్వమైనప్పుడే పండాలి. లేకపోతే ఎన్నో కర్మలు మిగిలిపోతాయి.

**ప్రశ్నకర్త:** ఇవన్నీ పూర్వ జన్మలతో ముడిపడివున్నాయా?

**దాదాశ్రీ:** ఔను. అదేమిటంటే, ఏ జీవైనా ఒక జన్మలో రెండు కార్యాలు చేయలేదు. కాజెస్, ఎఫెక్ట్ ఒకేసారి చెయ్యలేరు. ఎందుకంటే, కాజెస్, ఎఫెక్ట్ల సమయం ఒకేసారి ఎలా ఉంటుంది? వాటి సమయం పూర్తి అయిన తర్వాతనే కాజెస్ ఎఫెక్టివ్ అవుతాయి. ఆ సమయం పూర్తి కాకుండా అవవు. మామిడి చెట్టు ఉంటుంది కదా, దానికి పూత వచ్చిన తర్వాత ఇంత చిన్న మామిడి పిందె వస్తుంది. అవి పండటానికి సమయం పడుతుందా లేదా? మనం రెండవ రోజే అది పండాలని కోరుకుంటే అవి పండుతాయా? అంటే కర్మబంధం ఏదైతే పడిందో అది పరిపక్వం చెందటానికి వంద సంవత్సరాల సమయం పడుతుంది. ఆ తర్వాతనే అది ఫలాన్నివ్వటానికి సిద్ధమౌతుంది.

**ప్రశ్నకర్త:** ఈ జన్మలోని కర్మలు ఏవైతే ఉన్నాయో, అవి పూర్వ జన్మవా లేక దాని కంటే ముందు అనంత జన్మలవా?

**దాదాశ్రీ:** లేదు. ఈ ప్రకృతిలో అలా జరగదు. ప్రకృతి నిశ్చితమైనది. వ్యాపారులకు కూడా ఈ పద్ధతి అబ్బదు. ఇప్పటి నుంచి పది జన్మల ముందు చేసిన కర్మలేమైనా ఉంటే, వాటి లెక్కలు కూడా తీసి, ఆ లాభనష్టాలను ముందుకు తీసుకుని వెళ్తుంది తొమ్మిదవ జన్మలోకి. అందులోకి ఈ కర్మలన్నీ రావు. కేవలం ఆ కర్మల సారం మాత్రమే ఉంటుంది. తొమ్మిది నుంచి ఎనిమిదిలో, ఎనిమిది నుంచి ఏడులో. అలా లోపల ఎన్ని సంవత్సరాల ఆయుష్షు ఉంటుందో, అన్ని సంవత్సరాల కర్మే ఉంటుంది. కానీ అవి మళ్ళీ అదే రూపంలో లోపలికి వస్తాయి. కానీ వాటిని ఒక జన్మవనే అనబడతాయి. రెండు జన్మలవి అని అనలేము.

కర్మలు పరిపక్వం చెందటానికి సమయం పడుతుంది. కొందరికైతే పరిపక్వం చెందటానికి ఐదైదు వందలు, వెయ్యి సంవత్సరాల వరకు పడుతుంది. అయినా బైఖాతాలో కొత్తవే ఉంటాయి.

**ప్రశ్నకర్త:** క్యారీ ఫార్వర్డ్ అవుతాయా?

**దాదాశ్రీ:** ఔను. బైఖాతా అని చెప్పింది మీకు అర్థమైందా? పాత బైఖాతాది కొత్త బైఖాతాలోకి వస్తుంది. ఇప్పుడా వ్యక్తి కొత్త బైఖాతాలోకి వచ్చేస్తాడు, బాకీ ఏమీ లేకుండా. కనుక, ఈ కర్మలు కాజెస్ రూపంలో పట్టుకుంటాయి. అవి ఎఫెక్టివ్ ఎప్పుడౌతాయి? యాభై, అరవై, డెబ్బై ఐదు సంవత్సరాలు గడిచిన తర్వాత ఫలాన్నివ్వటానికి ఎఫెక్టివ్ అవుతాయి.

## వీటన్నిటినీ నడిపిస్తున్నదెవరు?

**ప్రశ్నకర్త:** మరి వీటన్నిటినీ నడిపిస్తున్నవారెవరు?

**దాదాశ్రీ:** ఇవన్నీ, ఈ కర్మ నియమం ఏమిటంటే, మీరు ఏ కర్మ చేస్తే, దాని పరిణామం తనంతటతానుగా ప్రకృతి రూపంలో వస్తుంది.

**ప్రశ్నకర్త:** ఈ కర్మ ఫలాలను మనం అనుభవించవలసివస్తుంది. దాన్ని నిర్ణయించేది ఎవరు? ఎవరలా అనుభవించేటట్లుగా చేస్తున్నది?

**దాదాశ్రీ:** నిర్ణయించవలసిన అవసరమే లేదు. కర్మ 'ఇట్‌సెల్ఫ్' చేస్తుంటుంది. అది దానంతటదే అయిపోతుంది.

**ప్రశ్నకర్త:** మరి కర్మ నియమాన్ని నిర్వహించేది ఎవరు?

**దాదాశ్రీ:** 2H మరియు O కలిసినపుడు వర్షం పడుతుంది. ఇదే కర్మ నిర్ణయం.

**ప్రశ్నకర్త:** కానీ దాన్ని ఎవరో చేసివుండాలి కదా, ఆ నియమాన్ని?

**దాదాశ్రీ:** నియమాలను ఎవరూ తయారుచేయరు. అప్పుడు అతను యజమాని అనిపించుకుంటాడు. ఎవరికీ చేయవలసిన అవసరమే లేదు. ఇట్‌సెల్ఫ్ పజల్ అయిపోతుంది. అది విజ్ఞాన నియమం ప్రకారం జరిగిపోతుంది. దీన్ని నేను, 'ఓన్లీ సైంటిఫిక్ సర్క్‌మ్‌స్టాన్షియల్ ఎవిడెన్స్' తో జగత్తంతా నడుస్తోంది అని అంటాను. గుజరాతీలో దాన్ని, 'వ్యవస్థిత శక్తి' జగత్తుని నడిపిస్తూవుంది అని అంటాను.

## వ్యవస్థిత శక్తి, కర్మ

**ప్రశ్నకర్త:** మీరు 'వ్యవస్థిత' అని అంటారే, అది కర్మానుసారం ఉంటుందా?

**దాదాశ్రీ:** జగత్తు ఎక్కడా కర్మతో నడవదు. జగత్తుని 'వ్యవస్థిత శక్తి' నడిపిస్తుంది. మిమ్మల్ని ఇక్కడకు ఎవరు తీసుకునివచ్చారు? కర్మా? కాదు. మిమ్మల్ని 'వ్యవస్థి' తీసుకునివచ్చింది. కర్మ అయితే లోపలే పడుంది. అది నిన్న ఎందుకు తీసుకునిరాలేదు, ఈ రోజే ఎందుకు తీసుకునివచ్చింది? 'వ్యవస్థిత' కాలాన్ని ఏకం చేస్తుంది, భావాన్ని ఏకం చేస్తుంది. సంయోగాలన్నీ ఏకమయ్యాయి, అప్పుడే నువ్వు ఇక్కడకు వచ్చావు. కర్మ అనేది 'వ్యవస్థితం' లో ఒక అంశ. సంయోగాలన్నీ ఏకమైనప్పుడు, 'నేను చేసాను', మరి ఏకం కాకపోతే అప్పుడు?

## ఫలం లభిస్తుంది ఆటోమేటిక్‌గా

**ప్రశ్నకర్త:** కర్మఫలాన్ని ఎవరైనా ఇచ్చారంటే అది మళ్ళీ ఆ కర్మేనా?

**దాదాశ్రీ:** కర్మ ఫలాన్ని వేరెవరూ ఇవ్వరు. కర్మ ఫలాన్ని ఇచ్చేవారెవరూ పుట్టలేదు. ఇది కేవలం ఎలాంటిదంటే, నల్లుల మందు తాగితే చచ్చేపోతారు, అందులో మధ్యలో ఫలాన్నిచ్చేవారి అవసరమే ఉండదు.

ఒకవేళ ఫలాన్నిచ్చేవారంటూ ఎవరైనా ఉంటే, ఒక పెద్ద ఆఫీసు పెట్టవలసి ఉంటుంది. ఇది సైంటిఫిక్ విధానంతో నడుస్తోంది. మధ్యలో ఎవరి అవసరమూ

లేదు. కర్మ పరిపక్వమైనపుడు ఫలం ముందుకు వస్తుంది, దానంతటదే. ఈ పచ్చి మామిడి కాయ తనంతట తానే పండుతుందా లేదా? పండదా?

**ప్రశ్నకర్త:** ఔను. ఔను.

**దాదాశ్రీ:** మామిడి చెట్టు మీద పండదా? ఔను. చెట్టు మీద పండుతుంది. అలాగే కర్మ పరిపక్వమౌతుంది. దాని టైమ్ వచ్చినపుడు, పండి, తయారై ఫలాన్నిచ్చేదౌతుంది.

**ప్రశ్నకర్త:** పూర్వజన్మలో చేసిన కర్మకి ఫలితం ఈ జన్మలో వచ్చింది. అయితే, ఈ కర్మల లెక్కలను ఎవరు నిర్వహిస్తారు? దాని బైఖాతాని ఎవరు రాస్తారు?

**దాదాశ్రీ:** శీతాకాలం వచ్చినపుడు, పైపులో ఉన్న నీటిని మంచుగా ఎవరు మారుస్తారు? వాతావరణం చల్లగా అవటం వలన అలా అవుతుంది. ఓన్లీ సైంటిఫిక్ సర్కమ్‌స్టాన్షియల్ ఎవిడెన్స్! ఈ కర్మ-వర్మ చేస్తారు, దాని ఫలితం వస్తుందే అది కూడా ఎవిడెన్సే. నీకు ఆకలి ఎవరు కలిగిస్తారు? అంతా సైంటిఫిక్ సర్కమ్‌స్టాన్షియల్ ఎవిడెన్స్. అదే నడిపిస్తుంది.

## కర్మఫలంలో 'ఆర్డర్' కి ఆధారం

**ప్రశ్నకర్త:** కర్మ ఫలాలు ఏ ఆర్డర్ (క్రమం) లో వస్తాయి? ఏ ఆర్డర్‌లో పెట్టటం జరుగుతుందో, అదే ఆర్డర్‌లో ఫలాలు వస్తాయా? అంటే, ముందు ఈ కర్మ బంధం, తర్వాత ఈ కర్మబంధం, ఆ తర్వాత ఈ కర్మబంధం అలా. ఈ కర్మ బంధం మొదటి నంబర్‌లో పడింది అంటే, దాని డిశ్చార్జ్ కూడా మొదటి నంబర్‌లోన్ వస్తుందా? అలాగే రెండవ నంబర్‌లో పడ్డ కర్మబంధం డిశ్చార్జ్ రెండవ నంబర్‌లో వస్తుందా?

**దాదాశ్రీ:** లేదు అలా ఉండదు.

**ప్రశ్నకర్త:** మరి ఎలా ఉంటుంది. కాస్త వివరించండి.

**దాదాశ్రీ:** లేదు అలా ఉండదు. అవన్నీ వాటివాటి స్వభావానుసారం సెట్ అవుతాయి– ఇవి పగలు అనుభవించవలసినవి, ఇవి రాత్రి అనుభవించవలసినవి, అలా అవన్నీ సెట్ అవుతాయి. ఇది దుఃఖంలో అనుభవించవలసిన కర్మ, ఇది సుఖంలో అనుభవించవలసిన కర్మ, అలా సెట్ అవుతాయి. అలా వాళ్ళ వ్యవస్థ అంతా తయారౌతుంది.

**ప్రశ్నకర్త:** ఆ వ్యవస్థ దేని ఆధారంగా తయారౌతుంది?

**దాదాశ్రీ:** స్వభావం ఆధారంగా. మనందరం కలుస్తున్నామంటే మనందరం కలిసిపోయే స్వభావం ఉన్నవాళ్ళం కనుకనే కలవగలుగుతాం. లేకపోతే అలా జరగదు.

## దాన్ని కేవలజ్ఞానం లోనే చూడగలుగుతాం

**ప్రశ్నకర్త:** ఈ కర్మ కొత్తదా లేక పాతదా అన్నది ఎలా కనిపిస్తుంది?

**దాదాశ్రీ:** కర్మ చేసామా లేక చెయ్యలేదా అన్నది ఎవరూ చూడలేరు. అది కేవలం కేవలజ్ఞానమున్న భగవాన్ మాత్రమే తెలుసుకోగలుగుతారు. ఈ జగత్తులో మీకు కనిపించే కర్మలో రవ్వంత కూడా కొత్త కర్మన్నది ఉండదు. ఈ కర్మలను జ్ఞాతదృష్టితో చూస్తే కర్మబంధం ఏర్పడదు. తన్మయాకారులైతే కొత్త కర్మబంధం ఏర్పడుతుంది. ఆత్మజ్ఞాని అయిన తర్వాత కూడా కర్మబంధం పడదు.

ఈ జగత్తులో ఆత్మ కనిపించదు, కర్మ కనిపించదు కాని, కర్మ ఫలం కనిపిస్తుంది.

కర్మఫలం వచ్చినపుడు మనుషులకు అందులో 'టేస్ట్' వస్తుంది. అప్పుడు అందులో తన్మయాకారులౌతారు, దానివలనే అనుభవించవలసివస్తుంది.

## ఇప్పుడు ఎక్కడి నుంచి వచ్చారీ వెధవలు

**ప్రశ్నకర్త:** చాలసార్లు ఏమౌతుందంటే, మనం అశుభకర్మ చేస్తుంటే, బయటి నుంచి శుభకర్మ ఉదయిస్తుంది.

**దాదాశ్రీ:** ఔను. అలా అవుతుంది. ఇప్పుడు శుభకర్మోదయం జరుగుతూ వుంది కానీ లోపల అశుభకర్మబంధం ఏర్పడుతూవుండవచ్చు.

మీరు వేరే పట్నం నుంచి ఈ సిటీకి వచ్చారు, రాత్రి చాల అయిందనుకోండి, మీకు లోపల 'ఇప్పుడు ఎక్కడ పడుకోవాలి' అనే ఆలోచన వస్తుంది. అప్పుడు మీకు, 'ఇక్కడ నా మిత్రుడొకడు ఉన్నాడుగా అక్కడికి పోదాం' అనిపిస్తుంది. వాళ్ళు నలుగురు, మీరొకరు మొత్తం ఐదుగురు కలిసి పదకొండున్నరకి ఆ మిత్రుడి తలుపు తట్టుతారు. అతను 'ఎవరు?' అని అడుగుతాడు. మీరు 'నేను' అంటారు. అతను 'తెరుస్తున్నా' అంటాడు. అతను తలుపు తెరిచి ఏమంటాడు? ఐదుగురు వ్యక్తులుండటం చూస్తాడు కాని నన్ను వేరుగా చూడడు. నలుగురైదుగురిని చూస్తాడు. అప్పుడు ఏమంటాడు? 'పో వెనక్కెళ్ళిపో' అంటాడా?

'రండి రండి లోపలికి రండి!' ఇక్కడంతా సంస్కారవంతులు కదా, 'రండి కూర్చోండి అని కూర్చోబెడతారు.

**ప్రశ్నకర్త:** 'ఎప్పుడొచ్చారు?', 'ఎప్పుడు వెళ్తారు?' అని కూడా అతను అడగవచ్చు.

**దాదాశ్రీ:** లేదు లేదు, సంస్కారవంతులు అలా అనరు. 'రండి, లోపలికి రండి' అని కూర్చోబెడతారు. కానీ అతని మనసులో ఏమనిపిస్తుంటుంది? ఇప్పుడు ఎక్కడి నుంచి దిగబడ్డారీ వెధవలు! అదే కర్మ. అలా చెయ్యవలసిన పని లేదు. వాళ్ళు వచ్చారు, వాళ్ళ ఖాతాలో ఉన్నదాని ప్రకారం ఎంతవరకు ఉండాలో ఉంటారు, తిరిగి వెళ్ళిపోతారు. అతను తెలివిచూపించి, 'ఎక్కడి నుంచి వచ్చారీ వెధవలు' అన్నాడే అది కర్మబంధం అవుతుంది. అలా కర్మబంధం పెట్టుకుని, నన్ను అడుగుతాడు, 'అలా జరిగిపోతుంటుంది నా విషయంలో. మరి నన్ను ఏం చెయ్యమంటారు?' అని. నేను అతనితో, నువ్వు కృష్ణ భగవాన్‌ని నమ్ముతావా లేక ఎవరిని నమ్ముతావో, వాళ్ళ పేరు తలుచుకుని ఇలా అను 'హే భగవాన్! నా వలన తప్పు జరిగింది. మరోసారి అలా చెయ్యను.' అలా క్షమాపణ కోరుకుంటే అది పోతుంది. ఏర్పడ్డ కర్మబంధం వెంటనే పోతుంది. ఉత్తరాన్ని పోస్ట్‌లో వెయ్యనంతవరకు దానిలో మార్పులు చేసుకోవచ్చు

కానీ, పోస్ట్‌లో వెళ్ళిపోతే అంటే దేహం వదిలేస్తే బంధం పడుతుంది. శరీరాన్ని వదిలే ముందే మనం వాటన్నిటినీ చెరిపేసుకుంటే చెరిగిపోతాయి. ఇప్పుడు అతను ఒక కర్మబంధమైతే పెట్టుకున్నాడు కదా?

ఇక మళ్ళీ నిన్ను ఏమని అడుగుతాడు? 'చందూభాయ్ కొద్దిగా కొద్దిగా...' ఏమంటాడు 'కొద్దిగా...'? కాఫీ అని కాని టీ అని కాని అనడు. కానీ మనం అర్థం చేసుకుంటాం టీ అంటున్నాడని. కానీ అతను, 'కొద్దిగా ఇంతింత...' అంటాడు. అప్పుడు మీరు, 'ఇప్పుడు ఈ టీ గీ అదేమీ వద్దు. ఏమైనా ఖిచిడీ, కఢీ ఉంటే చాలు' అంటే, లోపలి నుంచి అతని భార్యకి కోపం వస్తుంటుంది. ఆమెకి కూడా కర్మబంధం ఏర్పడుతుంది. ఆ క్షణంలో ప్రకృతి నియమం ఏమిటంటే, ఆ లెక్క తీర్చే సమయం వచ్చినట్లయితే దానికోసం మీ భావాన్ని చెడగొట్టుకోవద్దు. ఆ నియమంలో ఉంటూ, ఖిచిడీ, కఢీ మీదగ్గరేదుంటే అది ఇవ్వండి. అతిథులు వచ్చి, నాకు మిఠాయి పెట్టండి అని అడగరు. ఖిచిడీ, కూర, కఢీ, ఏదుంటే అది వడ్డించండి. ఇక్కడ మరి గౌరవానికి భంగం కదా, ఖిచిడీ, కఢీయే కాదు హల్వాలాంటిది కూడా వడ్డిస్తారు కానీ లోలోపల తిట్టుకుంటూవుంటారు. ఇప్పుడెక్కడి నుంచి వచ్చారీ వెధవలు అని. అదే వాళ్ళ (చార్జ్) కర్మ. కాబట్టి, అలా చెయ్యగూడదు.

## అందుకే భావాన్ని చెడగొట్టుకోవద్దు

**ప్రశ్నకర్త:** పుణ్య కర్మలు, పాప కర్మలు ఎలా ఏర్పడుతాయి?

**దాదాశ్రీ:** ఇతరులకు సుఖం కలిగించాలి అనే భావన వలన, పుణ్యం కలుగుతుంది. ఇతరుల దుఖం కలిగించాలి అనే భావన వలన పాపం కలుగుతుంది. భావనతో మాత్రమే కర్మబంధం ఏర్పడుతుంది కానీ క్రియ వలన కాదు. క్రియలో అలా ఉన్నా లేకపోయినా కానీ భావన వలన మాత్రం కర్మబంధం ఏర్పడుతుంది. అందువలన చెడు భావాన్ని కలుగనీయకండి.

ఏ కార్యమైనా స్వార్థ చింతనతో చేస్తే పాపం చుట్టుకుంటుంది, నిస్వార్థ భావనతో చేస్తే పుణ్యం కలుగుతుంది. కానీ రెండూ కర్మలే కదా! పుణ్యకార్యానికి

వచ్చే ఫలం ఒక బంగారు సంకెళ్ళు, పాప కర్మ ఇనప సంకెళ్ళు. కానీ రెండూ సంకెళ్ళే కదా!

## స్థూల కర్మ : సూక్ష్మ కర్మ

ఒక సేఠ్ యాభైవేల రూపాయలను దానంచేసాడు. అతని మిత్రుడతనితో, 'అన్ని రూపాయలు ఇచ్చావా?' అంటే, 'నేను వాళ్ళకి ఒక్క పైసా కూడా ఇచ్చేవాడిని కాను. అది ఆ మేయర్ ఒత్తిడి వలన ఇవ్వవలసివచ్చింది' అని జవాబిస్తాడు. ఇక అక్కడ ఎలాంటి ఫలితం ఉంటుంది? యాభైవేల రూపాయలు ఇవ్వటం స్థూల కర్మ. దాని ఫలితం ఆ సేఠ్‌కి అక్కడికక్కడే లభిస్తుంది. లోకులు అతన్ని వాహ్ అని పొగుడుతారు. అతన్ని కీర్తిస్తారు. సేఠ్ తన సూక్ష్మకర్మలో ఏం చార్జ్ చేసాడు? 'నేను ఒక్క పైసా కూడా ఇచ్చేవాడిని కాను' అని. దాని ఫలితం తర్వాత జన్మలో వస్తుంది. ఆ తర్వాత జన్మలో ఆ సేఠ్ ఒక్క పైసా కూడా దానం చెయ్యలేడు. ఇంత సూక్ష్మమైన విషయం ఎవరికి అర్థమౌతుంది?

ఆ స్థానంలో ఒక బీదవాడే ఉంటే, అతని దగ్గరకు కూడా దానం అడగటానికి వాళ్ళే వెళ్ళివుంటే, అప్పుడు ఆ బీదవాడు ఏమంటాడో తెలుసా, 'నా దగ్గర ఇప్పుడు ఐదు రూపాయలే ఉన్నాయి. అవి మొత్తం తీసుకో. కానీ, నా దగ్గర ఇప్పుడు ఐదు లక్షల రూపాయలుంటే, అదంతా మీకు ఇచ్చివుండేవాడిని' అని హృదయపూర్వకంగా అంటాడు. అతను ఇచ్చింది ఐదు రూపాయలే, అది డిశ్చార్జ్‌లో కర్మఫలం వస్తుంది. అతను లోపల సూక్ష్మంలో ఏం చార్చ్ చేసాడు? ఐదు లక్షల రూపాయలు ఇచ్చినట్లు. కనుక అతనికి మరుజన్మలో అది డిశ్చార్జ్ అయినప్పుడు అతను ఐదు లక్షలు ఇవ్వగలుగుతాడు.

ఒక మనిషి రోజంతా దానం ఇవ్వగలిగి, ధర్మానుసారం భక్తి కలిగివుండి, దేవాలయాలలో డబ్బులిస్తూ, అన్నీ ధర్మకార్యాలే చేస్తూవుంటే, అతన్ని లోకులు ఏమంటారు? 'ధర్మాత్ముడు' అని. ఆ మనిషి మనసులో ఆలోచన ఎలా ఉంటుందంటే, 'ఎలా పోగుచేయను, ఎలా భోగించను' అని. లోపలైతే ఆ అణ్‌హక్క్ (హక్కులేని)

డబ్బుని లాక్కోవలనే కోరిక బాగు ఉంటుంది. *అణ్‌హక్క్* విషయభోగాలను అనుభవించేందుకు తయారౌతాడు.

అందువలన భగవాన్ అతని కోసం ఒక పైసా కూడా జమవేయడు. అందుకు కారణం ఏమిటి? ఎందుకంటే, దానధర్మ క్రియలన్నీ స్థూల కర్మలు. ఆ స్థూల కర్మ ఫలితాలు ఇక్కడే దొరుకుతాయి. లోకులు ఆ స్థూల కర్మలనే వచ్చే జన్మలోకి వచ్చే కర్మలని అనుకుంటారు. వాటి ఫలం ఇక్కడే లభిస్తుంది, మనుషులకు తెలియని, లోపల పడ్డ సూక్ష్మకర్మబంధ ఫలితం మరుజన్మలో లభిస్తుంది.

ఈరోజు ఒక వ్యక్తి దొంగతనం చేసాడంటే అది స్థూలకర్మ. దాని ఫలితం ఈ జన్మలోనే అతనికి లభిస్తుంది. అతనికి చెడ్డపేరు రావటమో, పోలీసులు అతన్ని కొట్టటమో, అలాంటి ఫలితాలన్నీ అతనికి ఈ జన్మలోనే వస్తాయి.

అంటే కనిపించే ఈ స్థూలకర్మ, కనిపించే స్థూల వ్యవహారం, ఇవి అక్కడ పనికిరావు. 'అక్కడ' సూక్ష్మభావం ఏమిటి, సూక్ష్మకర్మ ఏమిటి అన్నవి మాత్రమే అక్కడ పనికివస్తాయి. ఇక జగత్తంతా స్థూలకర్మకే అడ్జస్ట్ అయిపోయివుంది.

సాధుసంతులు చేసే తపాలు, జపాలు, త్యాగాలు అవన్నీ స్థూలకర్మలు. అందులో సూక్ష్మకర్మ ఎక్కడుంది? ఈ కనిపిస్తున్నవన్నీ, వచ్చే జన్మకి సూక్ష్మకర్మలు కావు. ఈ చేస్తున్నవన్నిటికీ ఇక్కడే వాళ్ళకి యశస్సు లభిస్తుంది.

## క్రియతో కాదు ధ్యానంతో ఛార్జింగ్

ఆచార్య మహరాజ్ ప్రతిక్రమణ చేస్తారు, సామాయిక చేస్తారు, వ్యాఖ్యానాలు చేస్తారు, ప్రవచనాలిస్తారు, కానీ అది ఆయన ఆచరణ. అది స్థూలకర్మ. కానీ లోపల ఏముందన్నది చూడాలి. లోపల చార్జ్ అవుతున్నది 'అక్కడ' పనికివస్తుంది. ఇప్పుడు ఆచరిస్తున్నది డిశ్చార్జ్. బాహ్యంలో చేసే వ్యవహారాలు అన్నీ కూడా డిశ్చార్జ్ రూపంలో ఉన్నదే. అక్కడ వీళ్ళు, 'నేను సామాయిక్ చేసాను, ధ్యానం చేసాను, దానం చేసాను' అంటారు. అయితే దాని కీర్తి నీకు ఇక్కడే లభించేస్తుంది. వచ్చే జన్మలో దానిలో ఇంకేముంటుంది? భగవాన్ అంటే అలాంటి పచ్చి మాయేమీ కాదు, అలాంటి నీ

ఆటలు సాగటానికి. బయట సామాయిక్ చేస్తారు కానీ, లోపల ఏం చేస్తారో తెలియదు.

ఒక సేఠ్ సామాయిక్ చేయటానికి కూర్చున్నాడు. అప్పుడు బయటి నుంచి ఎవరో తలుపుకొట్టారు. సేఠాణి లేచి తలుపు తీస్తుంది. ఒక వ్యక్తి ఉన్నాడక్కడ, 'సేఠ్ ఎక్కడికి వెళ్ళారు?' అని అడిగాడు. అప్పుడు సేఠాణి, '*ఉకరడే*' అంటే 'చెత్త పడేసే చోటికి' అని అంటుంది. లోపల కూర్చున్న సేఠ్ ఈ మాటలు వింటాడు. అతను తన లోపల చూసుకుంటే నిజంగానే చెత్త పడేసే చోటే ఉన్నట్లుగా కనిపించాడు! లోపలంతా చెడు ఆలోచనలే చెలరేగుతున్నాయి. అవేమో సూక్ష్మకర్మలు, బయట చేస్తున్న సామాయిక్ స్థూలకర్మ. భగవాన్ ఇలాంటి మోసాన్ని సాగనివ్వడు. లోపల సామాయిక్ చేస్తూ, బయట సామాయిక్ చెయ్యలేకపోయినా సరే, అది 'అక్కడ' నడుస్తుంది. బయట చూపించేది 'అక్కడ' నడవదు.

## లోపల భావాన్ని ఇలా మార్చుకో

స్థూల కర్మ అంటే, నీకు ఒక్కసారిగా కోపం వచ్చిందనుకో, ఆ కోపాన్ని తీసుకునిరారు, అదే వచ్చేస్తుంది. అలా జరుగుతుందా లేదా?

**ప్రశ్నకర్త:** జరుగుతుంది.

**దాదాశ్రీ:** అలా కోపం వచ్చిందంటే, దాని ఫలితం ఇక్కడే వెంటనే లభిస్తుంది. అందరూ, 'పోనీ వదిలెయ్. అతను చాల కోపిష్ఠి' అంటారు. అరె, కొందరు ముందునుంచి అతన్ని కొడతారు కూడా. అంటే అపకీర్తి లేదా వేరే విధంగా అతనికి ఇక్కడే ఫలం దొరుకుతుంది. కోపంరావటం స్థూలకర్మ. కానీ కోపం వచ్చినపుడు అతని లోపల ఈరోజు ఉన్న నీ భావం ఏమిటి? 'కోప్పడాల్సిందే' అయితే అది వచ్చే జన్మలో కోప్పడవలసిన లెక్క అవుతుంది. కానీ ఈ రోజు నీ భావం, 'కోప్పడకుండా ఉండాల్సింది' అయితే, నీ మనస్సులో, కోపం తెచ్చుకోనే కూడదు' నిశ్చయం చేసుకుంటే, అలాంటప్పుడు కోపం వచ్చినా, అది తర్వాత జన్మలోకి రాదు.

ఈ స్థూలకర్మలో నీకు కోపం వచ్చిందంటే ఈ జన్మలోనే దాని దెబ్బ తగులుతుంది. అయినా బంధం పడదు. ఎందుకంటే సూక్ష్మకర్మలో నీవు చేసుకున్న నిశ్చయం ఏమిటంటే, కోపం తెచ్చుకోగూడదు అని. కొందరు వ్యక్తులు ఇతరుల మీద కోపం చూపించరు కానీ, మనసులో మాత్రం, 'ఈ మనుషులు ఎలాంటి వారంటే, వీళ్ళని కోప్పడితేనే వీళ్ళు తిన్నగా అవుతారు' అనుకుంటారు. దానితో అతను వచ్చే జన్మలో కోపిష్ఠి అవుతాడు. అంటే, బయటకు ఉండే కోపం స్థూల కర్మ. ఆ సమయంలో లోపల ఉండే భావం సూక్ష్మకర్మ. ఈ సంగతి అర్థం చేసుకుంటే, స్థూలకర్మబంధం ఎంతమాత్రం పడదు. అందువలన ఈ సైన్స్‌ని నేను కొత్తరీతిలో పెట్టాను. ఇప్పటివరకు ప్రపంచంలో అందరూ ధృఢంగా నమ్ముతున్నది ఏమిటంటే, స్థూలకర్మతో బంధం ఏర్పడుతుందని. దానికే అందరూ భయపడుతుంటారు.

## ఈ జ్ఞానంతో కుటుంబం, సంసారానికి మోక్షం

ఇంట్లో స్త్రీ ఉంది. పెళ్ళయింది, మోక్షంలోకి పోవాలి. మనసులో, నేను పెళ్ళిచేసుకున్నాను కదా నేనిప్పుడు మోక్షానికి ఎలా వెళ్ళగలను అనిపిస్తుంది. అరె, స్త్రీ అడ్డంకి కాదు, నీ సూక్ష్మ కర్మే అడ్డంకి. నీ ఈ స్థూలకర్మ అడ్డంకి కానేకాదు. ఈ విషయాన్ని నేను ఓపెన్ చేసాను. ఈ సైన్స్‌ని ఓపెన్ చెయ్యకపోతే, లోపల గాభరా గాభరాగా ఉంటుంది. లోపల అజంపా, అజంపా, అజంపా (అలజడి, అశాంతి, గాభరా) ఉంటాయి. మోక్షానికి పోతామని సాధువులు అంటారు కానీ, అరె మనం మోక్షానికి ఎలా పోతాము? ఏం వదిలేయాలి అన్నది కూడా మీకు తెలియదు. మీరు స్థూలాన్ని వదిలేసారు. కంటికి కనిపించేది, చెవులకు వినిపించేది, వీటిని వదిలిపెట్టారు. దాని ఫలం ఈ జన్మలోనే లభిస్తుంది. ఈ సైన్స్ కొత్తరకంది. ఇది అక్రమ విజ్ఞానం. దీనితో అందరికీ అన్ని రకాల ఫెసిలిటీ (సౌలభ్యం) కలిగింది. భార్యని వదిలిపెట్టి ఎలా పోతారు? అరె, భార్యని వదిలిపెట్టి పారిపోయి మోక్షానికి పోవటమనేది జరిగేపనేనా? ఎవరికైనా దుఃఖాన్ని కలిగించి తాను మోక్షం పొందటం సంభవమేనా?

అందువలన భార్యా పిల్లల పట్ల మీరు మీ బాధ్యతలన్నిటినీ నెరవేర్చు. భార్య వడ్డించిన భోజనాన్ని ప్రశాంతంగా భుజించు. ఇదంతా స్థూలం. ఇది అర్థం చేసుకోండి. ఈ స్థూలం వెనుక మీ అభిప్రాయం, సూక్ష్మంలో చార్జ్ అయ్యేదై ఉండగూడదు. అందుకే నేను మీకు ఐదు వాక్యాలను ఆజ్ఞా రూపంలో ఇచ్చాను. లోపల, 'ఇది కరెక్ట్. నేను చేసేది, భోగించేది, అది కరెక్ట్' అని ఉండగూడదు. అలాంటి అభిప్రాయం ఉండగూడదు. అంతే, మీ అభిప్రాయం ఈ మాత్రం మారితే చాలు, అంతా మారిపోతుంది.

## చిన్నపిల్లలలో ఇలా మార్పు తీసుకురండి

చిన్నపిల్లలలో చెడ్డగుణాలుంటే తల్లిదండ్రులు వాళ్ళని కోప్పడుతారు, 'నా పిల్లవాడు పనికిరానివాడు, దొంగ' అని అంటూ తిరుగుతారు. అరె, అతను అలా చేసాడు అంటే, చేసినదాన్ని పక్కకి పెట్టు. అతనిలో భావంలో మార్పు తీసుకునిరా! అతని లోపలి అభిప్రాయాన్ని మార్చు! అతనిలోని భావాలను ఎలా మార్చాలి అన్నది తల్లిదండ్రులకు చేతకాదు. ఎందుకంటే, సర్టిఫైడ్ తల్లిదండ్రులు కారు కనుక కానీ తల్లిదండ్రులు అయికూర్చున్నారు. పిల్లవానికి దొంగతనం చేసే చెడు అలవాటైంది. అందుకు తల్లిదండ్రులు తిడతారు, కొడతారు. అలా తల్లిదండ్రులు ఎప్పుడూ ఎక్సెస్ (అవసరానికి మించి) అంటారు. ఎక్సెస్‌గా అన్నదెప్పుడూ హెల్ప్ చేయదు. అప్పుడు కొడుకు ఏమంటాడు? మనసులో తీర్మానించుకుంటాడు, 'ఏమైనా అననీ, నేను ఇలాగే చేస్తాను' అని. ఆ పిల్లవాడిని తల్లిదండ్రులు ఇంకా పెద్ద దొంగని చేస్తారు. ద్వాపర, త్రేతా, సత్యయుగంలో ఉండే ఆయుధాలను, మనుషులు ఈ కలియుగంలో వాడుతున్నారు. కొడుకుని మార్చే పద్ధతి వేరు. అతనిలోని భావాలను మార్చాలి. అతన్ని చేతితో నిమురుతూ ప్రేమగా చెప్పాలి, 'అరె నాన్నా, నీ అమ్మ నీ మీద అరిచినా, ఆమె అలా అరిచినా, నీవు ఇలా ఎవరిదైనా దొంగతనం చేసినట్లుగానే, నీ జేబులోంచి ఎవరైనా దొంగిలిస్తే నీకు బాగుంటుందా? ఆ సమయంలో నీకు లోపల ఎంత బాధ కలుగుతుంది? అలాగే ఎదుటివాడికి కూడా బాధ కలగదా? అలా థీరీ అంతా కొడుకుకి అర్థమయేటట్లుగా చెప్పాలి. ఒకసారి అతని మనసులో అది తప్పన్న విషయం స్థిరమవాలి. మీరు అతన్ని కొడుతూవుంటే, దానివలన పిల్లలు ఇంకా

మొండిగా తయారౌతారు. కేవలం మీరు మీ విధానాన్ని మార్చుకోవాలి. ప్రపంచమంతా స్థూలకర్మనే అర్థం చేసుకున్నారు కానీ సూక్ష్మ కర్మని అర్థం చేసుకోలేదు. సూక్ష్మాన్ని అర్థం చేసుకుంటే ఈ దశపట్టదు.

## ఛార్జ్, డిశ్చార్జ్ కర్మలు

**ప్రశ్నకర్త:** స్థూల కర్మ, సూక్ష్మకర్మల కర్తలు వేరువేరా?

**దాదాశ్రీ:** రెండిటి కర్తలు వేరువేరు. ఈ స్థూలకర్మ ఏదైతే ఉందో, అది డిశ్చార్జ్ కర్మ. బ్యాటరీలుంటాయే, అవి ఛార్జ్ చేసిన తర్వాత డిశ్చార్జ్ అయిపోతూ వుంటాయి కదా? డిశ్చార్జ్ అవగూడదనుకున్నా అవి అవుతూనేవుంటాయి కదా?

**ప్రశ్నకర్త:** ఔను.

**దాదాశ్రీ:** అదే విధంగా స్థూలకర్మలు డిశ్చార్జ్ కర్మలు. లోపల కొత్తగా ఛార్జ్ అయ్యేవి సూక్ష్మ కర్మలు. ఈ జన్మలో చార్జ్ అయేవి, వచ్చే జన్మలో డిశ్చార్జ్ అవుతాయి. ఈ జన్మలో, గత జన్మ బ్యాటరీ డిశ్చార్జ్ అవుతుంది. ఒక బ్యాటరీ మనసుది, ఒక బ్యాటరీ వాణీది, మరో బ్యాటరీ శరీరానిది. ఈ మూడు బ్యాటరీలు వర్తమానంలో డిశ్చార్జ్ అవుతాయి, లోపల మూడు బ్యాటరీలు చార్జ్ అవుతుంటాయి. అది మాట్లాడుతుంటే మీకు, మీరే మాట్లాడుతున్నట్లు అనిపిస్తుంది. కానీ కాదు, రికార్డ్ మాట్లాడుతూవుంది. అలా వాణీ బ్యాటరీ డిశ్చార్జ్ అవుతూవుంది. నేను మాట్లాడటమే లేదు, లోకులంతా 'నేను ఎలా మాట్లాడాను, నేను ఎలా చెప్పాను' అంటారు కదా అది కల్పిత భావన, ఇగోయిజమ్. ఆ ఇగోజిమ్ (అహంకారం) ఒక్కటి పోతే చాలు ఇంకేం మిగులుతుంది? ఈ ఇగోయిజమే అజ్ఞానం. అదే భగవాన్ మాయ. ఎందుకంటే చేసేది ఒకరు, తనకు తాను, 'నేను చేస్తున్నాను' అని అడ్జస్ట్‌మెంటు అవుతుంది.

లోపల చార్జ్ అవుతున్న ఈ సూక్ష్మకర్మ, కంప్యూటర్‌లోకి పోతుంది. ఒకటి వ్యష్టి కంప్యూటర్, మరొకటి సమిష్టి కంప్యూటర్. సూక్ష్మకర్మ ముందుగా వ్యష్టిలోకి పోతుంది, అక్కడి నుంచి సమిష్టి కంప్యూటర్ లోకి పోతుంది. తర్వాత సమిష్టి కార్యం జరుగుతుంటుంది. రియల్లీ స్పీకింగ్, 'నేను చందూభాయ్‌ని' అని అలా అనటమే

కర్మబంధాన్ని కలిగిస్తుంది. 'నేనెవరు?' అన్నది తెలిస్తే చాలు అన్ని కర్మల నుండి విముక్తి లభిస్తుంది. అలా ఇది సరళమైన, తిన్నని విజ్ఞానంగా ఇవ్వటం జరిగింది. లేకపోతే, కోటి ఉపాయాల నుంచి కూడా అబ్సల్యూట్ అవటం సంభవం కాదు. ఇదైతే అబ్సల్యూట్ థియరీయే.

## కర్మ, కర్మఫలం, కర్మఫల పరిణామం

**ప్రశ్నకర్త:** ఛార్జ్ అయిన పూర్వజన్మ కర్మ, ఈ జన్మలో డిశ్చార్జ్ రూపంలో వస్తుంది. అయితే ఈ జన్మలో చార్జ్ అయిన కర్మ, ఈ జన్మలోనే డిశ్చార్జ్ రూపంలో వస్తుందా, రాదా?

**దాదాశ్రీ:** రాదు.

**ప్రశ్నకర్త:** అయితే మరి ఎప్పుడు వస్తుంది?

**దాదాశ్రీ:** పూర్వజన్మ కాజెస్ ఈ జన్మలో ఎఫెక్ట్ అవుతాయి. ఈ జన్మలోని కాజెస్ వచ్చే జన్మలో ఎఫెక్ట్ అవుతాయి.

**ప్రశ్నకర్త:** కానీ కొన్ని కర్మలు ఇక్కడే అనుభవించవలసివస్తుంది కదా! అలా మీరు ఒకసారి చెప్పారు.

**దాదాశ్రీ:** ఈ ప్రపంచంలో మనుషులకు అలా అనిపిస్తుంది. జగత్తులో లోకులకు ఏమనిపిస్తుంది? ఆహా... బాగా తింటాడు హొటల్లో. అందుకే అలా మరిగాడు. 'హొటల్‌లో తినేవాడు, ఇదో కర్మబంధం, దానివలన శరీరం దానికి మరిగింది' అని అంటారు. అదే జ్ఞాని అయితే ఏమంటాడు, అతను హొటల్లో ఎందుకు తినేవాడు? అలా ఎవరు నేర్పారు హొటల్లో తినటం అతనికి? అది ఎలా జరిగింది? సంయోగాలు ఎదురయ్యాయి. అంతకు ముందు చేసిన యోజన పరిణామం వచ్చింది. అందుకే హొటల్‌లోకి పోయాడు. అలా వెళ్ళవలసిన సంయోగాలన్నీ కలిసివచ్చాయి. అందుకే ఇప్పుడు వదిలిపెట్టాలన్నా వదలవు. అతని మనసులో అనిపిస్తుంది, అరె అలా ఎందుకు జరుగుతున్నది అని.

అప్పుడు ఇక్కడి భ్రాంతిలో ఉన్నవాళ్ళకి, అలాంటి పని చేసాడు కనుకనే అలా జరిగింది అనిపిస్తుంది. భ్రాంతిలో ఉన్నవాళ్ళకి, ఇక్కడ ఏర్పడిన కర్మబంధం వలన ఇక్కడ అనుభవిస్తున్నాడు అనిపిస్తుంది. అలా అర్థం చేసుకుంటారు. కానీ అతనికి పోవాలని లేకపోయినా కానీ ఎలా పోయాడు అన్న విషయాన్ని అర్థం చేసుకోరు. అతనికి పోవాలని లేకోపోయినా ఏ విధంగా, ఏ నియమం ప్రకారం పోయాడు అంటే, అదే ఖాతాలోని లెక్క.

అందువలన మేము వీళ్ళకి చెప్పేదేమిటంటే, అనవసరంగా పిల్లలను కొట్టకండి. మరోసారి అలాంటి ఆలోచన రాకుండా ఉండేటట్లుగా చేయండి. మరోసారి అలాంటి ప్రణాళిక వేయకుండా చూడండి. దొంగతనం చెయ్యటం చెడ్డ పని. హోటల్లో తినటం చెడ్డ పని.... అలాంటి జ్ఞానాన్ని వారిలో ఉత్పన్నమయేటట్లుగా చేస్తే, తర్వాత జన్మలో అలా జరగకుండా ఉంటుంది. వీళ్ళు కొడుతుంటారు. కొడుకుతో, 'చూడు, నువ్వు వెళ్ళొద్దు' అంటారు. వాళ్ళ మనసులే వేరేలా ఆలోచన వస్తుంది 'వీళ్ళు ఏమైనా అననీ, నేనైతే వెళ్తాను. అంతే' అని. మొండి పట్టుదల వస్తుంది. దానివలనే ఈ వ్యతిరేకపు కర్మలు అంటుకుంటాయి కదా! తల్లిదండ్రులే అలా వ్యతిరేకంగా చేయిస్తారు!

**ప్రశ్నకర్త:** అంతకు ముందు చేసుకున్న భావన వలన హోటల్‌కి వెళ్ళాడు. హోటల్‌లోకి వెళ్ళాడు, అక్కడ తిన్నాడు, కడుపు నొప్పి వచ్చింది. ఇదంతా డిశ్చార్జేనా?

**దాదాశ్రీ:** హోటల్‌లోకి వెళ్ళటం డిశ్చార్జ్, కడుపునొప్పి రావటం కూడా డిశ్చార్జే. డిశ్చార్జ్ మన వశంలో ఉండదు. కంట్రోల్ ఉండదు. ఔటాఫ్ కంట్రోల్ అవుతుంది.

ఎగ్జాక్ట్ కర్మ థియరీ అనేదాన్ని ఇలా అర్థం చేసుకుంటే, ఆ మనిషి పురుషార్థ ధర్మాన్ని అర్థం చేసుకోగలుగుతాడు. ఈ ప్రపంచంలో మనుషులు దేన్నయితే కర్మ అంటారో దాన్ని కర్మ థియరీ, కర్మఫలం అంటుంది. హోటల్లో తినాలనే ఆలోచన పూర్వజన్మలో పడ్డ కర్మబంధం ఆధారంగా తినటం జరిగింది. దీన్ని అక్కడ కర్మ అంటారు. ఆ కర్మ ఆధారంగా అతను ఈ జన్మలో మళ్ళీ మళ్ళీ హోటల్లో

తింటూవుంటాడు. దాన్న కర్మఫలం వచ్చింది అని అంటారు.దానివలన కడుపునొప్పి రావటం అనేది కర్మఫలమని లోకులు అంటారు. కానీ, ఈ కడుపునొప్పి, ఆ కర్మఫల పరిణామం అని కర్మ థియరీ అంటుంది.

వేదాంత పరిభాషలో, హోటల్‌లో తినటానికి ఆకర్షింపబడటమనేది పూర్వంలో అంటుకున్న సంచిత కర్మల కారణంగా జరిగింది. ఇప్పుడు లోపల ఏమాత్రం లేకపోయినా హోటల్‌కి వెళ్ళి తినివస్తాడు. అది ప్రారబ్ధ కర్మ. దాని పరిణామం ఈ జన్మలోనే వస్తుంది. కడుపునొప్పి రావటం అనేది క్రియమాణ కర్మ.

హోటల్‌లో తినటం మరిగాడు. ఆ సమయంలో కూడా బీజం వేసుకుంటాడు, కడుపునొప్పి వస్తుంది. దాన్ని అనుభవిస్తున్న సమయంలో కూడా మళ్ళీ బీజం వేసుకుంటాడు. అలా కర్మఫలం వస్తున్న సమయంలోను, కర్మఫల పరిణామ సమయంలోను, రెండు సందర్భాలలోను బీజం వేసుకుంటాడు.

## సంచిత, ప్రారబ్ధ, క్రియమాణ కర్మలు

**ప్రశ్నకర్త:** అదంతా పూర్వజన్మ సంచితకర్మ మీద ఆధారపడివుందా?

**దాదాశ్రీ:** అలా కాదు. సంచిత కర్మ వగైరా పదాలను అర్థంచేసుకోవటం అవసరం. అంటే, సంచిత కర్మ కాజెస్ అయితే, ప్రారబ్ధ కర్మ ఆ కాజెస్ యొక్క ఎఫెక్ట్. ఎఫెక్ట్ ఫలితం వెంటనే వచ్చేస్తుంది. అది క్రియమాణ కర్మ. సంచిత కర్మ ఫలం, యాభై, అరవై సంవత్సరాల తర్వాత, దాని సమయం పరిపక్వమైనపుడు వస్తుంది.

ఇది సంచిత కర్మ ఫలం. సంచిత కర్మ ఫలమిచ్చే సమయంలో దాన్ని సంచిత అనబడదు. ఫలమిచ్చే సమయంలో ప్రారబ్ధ కర్మ అనబడుతుంది. అక్కడికక్కడే సంచిత కర్మ ఫలాన్నివ్వటానికి తయారైనపుడు, దాన్ని ప్రారబ్ధకర్మ అంటారు. సంచిత అంటే పెట్టెలో పెట్టివున్న కట్టలు. ఆ కట్టలు కాస్త బయటపడితే అది ప్రారబ్ధం అవుతుంది. ప్రారబ్ధ అనేదానికి అర్థం, ఫలితాన్నివ్వటానికి సిద్ధమైందని, అదే ప్రారబ్ధం. ఫలితాన్నివ్వటానికి సిద్ధంగా లేనివి, ఇంకా ఎంత కాలం తర్వాత ఫలితాన్నిస్తాయో తెలియనివి, అప్పటివరకు అవి సంచిత కర్మలు. సంచిత కర్మలన్నీ అలా

పడివుంటాయి. నెమ్మది నెమ్మదిగా అవి పురివిప్పుకుంటూవుంటే అవి ఫలాన్నిస్తూ పోతాయి.

ఇక క్రియమణని కళ్ళతో చూడవచ్చు. పంచేంద్రియాలకు అనుభవంలోకి వస్తుంది, అది క్రియమణ కర్మ. అలా ఈ కర్మలు మూడు రకాలుగా గుర్తించవచ్చు. చూడు ఇతను రెండు దెబ్బలు వేసాడు అంటారు. దెబ్బ కొట్టే మనిషిని చూస్తారు, దెబ్బ తినే మనిషినీ చూస్తారు. అది క్రియమణ కర్మ. ఇక క్రియమణ కర్మ అంటే ఏమిటి? ఫలాన్నివ్వటానికి సిద్ధంగా ఉంటుందే అది ఈ ఫలం. దాని ఫలితం ఎలా వచ్చిందంటే, రెండు దెబ్బలు పడ్డాయి. దెబ్బలు తిన్నవాడికి వచ్చిన ఫలితం ఎలా వచ్చిందంటే అతను రెండు దెబ్బలు తిన్నాడు. ఇక ఆ క్రియమణకి తిరుగు ఫలితం వస్తుంది. రెండు దెబ్బలు వేసినతని మీద ప్రతీకారం తీర్చుకోవాలని మనసులో అనుకుంటాడు, దొరక్కపోతాడా, ఆ సమయంలో చూసుకుంటా అని. అందువలన అతను ప్రతీకారం తీర్చుకుంటాడు. మళ్ళీ కొత్త బీజాన్న వేసుకుంటూనేపోతాడు. లోపల కొత్త బీజాన్ని నాటుకుంటాడు. ఇకపోతే, సంచిత కర్మ అలా పడివున్నది ఏదైతే ఉందో అది స్టాక్‌లో ఉన్న సరుకు. పురుషార్థం అనేది వేరు. క్రియమణ అనేది ప్రారబ్ధం రిజల్ట్, ప్రారబ్ధ ఫలితం.

**ప్రశ్నకర్త:** ఈ పురుషార్థాన్ని మీరు కర్మయోగం అంటారా?

**దాదాశ్రీ:** కర్మయోగమని అర్థం చేసుకోవాలి. భగవాన్ చెప్పిన కర్మయోగం, అందరూ అనే కర్మయోగం, ఈ రెండిటి మధ్య ఆకాశం, పాతాళమంత తేడా ఉంది.

పురుషార్థమంటే కర్మయోగమే కాని ఎలా కర్మయోగం? ఆన్ పేపర్. యోజన ఒకటి తయారుచేయటం కర్మయోగం అవుతుంది. ఆ కర్మయోగం జరగగానే అతనికి ఒక బంధం లెక్కలోకి పడుతుంది. దాని ఫలాన్ని సంచిత అంటారు. ఆ సంచిత యోజనలోనే ఉంది కానీ, ఫలితాన్నివ్వటానికి సిద్ధమైనపుడు దాన్ని ప్రారబ్ధమంటారు. ఆ ప్రారబ్ధం ఫలితాన్నిచ్చినపుడు దాన్ని క్రియమాణ అంటారు. పుణ్యం వలన క్రియమాణ మంచిదౌతుంది. పాపం వలన క్రియమాణ వ్యతిరేక ఫలితాన్నిస్తుంది.

## తెలియక చేసిన తప్పులకు కర్మఫలం లభిస్తుందా?

**ప్రశ్నకర్త:** తెలిసి, కావాలనే చేసిన తప్పులకు ఎంత దోషం అంటుతుంది, తెలియక చేసిన తప్పులకు ఎంత దోషం అంటుతుంది? తెలియక చేసిన తప్పులకు క్షమాపణ లభిస్తుందేమో కదా?

**దాదాశ్రీ:** క్షమాపణ ఇవ్వటానికి అంత పిచ్చివాళ్ళెవరూ లేరు. ఒకవేళ మీకు తెలియకుండా ఒక వ్యక్తి మరణానికి కారణమైతే, అలా వచ్చి క్షమించేయటానికి ఎవరూ తీరిగ్గా లేరు. తెలియక నిప్పుల మీద చెయ్యి వేస్తే ఏమౌతుంది?

**ప్రశ్నకర్త:** కాలుతుంది.

**దాదాశ్రీ:** వెనువెంటనే దాని ఫలితం! తెలిసి చేసినా, తెలియక చేసినా సరే.

**ప్రశ్నకర్త:** తెలియక చేసిన తప్పులకు అలా అనుభవించవలసి వస్తుందంటే, తెలిసిన తర్వాత ఎంత అనుభవించవలసి ఉంటుంది?

**దాదాశ్రీ:** ఔను. అదే నేను మీకు వివరిస్తాను. తెలియక చేసిన కర్మలకు ఎలా అనుభవిస్తారు? ఒక మనిషి చాల పుణ్యకర్మలు చేసాడనుకోండి, రాజు అవవలసినంత పుణ్యం చేసాడు. అయితే, వాటిని తెలియకుండానే చేసాడు కానీ తెలిసి కాదు అనుకోండి. ఇతరులను చూసి తను కూడా అటువంటి కర్మలే చేసాడు. అది తెలియకుండా అతను రాజు అయిపోతాడు. అలా ఏర్పడుతాయి కర్మబంధాలు. అతను ఐదు సంవత్సరాల వయసుకే రాజ సింహాసనాన్ని అధిరోహిస్తాడు అంటే, ఫాదర్ ఆఫ్ అయిపోయాడు కనుక. తర్వాత పదకొండు సంవత్సరాల వయసు వచ్చేంత వరకే. ఎందుకంటే అతను రాజ్యపాలన చేయవలసింది ఆరు సంవత్సరాలు మాత్రమే కనుక, పదకొండవ సంవత్సర ప్రాయంలో సింహాసనం దిగిపోతాడు. మరో మనిషి 28 సంవత్సరాల వయసులో రాజవుతాడు, 34 సంవత్సరాలకు పోగొట్టుకుంటాడు. వీరిద్దరిలో ఎవరు ఎక్కువ సుఖాన్ని అనుభవించారు? ఇద్దరికీ రాజ్యం లభించింది.

**ప్రశ్నకర్త:** 28 సంవత్సరాల వయసులో రాజుగా వచ్చి 34 సంవత్సరాలలో వెళ్ళిపోయినవాడు.

**దాదాశ్రీ:** అతను తెలిసి పుణ్యకర్మబంధాలు వేసుకున్నాడు. కనుక అతను తెలిసే సుఖాలను అనుభవించాడు. కానీ ఆ కుర్రవాడు తెలియక కొన్ని పుణ్యకార్యాలను చేసాడు కనుక, సుఖాలను తెలియకుండా అనుభవించాడు. అలాగే తెలియకుండా పాపాలు చేస్తే తెలియకుండానే అనుభవిస్తారు, తెలియకుండా పుణ్యకార్యాలు చేస్తే తెలియకుండానే అనుభవిస్తారు, మజా అనేది లేకుండా. అర్థమైందా మీకు?

తెలియక చేసే పాపాల గురించి మీకు చెప్తాను. ఒకవైపు రెండు పురుగులు పోతున్నాయి. పెద్ద పెద్ద పురుగులు. రెండవ వైపు నుంచి ఇద్దరు మిత్రులు పోతున్నారు. అప్పుడు ఒక మిత్రుడి కాలు పురుగు మీద పడి, అది నలిగిపోయింది. రెండవ మిత్రుడు పురుగుని చూసి దాన్ని కాలితో నలిపేసాడు. ఇద్దరూ చేసిన పనేమిటి?

**ప్రశ్నకర్త:** పురుగుని చంపేసారు.

**దాదాశ్రీ:** ఇద్దరూ హంతకులే, ప్రకృతి దృష్టిలో. ఆ పరుగు కుటుంబం వాళ్ళు రిపోర్ట్ చేసారు మా భర్తలను ఈ పిల్లలిద్దరూ చంపేసారు అని. ఇద్దరు చేసిన తప్పు ఒకటే. ఇద్దరూ హంతకులుగా పట్టుబడ్డారు. హత్య చేసిన పద్ధతి వేరువేరు. ఇక ఇప్పుడు వాళ్ళకి దాని ఫలితం వచ్చే సమయంలో ఇద్దరికీ ఎలాంటి ఫలితం వస్తుంది? ఇద్దరికీ శిక్ష పడింది. రెండు దెబ్బలు, నాలుగు తిట్లు. తెలియకుండా చేసినవాడు తర్వాత జన్మలో శ్రామికుడు అవుతాడు. అతన్ని ఎవరో రెండు దెబ్బలేసి నాలుగు తిట్లు తిడితే అతను కొంత దూరం పోయి అంతా దులిపేసుకుంటాడు. రెండవ వాడు తర్వాత జన్మలో గ్రామ పెద్ద అవుతాడు. అందరికీ పెద్ద చాల ముఖ్యమైన వ్యక్తి. అతన్ని ఎవరో రెండు దెబ్బలు వేసి నాలుగు తిట్లు తిడతారు. దానితో అతను ఎన్నో రోజులవరకు నిద్రేపోడు. ఎన్ని రోజులు అనుభవించాడు! ఇతను తెలిసే తప్పుచేసాడు. శ్రామికునిగా పనిచేసినతను తెలియక చేసాడు. అందువలన ఆలోచించి చేయండి ఏం చేసినా. ఏం చేసినా దాని బాధ్యత మీదే అవుతుంది. యు ఆర్ హెూల్

అండ్ సోల్ రెస్పాన్సిబుల్. గాడ్ ఈజ్ నాట్ రెస్పాన్సిబుల్ ఎటాల్ (పూర్తిగా బాధ్యతంతా మీదే. భగవాన్ బాధ్యుడలు ఎంతమాత్రం కారు).

## ప్రారబ్ధం అనుభవించిన తర్వాతనే విడుదల

**ప్రశ్నకర్త:** ముఖ్యంగా నా కర్మే నాకు అడ్డుపడుతుందా?

**దాదాశ్రీ:** ఇంకెవరు మరి? వేరెవరూ చెయ్యరు. బయటివాళ్ళెవరూ చేయరు. మీ కర్మే మిమ్మల్ని వేధిస్తుంది. మంచి అర్థం చేసుకునే భార్యని తెచ్చుకుంటారు కానీ పిచ్చిదైపోతుంది. అలా ఎవరైనా చేసారా? భర్త కర్మవశాత్తూ ఆమె అలా అయిపోతుంది. అందువలన మనం మనసులో, 'తప్పు నాదే, ఇది నాకు రాసిపెట్టి వుంది. నేను ఇందులో ఇతరుల బాకీ చెల్లించవలసివుంది. వచ్చి ఇరుక్కున్నా, వచ్చి ఇరుక్కున్నా భాయ్' అనుకుని అర్థం చేసుకోవాలి.

స్వయంగా అనుభవించటం తప్ప వేరే మార్గమే లేదు. ప్రారబ్ధాన్ని మనమే అనుభవించాలి. అందరికీ అంతే, మహావీర్ ప్రభు కూడా అనుభవించారు. భగవాన్ మహావీర్‌ని దేవలోకంలోవారు వేధించారు. దేవలోకం నుంచి పెద్ద పెద్ద నల్లులను వేసేవారు.

**ప్రశ్నకర్త:** ఆయన అలా ప్రారబ్ధాన్ని అనుభవించారా?

**దాదాశ్రీ:** వేరే దారే లేదుగా! ఆయనకు తెలుసు దేవలోకం అలా చేస్తున్నదని, అయినా ప్రారబ్ధం నాదే కదా అనుకున్నారు.

## ఏ కర్మ వలన శరీరానికి దుఃఖం కలుగుతుంది?

**ప్రశ్నకర్త:** ఏ కర్మ ఆధారంగా శరీరానికి రోగం వస్తుంది?

**దాదాశ్రీ:** కుంటిగుడ్డి అవుతారు కదా! ఆ, అదంతా ఏమిటి? ఎవరి ఫలం అది? మనం చెవిని దురుపయోగం చేస్తే, చెవికి నష్టం కలుగుతుంది. కళ్ళను

దురుపయోగం చేస్తే కళ్ళు పోతాయి. ముక్కుని దురుపయోగం చేస్తే, ముక్కు పోతుంది. నాలికను దురుపయోగం చేసుకుంటే నాలిక చెడిపోతుంది. మెదడుని దురుపయోగం చేస్తే మెదడు చెడిపోతుంది. కాళ్ళని దురుపయోగం చేస్తే కాళ్ళు విరిగిపోతాయి. చేతులను దురుపయోగం చేస్తే చేతులు విరిగిపోతాయి. అంటే, దేన్ని దురుపయోగం చేస్తే, దానికి తగ్గ ఫలాన్ని అనుభవించవలసివస్తుంది, ఇక్కడ!

## నిర్దోషులైన చిన్నపిల్లలు ఎందుకు అనుభవించటం?

**ప్రశ్నకర్త:** చాలాసార్లు మనం చూస్తాం, చిన్నపిల్లలు జన్మతః వికలాంగులై ఉంటారు. పక్షవాతం వస్తుంది. కొందరు చిన్నపిల్లలు కుతుబ్‌మీనార్, హిమాలయ దర్శనాలలో దుర్ఘటనలో చనిపోతారు. మరి ఆ చిన్నచిన్న పిల్లలు ఏం పాపం చేసుకున్నారు వాళ్ళకి అలా అవటానికి?

**దాదాశ్రీ:** పాపం చేసేవున్నారు, ఆ బాకీ తీరిపోయింది. తల్లిదండ్రులతో సంవత్సరంన్నరలోనే లెక్కంతా తీరిపోయింది కనుకనే వెళ్ళిపోయారు. బాకీ తీరిపోవాలి. అలా బాకీ తీర్చుకోవటం కోసమే వస్తారు.

**ప్రశ్నకర్త:** ఆ పిల్లలు తల్లిదండ్రులు చేసిన దుష్కృత్యాల ఫలం ఇవ్వటం కోసమే వచ్చారా?

**దాదాశ్రీ:** తల్లిదండ్రులతో తీరవలసిన బాకీ ఏదైతే నిర్ధారించివుందో, వాళ్ళకి ఎంత దుఃఖాన్నివ్వాలో అంత దుఃఖాన్నిచ్చి వెళ్ళిపోతారు. వాళ్ళకి సుఖాన్నివ్వాల్సి వుంటే సుఖాన్నిచ్చి పోతారు. ఒకటి రెండు సంవత్సరాలు రాగానే చనిపోతే కొద్దిగానే దుఃఖాన్నిస్తారు. అదే ఇరవై రెండు సంవత్సరాలు వచ్చి, పెళ్ళైన తర్వాత చనిపోతే ఎక్కువ దుఃఖం కలుగుతుంది. అలా జరుగుతుందా లేదా?

**ప్రశ్నకర్త:** అలాగే జరుగుతుంది. నిజమే.

**దాదాశ్రీ:** అంటే వాళ్ళు దుఃఖాన్నివ్వటానికే ఉంటారు. కొందరు పెద్దయిన తర్వాత సుఖపెడతారు. సామాన్యంగా జీవితమంతా సుఖపెడతారు.

సుఖదుఖాలను ఇచ్చేందుకే ఉన్నాయి ఈ ఎదురుబొదురు సంబంధాలన్నీ. ఇవి రిలేటివ్ సంబంధాలు.

## ఈరోజు చేసిన కుకర్మల ఫలం ఈ జన్మలోనేనా?

**ప్రశ్నకర్త:** కర్మఫలం వస్తుంది కదా, ఉదాహరణకు, ఎవరి పెళ్ళిలోనైనా మనం అడ్డంకులు సృష్టిస్తే, సరిగ్గా అలాంటి ఫలమే మనకి వచ్చే జన్మలో వస్తుందా? అదే వ్యక్తి పెళ్ళిలో అడ్డంకులు సృష్టిస్తాడా? కర్మఫలం ఇలాగే ఉంటుందా? ఇదే విధంగా, ఇదే డిగ్రీలో?

**దాదాశ్రీ:** లేదు. ఈ జన్మలోనే లభిస్తుంది. పెళ్ళిలో అడ్డంకులు వేస్తే, దాన్ని ప్రత్యక్షంగా చేసినట్లే. ప్రత్యక్ష ఫలం ఈ జన్మలోనే లభిస్తుంది.

**పశ్నకర్త:** నేను ఒకరి పెళ్ళికి అడ్డుపడ్డాను. కానీ, దానికి ముందే నేను పెళ్ళి చేసుకునివున్నాను. అప్పుడు ఆ ఫలం ఎలా వస్తుంది?

**దాదాశ్రీ:** లేదు. అలాంటి ఫలమే రావాలని లేదు. మీరు అతని మనసుని కష్టపెట్టారు. అలాగే మీ మనసుని కష్టపెట్టే దారి దొరుకుతుంది. ఎవరికైనా ఆడపిల్లలు లేకపోతే, అతను ఏవిధంగా ఫలితాన్ని పొందుతాడు? ఇతర వ్యక్తుల ఆడపిల్లల పెళ్ళిళ్ళలో అడ్డంకులు సృష్టిస్తాడు. కానీ తనకు కూతుళ్ళు లేరు. కానీ ఈ జన్మలోనే దాని ఫలితం లభిస్తుంది. ఈ జన్మలోనే ఫలితం రాక తప్పదు. అదెలా అంటే, పరోక్ష కర్మ ఫలం వచ్చే జన్మలో వస్తుంది, ప్రత్యక్ష కర్మ ఫలం ఈ జన్మలోనే వస్తుంది.

**పశ్నకర్త:** పరోక్ష అనేదానికి అర్థం ఏమిటి?

**దాదాశ్రీ:** మనకు తెలియని కర్మ.

**పశ్నకర్త:** నేను ఒకవేళ ఒక వ్యక్తికి పది లక్షల రూపాయల నష్టం కలిగించాలనే భావన చేసానంటే, నాకు తిరిగి అలాంటి నష్టమే జరుగుతుందా?

**దాదాశ్రీ:** లేదు నష్టం కాదు. అది మరో రూపంలో అంతే దుఃఖం కలుగుతుంది. అతనికి మీరు ఎంతైతే దుఃఖాన్ని కలిగించారో, అంతే దుఃఖం మీకు కలుగుతుంది. కొడుకు డబ్బులు ఖర్చుపెట్టి దుఃఖాన్ని కలిగిస్తాడో లేక మరేదైనా విధంగానో కావొచ్చు కానీ, మీకు అంతే దుఃఖం కలుగుతుంది. అదంతా ఈ లెక్క కాదు, బయటి లెక్క కాదు. అందువలనే ఇక్కడి బిచ్చగాళ్ళు అంటూవుంటారు, 'మేము ఈ బిక్షని అడుక్కోవటం ఉందే, మేమిచ్చిందే తిరిగి మాకు వెనక్కి ఇస్తున్నారు' అన్నాడు దారిలో ఒకతను. స్పష్టంగా చెప్తున్నాడతను. 'మీరు మాకు ఏదైతే ఇస్తున్నారో, అది మేము మీకిచ్చిందే. అదే తిరిగి ఇస్తున్నారు. లేకపోతే మేము మీకు ఇచ్చివుండేవాళ్ళం' అని. రెండిటిలో ఏదో ఒకటి అవుతోందా! లేదు. అలా కాదు. మీరు ఎవరి హృదయాన్నయినా చల్లబరిస్తే, మీ హృదయం కూడా చల్లబడుతుంది. మీరు అతని మనసుని కష్టపెడితే, మీ మనసు కూడా కష్టపడుతుంది, అంతే. చివరకు ఈ కర్మలన్నిటి సమావేశం రాగద్వేషాలలో అవుతుంది. రాగద్వేషాల ఫలితం లభిస్తుంది. రాగానికి ఫలితంగా సుఖం, ద్వేషానికి ఫలితంగా దుఃఖం లభిస్తాయి.

**ప్రశ్నకర్త:** రాగానికి ఫలితం సుఖం, ద్వేషానికి ఫలితం దుఃఖం అని మీరు అన్నారు కదా, ఇది మరి పరోక్ష ఫలానికి చెందినదా లేక ప్రత్యక్ష ఫలానికా?

**దాదాశ్రీ:** కేవలం ప్రత్యక్ష మాత్రమే! రాగంతో పుణ్యం వస్తుంది, పుణ్యంతో డబ్బు వస్తుంది. డబ్బు వచ్చింది కానీ ఖర్చు పెట్టే సమయంలో దుఃఖం కలిగించి పోతుంది. కాబట్టి మీరు పొందే ఈ సుఖం అంతా లోన్ మీద తీసుకున్న సుఖం. అందువలన దానికి పేమెంట్ ఇవ్వాలంటేనే ఆ సుఖాన్ని స్వీకరించాలి. ఔను. అలా అయితే సుఖాన్నంతా అనుభవించండి. లేకపోతే అనుభవించవద్దు. మీకు తిరిగిచ్చే శక్తి లేకపోతే, ఇప్పుడు వాపసు పేమెంట్ చెయ్యాలి అంటే, అది అనుభవించటం మానెయ్యండి. కాకపోతే ఈ సుఖం అంతా లోన్ మీదదే. ఏ విధమైన సుఖమైనా లోన్ మీద తీసుకున్నదే.

పుణ్య ఫలం సుఖం. కానీ సుఖం కూడా లోన్ మీదదే. పాప ఫలం దుఃఖం. కానీ దుఃఖం కూడా లోన్ మీదదే. అంటే అంతా లోనే. కాబట్టి ఆ బేరం వద్దనుకుంటే

చెయ్యకండి. అందుకే పుణ్యం పాపం రెండూ హేయం (త్యజించవలసినవి) అని అంటారు.

**ప్రశ్నకర్త:** ఇవి, ఇంతకు ముందు ఇచ్చినవి కనుక, ఇప్పుడు వాపసు తీసుకుంటున్నాం, దానితో లెక్క తీరిపోతుంది. దాన్ని మరి లోన్ మీద తీసుకున్నవని అనలేము కదా?

**దాదాశ్రీ:** ఇప్పుడు అనుభవిస్తున్నదంతా వాపసు వచ్చింది కాదు. కానీ వీటన్నిటినీ అనుభవిస్తున్నావు. వీటికి పేమెంటు చేయవలసివుంటుంది. ఆ పేమెంట్ ఎలా చెయ్యాలి? మంచి మామిడి పండు తిన్నావు, ఆ రోజు చాల సంతోషపడ్డావు, సుఖం ఉత్పన్నమైంది. రోజంతా ఆనందంగా గడిపావు. కానీ, రెండవసారి మామిడి పండు చెడిపోయింది వచ్చిందంటే, దానితో అంతే దుఃఖం కూడా వస్తుంది. కానీ ఇందులో సుఖాన్ని స్వీకరించకపోతే, దుఃఖం కూడా రాదు.

**ప్రశ్నకర్త:** ఒకవేళ అందులో అచేతన లేకపోతే?

**దాదాశ్రీ:** అలాంటప్పుడు మామిడి పండు తినటంలో అభ్యంతరం లేదు.

## అత్తగారితో సఖ్యత

**ప్రశ్నకర్త:** అత్తగారితో ఘర్షణ ఉంటుంది. ఎలా పోగొట్టుకోవాలి?

**దాదాశ్రీ:** ఒక్కొక్క కర్మ నుండి ముక్తి చెందాలి. అత్తగారి వేధింపులతో ప్రతిసారి కర్మ నుంచి విముక్తి లభించాలి. అందుకు మనమేం చెయ్యాలి? అత్తగారిని నిర్దోషిగా చూడాలి, అత్తగారిదేం తప్పు అని. నా కర్మోదయం జరిగింది కనుకనే ఆమె దొరికింది. ఆమె పాపం నిమిత్తురాలు. అప్పుడు కర్మ నుండి విముక్తి కలుగుతుంది. అత్తగారిలో తప్పు చూస్తే కర్మ పెరుగుతుంది. అందులో మరి ఎవరేం చేస్తారు? ఎదుటివారిలో తప్పు చూస్తే కర్మబంధం ఏర్పడుతుంది. తప్పు తనలోనే చూసుకుంటే కర్మ వీడిపోతుంది.

కర్మబంధం ఏర్పడకుండా నడుచుకోవాలి. ఈ ప్రపంచం నుంచి దూరంగా ఉండాలి. ఈ కర్మ బంధం కలుగబట్టే వీళ్ళు దొరికారు. మీ ఇంట్లో అంతా ఎవరు కూడారు? ఎవరితోనైతే కర్మబంధం ఉందో వారితో కూడారు, వాళ్ళు మనల్ని కట్టేసి కొడతారు కూడా. వీళ్ళతో మాట్లాడగూడదని మనం నిశ్చయించుకున్నప్పటికీ ఎదుటివాళ్ళు మన నోట్లో వేలుపెట్టి మాట్లాడిస్తారు. అరె, వేలుపెట్టి ఎందుకు మాట్లాడిస్తున్నావు? దాన్నే అంటారు *బైర్* (వైరం) అని. అంతా పూర్వజన్మలోని *బైర్.* ఎక్కడన్నా చూసారా ఇది?

**ప్రశ్నకర్త:** అన్నివైపులా అదే కనిపిస్తూవుంది కదా!

**దాదాశ్రీ:** అందుకే నేను, అక్కడి నుండి తప్పుకో, నా దగ్గరకు రా అని చెప్తాను. నేను పొందినదాన్ని మీకు ఇస్తాను. దానితో మీ పని నెరవేరుతుంది, విముక్తులౌతారు. లేకపోతే విముక్తే ఉండదు.

నేను ఎవరి దోషాన్నీ ఎంచను. కానీ నోట్ చేసుకుంటూవుంటాను ప్రపంచం అంటే ఏమిటన్నది. నేనీ ప్రపంచాన్ని అన్ని రకాలుగా చూసాను. చాలా రకాలుగా చూసాను. ఇప్పటివరకు ఎవరైనా దోషిగా కనపడితే అది నాదే తప్పే. ఎప్పుడో ఒకప్పుడు నిర్దోషిగా చూడాలి కదా? ఇదంతా మన ఖాతాలో ఉన్న లెక్క ప్రకారమే జరుగుతోంది. ఈకాస్త తెలుసుకుంటే చాలు, చాల ఉపయోగపడుతుంది.

గాఢ ఋణానుబంధం ఉన్నచోట మన గాఢ కర్మలు పక్వానికి వచ్చి, మన ఋణానుబంధాన్ని వదిలించే పని చేస్తుంది. అంతా మన లెక్కలో ఉన్నదే. ఎవరైనా తిట్టినట్లయితే అది అతని అవ్యవహారమా? వ్యవహారమే. అదే ఒక 'జ్ఞాని'ని ఎవరైనా తిట్టినట్లయితే, అతను సంతోషపడతాడు, 'బంధ విముక్తుడనయ్యాను' అంటూ. కానీ అజ్ఞాని అతన్ని తోసేసి మరో కొత్త బంధాన్ని పెట్టుకుంటాడు. ఎదుటివాని తిట్లు, మన కర్మోదయమే. ఎదుటివాటి కేవలం నిమిత్తమాత్రుడే. అలా జాగృతిలో ఉన్నట్లయితే కొత్త కర్మబంధాలేవీ పడకుండావుంటాయి. ప్రతి కర్మ కూడా అది తీరిపోయేందుకు ఒక నిమిత్తమాత్రునిగా తీసుకునివచ్చింది. ఏయే నిమిత్తులతో అది తీరిపోతుంది అన్నది నిర్ధారించబడేవుంటుంది. కర్మోదయం సమయంలో రాగద్వేషాలను పెట్టుకోకుండా ఉంటే దాన్నే ధర్మం అంటారు.

## అడ్డంకులను మీరే సృష్టించుకున్నారు

**ప్రశ్నకర్త:** మేము సత్సంగంలోకి వచ్చినపుడు ఎవరైనా అవరోధాన్ని కలిగిస్తే, ఆ అవరోధం కలిగేది మా కర్మల కారణంగానేనా?

**దాదాశ్రీ:** ఔను. మీ తప్పనేది లేకపోతే ఎవరూ మీ పేరైనా ఎత్తరు. మీరు చేసిన తప్పు పరిణామమే అది. మీకు మీరే వేసుకున్న అంతరాయ కర్మ అది. చేసిన కర్మలన్నిటినీ అనుభవించవలసిందే.

**ప్రశ్నకర్త:** ఆ తప్పు మేము క్రితం జన్మలో చేసినవేనా?

**దాదాశ్రీ:** ఔను క్రితం జన్మలో చేసినవే.

**ప్రశ్నకర్త:** ఇప్పుడు అతని పట్ల నా వ్యవహారం బావుంది. అయినా నా వ్యవహారం బాగోలేదని అతను అంటున్నాడు. అది పూర్వజన్మదా?

**దాదాశ్రీ:** పూర్వజన్మ కర్మ అంటే ఏమిటి? యోజన రూపంలో చేయబడి వుంటుంది. అంటే మనసులో ఆలోచనతో చేయబడివుంటుంది. అది ఇప్పుడు రూపం తీసుకుని వస్తుంది, మనం ఆ పని చేయాల్సివస్తుంది. చెయ్యాలనిలేకపోయినా చెయ్యవలసి వస్తుంది. దాన్ని పూర్వపు యోజనల కారణంగా చేస్తారు, దాన్ని మళ్ళీ అనుభవించవలసి వస్తుంది.

## భార్యాభర్తల మధ్య ఘర్షణ

నల్లులు కుడతాయి కదా. అయితే, అవి ఎంతో మంచివి. కానీ ఈ భర్త భార్యని కుడతాడు, భార్య భర్తని కుడుతుంది, ఇవి చాల ఎక్కువ బాధని కలిగించేవి. అలా కుడతారా లేదా?

**ప్రశ్నకర్త:** కుడతారు.

**దాదాశ్రీ:** అయితే ఆ కుట్టటాన్ని నిలిపివేయాలి. నల్లులు కుట్టుతాయి, అలా కుట్టి అవి వెళ్ళిపోతాయి. పాపం నల్లులు లోపల తృప్తిపడగానే వెళ్ళిపోతాయి. కానీ భార్యయితే ఎప్పుడూ కుడుతూనేవుంటుంది. ఒకతను నాతో, 'నా వైఫ్ నన్ను

ఆడ పాములా కాటేస్తూవుంటుంది' అన్నాడు. అయితే భాయ్ మరి పెళ్ళెందుకు చేసుకున్నావు ఆ ఆడ పాముని! అయితే నీవు పాము కావా? ఏమిటి ఆమె స్వయంగా పాము కాదా? అలా ఏ ఆడ పామైనా వస్తుందా నీవు మగ పాము కాకపోతే?

**ప్రశ్నకర్త:** అతని కర్మలో రాసివుండచ్చు, దాన్ని అతను అనుభవిస్తున్నాడు. అందుకే ఆమె కుడుతుంటుంది. అందులో భార్య తప్పేమీ లేదు.

**దాదాశ్రీ:** అంతే. అంటే, ఈ కర్మలను పూర్తిగా అనుభవించవలసిందే. అందుకే అలాంటి భార్య లభిస్తుంది, అలాంటి భర్త లభిస్తాడు. అలాంటి అత్తగారు లభిస్తుంది. లేకపోతే, ఈ ప్రపంచంలో మంచి అత్తలు ఎంతమంది లేరు? ఎంతమంది మంచి భర్తలు లేరు? ఎందరు మంచి భార్యలు లేరు? మరి మనకే ఎందుకు అలాంటి వారు దొరికారు?

ఇతను భార్యతో జగడం పెట్టుకుంటాడు. అరె, నీ కర్మ దోషమే అది. లోకంలో మనుషులు నిమిత్తుల వెనక పడతారు. భార్య నిమిత్తురాలు. నిమిత్తులను ఎందుకు తప్పు పడతారు? నిమిత్తుల వెనకపడి తప్పుపడతారు. దానివలన ఏమైనా లాభం కలుగుతుందా? అధోగతిలోకి పోతారు మరి. వాళ్ళ గతి ఏమౌతుందన్నది చెప్పరు కనుకనే వాళ్ళు భయపడరు. నాలుగు కాళ్ళు, పైన ఒక తోక వస్తుందని చెప్తేనే, వీళ్ళు తిన్నగౌతారు.

**ప్రశ్నకర్త:** అందులో ఎవరి కర్మ చెడ్డదని అనుకోవాలి? భార్యాభర్తలు ఇద్దరూ దెబ్బలాడుకుంటే అందులో?

**దాదాశ్రీ:** ఇద్దరిలో ఎవరికి చిరాకు కలిగితే వాళ్ళది.

**ప్రశ్నకర్త:** ఇద్దరిలో ఎవరికీ చికాకు కలగదు. ఇద్దరూ దెబ్బలాడు కుంటూనే ఉంటారు.

**దాదాశ్రీ:** అలా అయితే ఇద్దరూ సమానులే. అంతా అజ్ఞానం వలనే జరుగుతోంది.

**ప్రశ్నకర్త:** ఇది అర్థమైతే ఇక బాధే ఉండదు కదా?

**దాదాశ్రీ:** ఇదే అర్థమైతే మరి ఇక బాధే ఉండదు. ఇదెలాంటిదంటే, ఒక పిల్లవాడు రాయితో కొడితే అతన్ని కొట్టటానికి వెనకపడతారు. కోపం వచ్చేస్తుంది ఒక్కసారిగా. కోపం వస్తుందా లేదా? మరి కొండ మీది నుంచి రాయి జారి తలమీదపడి రక్తం కారితే? ఎవరి మీద కోపగించుకుంటారు?

**ప్రశ్నకర్త:** ఎవరి మీదా ఉండదు.

**దాదాశ్రీ:** ఇది కూడా అలాంటిదే. కొట్టేవాడు ఎప్పుడూ నిమిత్తుడే. అది తెలియకపోవటం వలనే కోపం తెచ్చుకుంటారు. అలా అతను నిమిత్తుడని అర్థం చేసుకుంటే ఇక ఎటువంటి బాధా ఉండదు.

## సుఖాన్నందించి సుఖాన్ని పొందు

తుమ్మచెట్టుని నాటి మనం దాన్నుంచి మామిడి పండ్లను ఆశిస్తే ఎలా? ఏది నాటుతామో అలాంటే పండే లభిస్తుంది. ఎలాంటి కర్మలు చేస్తే అలాంటి ఫలితాన్నే అనుభవించవలసి వుంటుంది. ఎవరినైై తిట్టారనుకోండి, ఆ రోజు నుంచే మిమ్మల్ని తిట్టేవాడు మీరు ఎప్పుడు దొరుకుతారా తిరిగి తిట్టి బదులు తీర్చుకుందామని ఎదురు చూస్తుంటాడు. లోకులు ప్రతీకారం తీర్చుకుంటారు. అందువలన ఇతరులను బాధపెట్టే పని చేయకండి. మీకు సుఖం కావాలంటే సుఖాన్నే ఇవ్వండి.

ఎవరైనా రెండు తిట్లు తిడితే ఏం చెయ్యాలి? దాన్ని జమకట్టుకోవాలి. ముందు మనం ఇచ్చినదానికి వాళ్ళు తిరిగిస్తున్నారు. ఇష్టమైతే మీరు రెండు మూడు తిట్లు తిట్టండి, ఇష్టం లేకపోతే అప్పు మాత్రం ఇవ్వకండి. లేకపోతే అది తిరిగి వాపసు వచ్చినపుడు తట్టుకోవటం కష్టమౌతుంది. అందువలన ఏది ఇస్తే దాన్ని జమకట్టుకోండి.

ఈ ప్రపంచంలో అన్యాయమనేది ఉండదు. ఒక్క సెకండయినా న్యాయం లేకుండా ఉండదు. అందువలన మీరు సరిగ్గా ప్రవర్తిస్తే మీ పేరే ఎవరూ ఎత్తరు. సరే, రెండు తిట్లు తిట్టటానికే వచ్చాడు అంటే, లెక్క సరిపోయిందని అనుకోండి.

## క్లేశం, కర్మోదయం కాదది

'అర్థమైంది' అని దేన్ని అంటారు? ఇంట్లో అభిప్రాయభేదాలు లేనప్పుడు, క్లేశాలు, జగడాలు కాని లేనప్పుడు. ఇంట్లో నెలకి ఒకటో అరో క్లేశాలు తలెత్తుతాయో లేదా ఇంట్లో? దాన్ని మరి జీవనం అని ఎలా అంటారు. దానికంటే ఆదివాసులే ఇంకా బాగా జీవనాన్ని గడుపుతుంటారు.

**ప్రశ్నకర్త:** కానీ, కర్మోదయంలో ఉన్నపుడు క్లేశాలు, కలహాలు జరుగుతాయి కదా?

**దాదాశ్రీ:** లేదు. క్లేశాలు ఉదయకర్మ ఆధీనంలో ఉండవు కానీ అజ్ఞానం వలన జరుగుతాయి. క్లేశాలు తలెత్తినపుడు కొత్త కర్మ బీజాలు పడతాయి. కర్మోదయంతో క్లేశాలను కలిగించేవి కావు. అజ్ఞానం కారణంగా ఇక్కడ ఎలా జీవించాలి అన్నది తెలియకపోవటంతో క్లేశాలు తలెత్తుతాయి.

నా దగ్గర ఫ్రెండు చనిపోయాడనే వార్త ఇప్పుడు నాకు చేరిందనుకోండి, అప్పుడు వెంటనే జ్ఞానంతో నాకు అర్థమౌతుంది అక్కడ ఏమైందన్నది. ఇక నాకు క్లేశపడే కారణమే ఉండదు కదా. అజ్ఞానమే, మిత్రుడు చనిపోయాడనే బాధలో పడేస్తుంది, అదే క్లేశం కలిగిస్తుంది.

క్లేశమంటే అజ్ఞానం. అజ్ఞానంతోనే క్లేశమంతా తలెత్తుతుంది. అజ్ఞానం పోయిందంటే క్లేశం కూడా దూరమౌతుంది.

ఇదంతా ఏమిటి అన్నది అర్థం చేసుకోవాలి. సాధారణంగా చిన్నపిల్లవాడు ఇంట్లో కుండ పగలగొడితే ఎవరూ బాధపడరు. కానీ అదే గాజు పాత్రని పగలగొడితే? భర్త ఏమంటాడు భార్యతో? పిల్లవాడిని నువ్వు సరిగ్గా చూసుకోవు అని. మరి మూర్ఖుడా అదే మాట కుండ విషయంలో ఎందుకు అనవు? అందుకు, 'అది డి-వాల్యూ కలిగింది' అంటాడు. విలువ లేకపోతే బాధ ఉండదు. ఎక్కువ ధర ఉన్నదాని గురించే బాధంతా. రెండిటిలో ఏదైనా కర్మోదయం వలనే పగులుతాయి కదా! కానీ చూడండి మనం కుండ గురించి బాధపడం!

ఒక వ్యక్తి రెండు వేల రూపాయలను పోగొట్టుకుంటే, అతనికి మనసులో చింత–ఉపాధి (బయటి నుంచి కలిగే బాధ) కలుగుతుంది. మరో వ్యక్తి అలా పోగొట్టుకుంటే, 'ఇదంతా కర్మ పండే ఇలా పోయింది' అంటాడు. అటువంటి అవగాహన ఉంటే పరిష్కారం ఉంటుంది, లేకపోతే క్లేశాలు తలెత్తుతాయి. పూర్వజన్మ కారణంగా క్లేశాలు తలెత్తవు. క్లేశమనేది ప్రస్తుతమున్న అజ్ఞాన ఫలం.

కొందరికి రెండు వేల రూపాయలు పోతే ఏ ప్రభావమూ పడదు. అలా జరుగుతుందా లేదా? ఏ బాధయినా కర్మోదయం ఆధీనంలో ఉండదు. బాధలన్నీ తన అజ్ఞానం వలనే కలుగుతాయి.

బీమా చేయించలేదు, గోదాముకి నిప్పంటుకుందంటే కొంతమంది ఆ సమయంలో శాంతంగా ఉండగలుగుతారు. లోపల కూడా ప్రశాంతంగానే ఉంటారు. లోపల, బయట కూడా. కొందరైతే బయట, లోపల కూడా దుఃఖిస్తూ కనపడతారు. అదంతా అజ్ఞానం, అవగాహనా రాహిత్యం. ఆ గోదాము కాలిపోవలసిందే. అందులో కొత్తగా ఏమీ లేనేలేదు. నువ్వు తలపగలగొట్టుకుని చచ్చిపోయినా సరే, అందులో తేడా వచ్చేదేమీ ఉండదు.

**ప్రశ్నకర్త:** వస్తు పరిణామమేదైనా దాన్ని బాగా స్వీకరించవలసిందేనా?

**దాదాశ్రీ:** ఔను. పాజిటివ్‌గా తీసుకోవాలి. జ్ఞానం ఉంటే పాజిటివ్‌గా తీసుకుంటాడు. లేకపోతే బుద్ధి దాన్ని నెగెటివ్‌గానే చూపిస్తుంది. ఈ జగత్తంతా దుఃఖమయమే. చేప పిల్ల కొట్టుకుంటున్నట్లు కొట్టుకుంటూవుంటారు. దీన్ని జీవితమని ఎలా అంటారు. అర్థం చేసుకోవలసిన విషయమిది. జీవించే కళను నేర్చుకోవలసిన అవసరం ఉంది. అందరికీ ఎక్కడా మోక్షమనేది లేకపోయినా, జీవించే కళయితే ఉండాలి కదా!

## అశుభ వార్త, అందులో పోస్ట్‌మన్ తప్పేముంటుంది?

ఈ ప్రపంచంలో దుఃఖానికి అంతటికీ అజ్ఞానమే కారణం. ఈ జగత్తులో! తనంతట తానే తెచ్చిపెట్టుకున్నాడు, చూడలేని కారణంగా! కాలుతున్నప్పుడు, భాయ్,

నువ్వెందుకు కాలావు అని అడిగితే అతను, 'పొరపాటున కాలింది కానీ, కావాలని కాలానా?' అంటాడు. అలాగే, ఈ దుఃఖాలన్నీ తప్పిదాలవలనే. దుఃఖాలన్నీ సొంత తప్పిదాల వలనే. తప్పులు తొలగిపోతే అంతా పోతుంది.

**ప్రశ్నకర్త:** ప్రగాఢ కర్మ వలనే బాధలు పడవలసివస్తుందా?

**దాదాశ్రీ:** తానుగా చేసిన కర్మే కనుక తన తప్పే. వేరేవారి దోషాలేవీ ఉండవు ఈ ప్రపంచంలో. ఇతరులు కేవలం నిమిత్తమాత్రులు. బాధ మీది, దాన్ని ఎదుటివారి ద్వారా మీకు ఇవ్వబడుతూవుంది. తండ్రిగారు చనిపోయారనే మరణవార్తను పోస్ట్‌మాన్ అందించి పోయాడంటే అందులో పోస్ట్‌మాన్‌ది ఏం దోషం?

## పూర్వజన్మ ఋణానుబంధం

**ప్రశ్నకర్త:** నా బంధువు, నా వైఫ్, నా పిల్లలు, నా చుట్టాలు, ఋణాను బంధాలు. మనకి వాళ్ళతో పూర్వజన్మ సంబంధం ఉండటం వలనే వాళ్ళు మనకి దొరుకుతారా?

**దాదాశ్రీ:** ఔను! ఋణానుబంధం లేకుండా ఏమీ జరగదు కదా! అంతా ఖాతాలో ఉన్నదే. మనమైనా వాళ్ళకి దుఃఖాన్ని కలిగించివుండాలి, లేదా వాళ్ళయినా మనకి దుఃఖాన్ని కలిగించివుండాలి. ఉపకారం చేసుంటే దాని ఫలం తియ్యగా ఉంటుంది. దుఃఖాన్ని కలిగించివుంటే దాని ఫలం చేదుగా ఉంటుంది.

**ప్రశ్నకర్త:** ఎవరైనా నన్ను వేధిస్తున్నారు, నాకు దానివలన దుఃఖం కలుగుతున్నదనుకోండి, అప్పుడు నాకు కలిగే దుఃఖం పూర్వజన్మ కర్మఫలం. కానీ ఆ వ్యక్తి నన్ను వేధిస్తున్నాడంటే, పూర్వజన్మలో అతనితో నన్ను వేధించవలసిన సంబంధం ఉండివుంటుంది, అందువలనే నన్ను వేధిస్తున్నాడంటారా?

**దాదాశ్రీ:** అంతేకదా! అంతా ఖాతాలో ఉన్నదే! ఎంత బాకీ ఉంటే అంత సమయం వరకు దుఃఖాన్ని కలిగిస్తాడు. బాకీ రెండయితే రెండుసార్లు, మూడయితే మూడు సార్లు కలిగిస్తాడు. మిరపకాయ బాధని కలిగించదా ఏమిటి?

**ప్రశ్నకర్త:** కలిగిస్తుంది.

**దాదాశ్రీ:** నోరు మండుతుందా లేదా? అంతా అంతే. అది స్వయంగా బాధించదు. పుద్గల్ చేస్తుంది, మనమేమో అదే చేసిందని అనుకుంటాం. అది మళ్ళీ తప్పే మళ్ళీ. దుఃఖాన్ని కలిగించేది పుద్గల్. మిరపకాయ మండితే దాన్ని ఎక్కడ పడేస్తాం?

ఎప్పుడైనా మిరపకాయ బాధిస్తే దానివలన మనం అర్థం చేసుకోవలసింది ఏమిటంటే, బాధపడేవాడిదే తప్పని. మిరపకాయ తన స్వభావంలోనే తానుంది.

**ప్రశ్నకర్త:** మనం కూడా ఎవరినైనా వేధించి, అందుకు అతను బాధపడితే ఏం చెయ్యాలి?

**దాదాశ్రీ:** అందుకు మనం ప్రతిక్రమణ చేయాలి. బట్టలను శుభ్రంగా ఉంచుకోవాలి కదా! వాటిని మురికిగా ఎలా ఉంచుతాం?

ఉత్తమమైన ప్రవర్తనతో మెలగాలి, ఎవరికి కించిత్తు కూడా దుఃఖాన్ని కలిగించకుండా ఉండాలి. ఇప్పుడు దుఃఖం కలుగుతున్నదంటే, దానికి ప్రతిక్రమణ చేస్తే అది అంతిమ దశ వస్తుంది.

## ఇతరుల దుఃఖాన్ని వేరెవరైనా తీసుకోగలుగుతారా?

**ప్రశ్నకర్త:** రెండు సంవత్సరాల క్రితం ఒక గొప్ప సంత్ ఒక హాస్పిటల్‌లో ఎంతో బాధని అనుభవిస్తున్నాడు. నేను ఆయనను, మీకు ఎందుకలా అవుతోంది అని అడిగాను. అప్పుడతను, నేను చాల మంది బాధలను నా మీదకు తీసుకున్నాను, అందుకే నాకు ఇలా అవుతోంది అని చెప్పాడు. ఎవరైనా అలా చేయగలుగుతారా?

**దాదాశ్రీ:** ఎవరూ వేరొకరి దుఃఖాన్ని తన మీదకు తీసుకోలేరు. అదొక వంక, సంత్ రూపంలోఆపూజలను అందుకునేందుకు. ఆయన స్వయంగా చేసుకున్న కాజెస్ పరిణామమే అది. తమ గౌరవాన్ని కాపాడుకునేందుకు వీళ్ళు అలా వంకలు

వెతుక్కుంటారు. పెద్ద పుట్టుకొచ్చాడు దుఃఖాన్ని తీసేసుకునేవాడు. మరుగుదొడ్డికి పోయే శక్తి లేదు, అతను ఇతరుల దుఃఖాన్ని ఎలా తీసుకుంటాడు? ఎవరైనా ఇతరులది ఎలా తీసుకుంటారు?

**ప్రశ్నకర్త:** నేను కూడా నమ్మలేదు. బాధలను తీసుకోనేలేరు.

**దాదాశ్రీ:** లేదు లేదు. వీళ్ళు మనుషులను మూర్ఖులను చేస్తారు. ఎవరూ తీసుకోలేరు. అంటే వీళ్ళంతా అలా వంకలు తయారుచేసుకుంటారు. దానివలన పూజించబడతారు. నేనైతే ఆయన ముఖం మీదనే అనేస్తాను, మీరు మీ దుఃఖాలనే అనుభవిస్తున్నారు అని. ఏం చూసుకుని అలా అంటారు? పెద్ద వచ్చారు దుఃఖాన్ని తీసుకునేవారు!

**ప్రశ్నకర్త:** దుఖాన్ని ఇవ్వనైతే ఇవ్వగలరు కదా?

**దాదాశ్రీ:** వాళ్ళు తీసుకోలేరు, ఎవరైతే మనకు దుఖాన్ని కలిగించ గలిగితే అది మన ఎఫెక్ట్. ఇవ్వగలగటం కూడా ఎఫెక్టే, తీసుకోగలగటం ఎఫెక్టే. ఎఫెక్ట్ అంటే ఇట్ హాపెన్స్. ఎవరూ కర్త కారు.

## పాపకర్మ వలన భయంకరమైన నొప్పి

**ప్రశ్నకర్త:** ఏ రోగం వలనైనా మృత్యువు వచ్చినపుడు అందరూ, పూర్వ జన్మ పాపమేదో బాధించింది అని అంటారు. ఆ మాట సత్యమేనా?

**దాదాశ్రీ:** ఔను, పాపం వలనే రోగాలు వస్తాయి. పాపాలు లేకపోతే రోగాలు రావు. నువ్వు ఎవరైనా రోగిని చూసావా?

**ప్రశ్నకర్త:** మా తల్లిగారు రెండు నెలల క్రితం కేన్సర్‌తో చనిపోయారు

**దాదాశ్రీ:** అదంతా పాపకర్మ పండటం వలన జరుగుతుంది. పాపకర్మ ఉదయించటం వలన కేన్సర్ వస్తుంది. హార్ట్ అటాక్ అవన్నీ పాపకర్మ వలనే వస్తాయి. సొంత పాపమే బంధిస్తుంది. ఈ కాలంలో జీవులు చేసే పనేమిటంటే రోజంతా పాప కర్మలు చేస్తుండటమే. తెలియదు కనుకనే! తెలిస్తే అలా చేయరు!

**ప్రశ్నకర్త:** ఆమె తన జీవితమంతా భక్తితోనే గడిపింది కదా మరి ఆమెకి కేన్సర్ ఎందుకు వచ్చింది?

**దాదాశ్రీ:** భక్తితో ఉన్నట్లయితే ఆ ఫలం తర్వాత వస్తుంది. వచ్చే జన్మలో లభిస్తుంది. ఇది పూర్వజన్మ ఫలం ఈరోజు లభించింది. ఈ రోజు మీరు మంచి గోధుమలను నాటితే, వచ్చే జన్మలో మీకు గోధుమలు లభిస్తాయి.

**ప్రశ్నకర్త:** కర్మ కారణంగా రోగాలు వస్తే, అవి మరి మందులతో ఎలా పోతాయి?

**దాదాశ్రీ:** ఆ. ఆ రోగులలో వాళ్ళు చేసిన పాపాలు ఏవైతే ఉన్నాయో అవి తెలియక చేసినవి కనుక, మందుల సహాయం లభిస్తుంది, హెల్ప్ అవుతుంది. తెలిసి, కావాలని చేసుంటే వాళ్ళకి మందులు గిందులు ఏవీ దొరికివుండేవి కావు. తెలియక చేసినవారు అమాయకులు పాపం. తెలియక చేసిన పాపం వదలదు, తెలిసి చేసినవారిని కూడా వదలదు. కానీ తెలియక చేసినవారికి వాళ్ళకి సహాయం లభిస్తుంది, తెలిసి కావాలని చేసినవారికి లభించదు.

## అదే, ఇతరులను వేధించినందుకు కలిగిన పరిణామం

**ప్రశ్నకర్త:** మనం అనుభవించే శారీరక సుఖాలు, దుఖాలు, వ్యాధులు కాని, మరేమైనా అయినా, అవి పూర్వజన్మలో ఎటువంటి కర్మల పరిణామం అవుతుంది?

**దాదాశ్రీ:** అందులో ఎలా ఉంటుందంటే, ఎంతమంది అజ్ఞానంతో పిల్లిని చంపుతుంటారు, కుక్కని చంపుతుంటారు, వాటికి దుఃఖాన్ని కలిగిస్తారు, బాధిస్తుంటారు! అవి దుఃఖపడుతున్నప్పుడు వాళ్ళకి తెలియదు దాని బాధ్యత తీసుకోవలసివస్తుందని. పిల్లిపిల్లలను చంపుతారు. కుక్కపిల్లలను చంపుతారు. అలాగే ఈ డాక్టర్లు కప్పలను కోస్తారు. దాని ప్రతిస్పందన వాళ్ళ శరీరాల మీద పడుతుంది. మీరు ఏదైతే చేస్తారో, దాని ప్రతిస్పందన వస్తుంది. ప్రతిస్పందనే ఇదంతా!

**ప్రశ్నకర్త:** అంటే, ఎవరి శరీరంతోనైనా ఏదైనా బాధ కలిగే పనిచేస్తే, దాని ప్రతిస్పందన వస్తుందా?

**దాదాశ్రీ:** ఔను, అదే! ఏ జీవికైనా ఏమాత్రం దుఃఖం కలిగించినా, అది మీ శరీరం మీదకు వస్తుంది.

**ప్రశ్నకర్త:** అంటే, అతను ఇదంతా చేసినపుడు, జీవులను కోసినపుడు, అది అజ్ఞాన దశలో జరుగుతుంది కదా! అలా అతనికి వైర భావం కూడా ఉండదు. అయినా అనుభవించవలసివస్తుందా?

**దాదాశ్రీ:** పొరపాటున నిప్పుల మీద చెయిపెడితే, దాని ఫలితాన్ని నిప్పులు తప్పక ఇస్తాయి. ఏదీ వదిలిపెట్టదు. అజ్ఞానమైనా, సజ్ఞానమైనా, తెలియక చేసినా తెలిసి చేసినా, దాన్ని అనుభవించే విధానం వేరుగా ఉంటుంది కానీ, ఏదీ వదిలిపెట్టదు. వీళ్ళంతా దుఃఖాన్ని అనుభవిస్తున్నారంటే, అదంతా వాళ్ళ సొంత ఖాతాలోని లెక్కలే. అందుకే భగవాన్, మనోవాక్కాయకర్మలతో అహింసను పాటించమని చెప్పారు. ఏ జీవికీ ఎంతమాత్రం దుఃఖం కలుగకూడదు, నీవు సుఖంగా ఉండాలని అనుకుంటే.

**ప్రశ్నకర్త:** మహాత్మా ఎవరూ డాక్టర్ అవగూడదా?

**దాదాశ్రీ:** అవాలా వద్దా అన్నది డిఫరెంట్ మేటర్. అది అతని ప్రకృతి అనుసారం జరుగుతుంది. కానీ మనసులో భావం అలా ఉండాలి. ఎవరికీ కించిత్ కూడా బాధ కలుగకూడదు అనే భావన ఉన్నప్పుడు డాక్టర్ లైన్‌కి పోలేరు. అప్పుడతను అక్కడ కప్పను ఎందుకు చంపుతాడు?

**ప్రశ్నకర్త:** మరోపక్క చూస్తే వేలాదిమంది రోగాలను నయంచేసి లాభం కూడా చేకూరుస్తారు కదా?

**దాదాశ్రీ:** ఇది ప్రాపంచిక వ్యవహారం. దాన్ని లాభం అనరు.

## మందబుద్ధివాని కర్మబంధం ఎలా ఉంటుంది?

**ప్రశ్నకర్త:** మంచి వ్యక్తికి రకరకాల ఆలోచనలు వస్తుంటాయి. ఒక్క నిమిషంలో ఎన్నో ఆలోచనలు చేస్తుంటాడు. కర్మబంధం ఏర్పడుతుంటుంది.

మందబుద్ధికి ఏమీ అర్థం కాదు కాబట్టి అతనికి అలాంటిదేమీ కాదు, నిర్దోషిగా ఉంటాడు కదా!

**దాదాశ్రీ:** తెలివైనవాడు తెలివైన కర్మబంధం ఏర్పరచుకుంటాడు, తెలివితక్కువవాడు తెలివితక్కువ కర్మబంధం ఏర్పరచుకుంటాడు. తెలివితక్కువవాని కర్మలు బండగా ఉంటాయి, తెలివికలిగినవాడు వివేకవంతమైన కర్మలు పెట్టుకుంటాడు. తెలివితక్కువవాని కర్మలు ఆటవికంగా ఉంటాయి. జంతువులు మాదిరి. వాటి గురించి అతనికి తెలియనే తెలియదు. వాటి ధ్యాసే ఉండదు. ఎవరినైనా చూడగానే రాయి విసిరేసే విధంగా ఉంటాయి.

**ప్రశ్నకర్త:** అలాంటివాళ్ళమీద మనం దయతో ఉండాలి కదా?

**దాదాశ్రీ:** ఔను ఉండాల్సిందే. ఎవరైతే ఏమీ తెలియకుండా ఉంటారో, వాళ్ళపట్ల దయాభావం పెట్టుకునివుండాలి. వాళ్ళకేమైనా హెల్ప్ చేయాలి. మెదడు సరిగ్గా లేకకదా పాపం అలా ఉంటారు, అందులో వాళ్ళ తప్పేముంది? అతను రాయి విసిరినా సరే అతనిపట్ల వైరం పెట్టుకోగూడదు. కరుణ కలిగివుండాలి.

## పేదలు ధనికులు అని ఏ కర్మల వలన అవుతారు?

ఏం జరుగుతూవుందో అదే న్యాయమని భావిస్తే శుభమవుతుంది.

**ప్రశ్నకర్త:** అయితే దాదా, ఇద్దరు వ్యక్తులలో ఒకతను మరొకతన్ని చూసి, 'ఈ మనిషి ఇంత చెడ్డవాడయినా ఇంత మంచి స్థితిలో ఉన్నాడు, నేనేమో ఇంత ధర్మం పాటిస్తూవస్తున్నా ఇలా బాధలుపడుతున్నాను' అనుకుని తన మనసుని ధర్మం నుంచి తొలగించే అవకాశం లేదా?

**దాదాశ్రీ:** అదేమిటంటే, ఇతను ఎంత దుఃఖంలో ఉన్నాడో, ధర్మాచరణ చేసేవాళ్ళంతా అంత దుఃఖంలో లేరు. వందలో ఐదు శాతం సుఖంగా ఉండేవారూ ఉన్నారు.

ఈ రోజు కలిగిన కష్టం తన సొంత కర్మల పరిణామమే. ఈ రోజు అతను సుఖపడుతున్నాడంటే, అతని దగ్గర ఈరోజు సంపద ఉన్నదంటే, భోగభాగ్యాలను

అనుభవిస్తున్నాడంటే, అదీ అతని కర్మల పరిణామమే. ఇప్పుడను చేసే చెడ్డ కర్మలకు పరిణామం వస్తుంది, అప్పుడతను అనుభవిస్తాడు. మనం ఇప్పుడు చేసే మంచి పనులకు పరిణామం వచ్చినపుడు మనం దాన్ని అనుభవిస్తాం.

**ప్రశ్నకర్త:** దాదా, మీరు చెప్పింది సత్యం. కానీ వ్యవహారిక దృష్టితో చూస్తే, ఒక మనిషి పూరి గుడిసెలో జీవిస్తుంటాడు, ఆకలి, దప్పులతో అలమటిస్తుంటాడు. ఎదురుగా మరో మనిషి భవనంలో నివసిస్తుంటాడు. గుడిసెలో ఉన్నవాడు, 'నా దశ ఏమిటి ఇలా ఉంది, నేను నిజాయితీగా ఉంటాను కదా, ఉద్యోగం చేస్తున్నాను, అయినా నా పిల్లలకు తినటానికి తిండి లేదు. అన్నీ తప్పు పనులే చేస్తుంటాడు కాని, ఆ మనిషి పెద్ద భవనంలో ఉంటున్నాడు' అనుకున్నప్పుడు అతనికి కోపం రాదా? అతను స్థిరంగా ఎలా ఉండగలుగుతాడు?

**దాదాశ్రీ:** ఇప్పుడు అనుభవిస్తున్న దుఖం, ఇంతకు పూర్వపు పరీక్ష పరిణమామం. అలాగే ఆ భవనం ఉంటున్నతనికి కూడా పూర్వం రాసిన పరీక్ష పరిణామం వచ్చింది. పాసయ్యాడు, ఇప్పుడు పాసవకుండా ఉండే లక్షణాలు అతనిలో ఇప్పుడు తలెత్తుతున్నాయి.

**ప్రశ్నకర్త:** కానీ ఆ పేదవాడి మానసిక స్థితి పరిపక్వం కానంతవరకు అతను ఎలా అర్థం చేసుకుంటాడు?

**దాదాశ్రీ:** దీన్ని అతను స్వీకరించలేకపోవటం వలన అతను మరింత పాపాన్ని మూటకట్టుకుంటున్నాడు. ఇది నా కర్మల పరిణామమే కదా అని అతను అర్థం చేసుకోవాలి.

## చేస్తున్నవి మంచిపనులే కానీ వస్తున్నది చెడు ఫలితం

**ప్రశ్నకర్త:** నేను మంచి పనులు చేస్తాను కానీ దాని ఫలితం మంచిగా రావటం లేదు. దాని అర్థం పూర్వజన్మలో చేసుకున్న చెడు కర్మల ఇప్పుడు క్యాన్సిల్ అవుతున్నాయా?

**దాదాశ్రీ:** ఔను. అలానే అవుతున్నాయి. మనం విత్తనాలు వేసాము, అవి పెద్దయినాయి. కానీ, పూర్వజన్మలోని చెడు కర్మ పండినపుడు, చివరి వర్షం కురవదు, పంట ఎండిపోతుంది. పుణ్యం బలంగా ఉంటే పంట తయారౌతుంది, లేకపోతే చేతికి రావలసిన పంట కూడా రాకుండా పోతుంది. అందువలన మంచి కర్మలు చేయండి, లేదా ముక్తి మార్గాన్ని వెదకండి. రెండిటిలో ఏదో ఒక దారిని ఎంచుకో. ఈ ప్రపంచం నుంచి విడుదలయ్యే మార్గాన్ని వెతుక్కో, లేదా ఎల్లప్పుడూ మంచి కర్మలే చేస్తుండు. కానీ మనిషి ఎల్లవేళలా మంచి కర్మలే చేస్తూవుండలేకపోతాడు కదా, చెడు జరుగుతూనేవుంటుంది. దుస్సాంగత్యం దొరుకుతూనేవుంటుంది.

**ప్రశ్నకర్త:** శుభ కర్మలు, అశుభ కర్మలను గుర్తించే థర్మామీటర్ ఏమిటి?

**దాదాశ్రీ:** శుభ కర్మలు వచ్చినపుడు మనకది తియ్యగా ఉంటుంది, ప్రశాంతంగా అనిపిస్తుంది, శాంత వాతావరణం కనిపిస్తుంది. అశుభ కర్మలు వచ్చినపుడు చేదుతనం ఉత్పన్నమౌతుంది, మనసులో అశాంతిగా ఉంటుంది. అయుక్త కర్మ బాధపెడుతుంది, యుక్త కర్మ హృదయానందాన్ని కలిగిస్తుంది.

## మృత్యువుతోపాటు వెంట వెళ్ళేదేమిటి?

**ప్రశ్నకర్త:** ఈ శుభాశుభ కర్మలేవైతే ఉన్నాయో, వాటి పరిణామం ఏదైతే ఉంటుందో, వాటిని మరో యోనిలోకి పోయినప్పుడు కూడా అతను అక్కడ అనుభవించవలసి ఉంటుందా?

**దాదాశ్రీ:** అక్కడ అనుభవించవలసే ఉంటుంది. మృత్యువు తర్వాత ఇక్కడి నుంచి మూల శుద్ధాత్మ వెళ్ళిపోతుంది. దానితో పాటు జీవితాంతం చేసిన శుభాశుభ కర్మలు, యోజనల రూపంలో వెళ్తాయి. దానిని కారణ శరీరం లేక కాజల్ బాడీ అంటారు. సూక్ష్మ బాడీ అంటే ఎలక్ట్రికల్ బాడీ, ఇవి కూడా వెంట వెళ్తాయి. ఇంకేమీ పోదు.

**ప్రశ్నకర్త:** మనిషి జన్మ లభిస్తుంది కదా, అదే మళ్ళీ మళ్ళీ వస్తుందా లేకపోతే కొంత కాలం మనిషి ఆకారంలోకి వచ్చి, తిరిగి మరో యోనిలోకి పోవలసి వస్తుందా?

**దాదాశ్రీ:** ఇక్కడి నుండే అన్ని యోనులలోకి పోతారు. ఇప్పుడు సుమారు డెబ్బై శాతం మనుషులు నాలుగు కాళ్ళలోకి (జంతుగతి) పోతారు. ఇక్కడి నుండి డెబ్బై శాతం! జనసంఖ్య వేగంగా తగ్గిపోతుంది.

అంటే, మనిషి నుండి జంతువులా తయారౌతారు, దేవతలూ అవగలుగుతారు, నరకగతికి కూడా పోతారు, లేదా తిరిగి మనిషిలా కూడా అవుతారు. ఏయే రకమైన కర్మలు చేసారో, వాటికి తగ్గ యోనులలోకి పోతారు. మనుషులు పాశవిక కర్మలను చేయటం లేదా?

**ప్రశ్నకర్త:** ఇప్పుడైతే చాలమంది మనుషులు పాశవిక కర్మలే చేస్తున్నారు.

**దాదాశ్రీ:** అయితే ఇక్కడి నుండి టికెట్ వచ్చేసింది, రిజర్వేషన్ జరిగిపోయింది. కల్తీ చేసినట్లయితే *అణ్‌హక్క్* తింటాడు, భోగిస్తాడు, అబద్ధాలాడుతాడు, దొంగతనాలు చేస్తాడు, కనుక ఇప్పుడతని నిందించి మాత్రం లాభమేముంది? అతనికి అతని టికెట్ దొరికింది.

## నాలుగు కాళ్ళతో చరించటం

**ప్రశ్నకర్త:** మనిషి నీచ యోనిలోకి వెళ్ళగలడా?

**దాదాశ్రీ:** మనిషి లోంచి దేవతలలోకి, అందరికన్నా పెద్ద దేవత కూడా అవగలుగుతాడు, ఈ ప్రపంచంలో టాప్‌మోస్ట్. నీచ యోని అంటే ఎలాంటి నీచ యోని? అసహ్యమైన యోనిలోకి పోతాడు. దాని పేరెత్తితేనే అసహ్యమేస్తుంది.

మనిషి, మనిషి జన్మలోనే కర్మబంధం ఏర్పరచుకోలుగుతాడు. మరితర జన్మలలో కర్మబంధం ఏర్పడదు. మిగతా యోనులలో కర్మను అనుభవించటం జరుగుతుంది. ఇక్కడ మనుషులలో కర్మ బంధం ఏర్పడుతుంటుంది, కర్మ అనుభవిస్తుంటాడు రెండూ కూడా జరుగుతాయి. పూర్వజన్మ కర్మలను అనుభవించటానికి పోతాడు, కొత్తవి మూటగట్టుకుంటాడు. అందువలన ఇక్కడి నుండి నాలుగు గతులలోకి పోతాడు. ఇక్కడి నుండి పోయి ఈ ఆవులు గేదెలు మొదలైన

జంతువులు కనిపిస్తున్నాయి కదా, ఈ దేవీదేవతలు ఉన్నారు, వీళ్ళకి కేవలం కర్మ ఫలం అనుభవించటమే జరుగుతుంటుంది. వాళ్ళకి కర్మ చేసే అధికారం లేదు.

**ప్రశ్నకర్త:** కానీ, చాలవరకు మనుషులు చేసే కర్మలు మంచివి కావు కదా?

**దాదాశ్రీ:** ఇది కలియుగం, దూషమకాలం కనుక చాలవరకు కర్మ చెడ్డదే అవుతుంది.

**ప్రశ్నకర్త:** ఇక్కడ కొత్త కర్మబంధాలు ఏర్పడుతుంటాయి కదా?

**దాదాశ్రీ:** రాత్రింబవళ్ళు బంధం పడుతూనేవుంటుంది. పాతవి అనుభవిస్తుంటారు, కొత్తవి వేసుకుంటూవుంటారు.

**ప్రశ్నకర్త:** ఇంతకంటే మంచి యోనులున్నాయా?

**దాదాశ్రీ:** ఎక్కడా లేదు. అంత మంచిది. ఇతర జన్మలు రెండు రకాలుగా ఉంటాయి. ఇక్కడ ఒకవేళ అప్పు చేస్తే, అంటే చెడ్డ కర్మ అంటుకుంటే, దాన్ని అప్పు అంటారు. అలాంటప్పుడు జంతువులలోకి పోవలసివుంటుంది, డెబిట్ అనుభవించేందుకు. ఒకవేళ డెబిట్ ఎక్కువైతే నరకగతికో పోవలసివుంటుంది. అక్కడ బాకీ చెల్లించి వచ్చేయాలి, డెబిట్ అనుభవించి. ఇక్కడ మంచి కర్మలు చేసుంటే, పెద్ద ఉచ్ఛజాతి మనిషి అవుతాడు. అక్కడ జీవితమంతా సుఖమే ప్రాప్తిస్తుంది. వాటిని అనుభవించిన తర్వాత మళ్ళీ యథాతథంగా వెనక్కి వచ్చేస్తారు లేదా, దేవగతికి పోతారు. క్రెడిట్ సుఖాన్ని భోగించటానికి. కానీ క్రెడిట్ పూర్తవగానే, లక్ష రూపాయలు పూర్తవగానే, ఖర్చయినట్లయితే తిరిగి ఇక్కడికే!

**ప్రశ్నకర్త:** ఇతర యోనుల కంటే మనిషి యోనిలో ఆయుష్షు ఎక్కువ కదా?

**దాదాశ్రీ:** లేదు. అలా ఏమీ లేదు. ఈ దేవీదేవతల ఆయుష్షు లక్షల సంవత్సరాలుంటుంది.

**ప్రశ్నకర్త:** కానీ దేవీదేవతలు అవటానికైతే కర్మలన్నీ పూర్తయిన తర్వాతనే నంబర్ వస్తుంది కదా?

**దాదాశ్రీ:** లేదు. అలా ఏమీ లేదు. ఎవరైనా సూపర్‌హ్యూమన్ ఉంటే దేవత అవుతాడు. తనది తానే అనుభవించక ఇతరులకు పంచే అతన్ని సూపర్ హ్యూమన్ అంటారు. అతను దేవగతికి పోతాడు.

**ప్రశ్నకర్త:** తనకే సుఖం లేనివాడు ఇతరులకు సుఖాన్నెలా పంచుతాడు?

**దాదాశ్రీ:** అందుకే ఇవ్వలేదు కదా! కానీ, కోట్లలో ఒకటి అర, అలాంటి వ్యక్తి ఎవరైనా ఉంటే, అతను దేవగతికి పోతాడు. మొదట్లో అలాంటివాళ్ళు చాలమంది ఉండేవారు. వందలో రెండు రెండు మూడు మూడు ఐదైదు శాతం ఉండేవారు. ఇప్పుడైతే బహుశా కోట్లలో ఇద్దరు ముగ్గురు ఉంటారేమో. ఇప్పుడు ఎవరికైనా దుఃఖాన్ని కలిగించకపోయినా తెలివిగలవాడు అనిపించుకుంటాడు. ఇతరులకు బాధ కలిగించకపోయినా, మనిషి యోనిలోకే వస్తాడు. మనుషులలో మంచి చోట అంటే మంచి ఇల్లు, కారు ఉన్నచోట జన్మిస్తాడు. కానీ పాశవిక కర్మలను చేసుంటే, కల్తీలు చేసుంటే, లుచ్ఛా పనులు చేసుంటే, దొంగతనాలు చేసుంటే మాత్రం పశువులలోకి పోవలసివుంటుంది.

**ప్రశ్నకర్త:** అయితే మరి నియమమేమిటి?

**దాదాశ్రీ:** అధోగతికి పోయేవాడు పట్టుబడడు. ఊర్ధ్వగతికి పోయేవాని కర్మలు తేలిగ్గా ఉంటాయి కదా, అవి అతన్ని పోలీసులకు పట్టించేస్తాయి వెంటనే. అలాంటివాళ్ళు ముందుకు వెళ్ళి తప్పులు చేయకుండా ఆగిపోతాడు, అతని భావాలలో మార్పులు చోటుచేసుకుంటాయి. ప్రకృతి ఎవరికి హెల్ప్ చేస్తుంది? ఎవరి కర్మలు భారీగా ఉంటాయో వాటిని భారీగానే ఉండనిస్తాయి. తేలిగ్గా ఉంటే వాటిని తేలిగ్గానే ఉండనిస్తుంది. భారీ వాళ్ళు అధోగతికి పోతారు. ఇలా ఉంటుంది ప్రకృతి నియమం. ఎప్పుడూ దొంగతనం చేయని మనిషి వెంటనే పట్టుబడతాడు, పక్కా దొంగయినవాడు పట్టుబడడు. ఎందుకంటే అతని కర్మ భారీగా ఉంది. అందులో కూడా మార్కులు పూర్తిగా ఉండాలి కదా! మైనస్ మార్కులైనా పూర్తిగా ఉండాలి. అప్పుడే కదా ప్రపంచం ముందుకు నడుస్తుంది!

## మనుష్యజాతిలోనే కర్మబంధం ఏర్పడుతుంది

**ప్రశ్నకర్త:** అందుకే, మనిషి జన్మ కాకుండా, కర్మ బంధం ఏర్పడే వేరే ఏదైనా జన్మ ఉందా అని అడుగుతున్నాను.

**దాదాశ్రీ:** వేరెక్కడా కర్మబంధం ఏర్పడదు. వేరే యోనులలో కర్మ బంధం ఏర్పడటం ఉండదు, కేవలం ఇక్కడే బంధం పడుతుంది. బంధం ఏర్పడని చోట మనుషులు ఏమంటారు? ఇక్కడెక్కడికి ఈ జైల్లోకి వచ్చిపడ్డాం? అని. కర్మబంధం ఏర్పడే చోటు ముక్తత అనిపించుకుంటుంది, మిగతావన్నీ జైలు అనిపించుకుంటుంది.

**ప్రశ్నకర్త:** మనిషి జన్మలోనే కర్మ అంటుకుంటుంది. మంచి కర్మ బంధాలు కూడా ఇక్కడే పడతాయి కదా?

**దాదాశ్రీ:** మంచి కర్మలు కూడా ఇక్కడే పడతాయి, చెడ్డ కర్మలు కూడా ఇక్కడే పడతాయి.

మనుషులు కర్మబంధం వేసుకుంటారు. అందులో ఒకవేళ సాటి మనుషులకు నష్టం కలిగించేవి, దుఃఖాన్ని కలిగించేవి వుంటే, జంతువులలోకి పోతాడు, నరకగతికి కూడా పోవచ్చు. ఇతరులకు సుఖాన్ని కలిగించే కర్మలు చేస్తే మానవ జన్మలోకి కాని, దేవగతికి కాని పోతాడు. చేసిన కర్మలనుబట్టి, దాని అనుసారమే అతని గతి ఉంటుంది. గతిలో అనుభవించటం పూర్తయితే తిరిగి ఇక్కడికే రావలసి ఉంటుంది.

కర్మబంధం ఏర్పరచుకునే అధికారం మనుషులకే ఉంది కాని వేరెవరికీ లేదు. బంధం పెట్టుకునే అధికారం ఉన్నవాళ్ళే నాలుగు గతులలోకి పోవలసివస్తుంది. కర్మేగనక చేసివుండకపోతే, ఏమాత్రం కర్మ చేసివుండకపోతే, మోక్షానికి పోతారు. మనుషుల నుంచి మోక్షానికి పోగలుగుతారు. వేరే ఎక్కడి నుండి మోక్షానికి పోలేరు. కర్మ చేయకుండా ఉండటాన్ని మీరు చూసారా?

**ప్రశ్నకర్త:** లేదు అలా చూడలేదు.

**దాదాశ్రీ:** కర్మచేయని వాళ్ళని మీరు చూసారా? ఈయన చూసారు కానీ మీరు చూడలేదా?

ఈ జంతువులన్నీ తింటాయి, తాగుతాయి, దెబ్బలాడుకుంటూవుంటాయి, లడాయి జగడాలు నడుస్తుంటాయి కానీ వాటికి కర్మ అంటదు. అలాగే మనుషులకు కూడా కర్మ అంటని స్థితి కలగటం సంభవమే. కానీ అదెప్పుడంటే స్వయంగా తాను కర్తగా భావించకుండా కర్మలను అనుభవిస్తున్నప్పుడు! అందుకే, ఇక్కడకు నా దగ్గరకు వచ్చేవాళ్ళకి 'సెల్ఫ్ రియలేజేషన్' జ్ఞానం ప్రాప్తించి, కర్మ చేస్తున్న కర్తృత్వ భావన తొలగిపోతుంది, చెయ్యటమన్నదే పోతుంది, కేవలం అనుభవించటం మాత్రమే మిగిలి ఉంటుందిక. అహంకారం ఉన్నంతవరకే కర్మకి కర్త.

## వెంట ఎనిమిది జన్మలకు కావలసినంత పెట్టుబడి

**ప్రశ్నకర్త:** ఏయే జన్మలలో కర్మబంధం ఉండకుండా, కేవలం కర్మని అనుభవించటమే ఉంటుంది? అటువంటి జీవి మరుజన్మ ఏ ప్రకారంగా ఉంటుంది?

**దాదాశ్రీ:** మనిషి ఇక్కడి నుంచి పోయి ఆవు జన్మనెత్తాడంటే ఎక్కువే. అతను ఆవు జన్మని అనుభవిస్తాడు. అది పూర్తయితే మేక జన్మ వస్తుంది. అలా మేకగానే రావలనేమీ లేదు. ఖాతా ప్రకారం ఏ యోనిలోకి రావలసివుంటుందో అలాగే జరుగుతుంది. డిజైన్‌ని అనుసరించి వస్తుంది. తర్వాత గాడిద జన్మ వస్తుంది. వంద, రెండు వందల సంవత్సరాలు అలా తిరుగాడటం జరుగుతుంది. డెబిట్ అంతా అనుభవించిన తర్వాత, తిరిగి ఇక్కడికి మనిషిగతికి వస్తాడు. ఇతర యోనులలో ఒక్కో జన్మ పూర్తయిన తర్వాత మరో జన్మ వస్తుంది. అది కర్మ చేసినందువలన రాదు. అదెందుకు జరుగుతుందంటే కర్మ అనుభవించటం జరిగింది కనుక. ఒక పొర పోతే రెండవ పొర, తర్వాత మూడవ పొర అలా వచ్చినట్లు పొరలన్నిటినీ అనుభవించవలసి వస్తుంది. ఎనిమిది జన్మలు అలా పూర్తయిన తర్వాత ఇక్కడకి మనిషి జన్మలోకి వస్తాడు. ఎక్కువలో ఎక్కువ ఎనిమిది జంతు జన్మల తర్వాత తిరిగి ఇక్కడ మనిషి జన్మలోకి వచ్చేస్తాడు. ఇలా ఉంటుంది కర్మ నియమం.

మనిషిలా చేసే కర్మ ఉంటే అది అతని దగ్గర పెట్టుబడిలా ఉంటుంది, ఎక్కడకు పోయినా సరే, దేవగతికి పోయినప్పటికీ. అంటే ఆ పెట్టుబడి వలనే తిరిగి వాపసు వచ్చేస్తాడు. అలా ఈ పెట్టుబడిని దగ్గరుంచుకుని ఇతర కర్మలను అనుభవిస్తాడు.

**ప్రశ్నకర్త:** మనిషిగా వచ్చిన తర్వాత అతని జీవనం ఎలా గడుస్తుంది? అది అతని భావాన్నిబట్టే నడుస్తుంది కదా? అతని ఏ కర్మల ఆధారంగా అతని జీవనం నడుస్తుంది?

**దాదాశ్రీ:** అతని దగ్గర మనిషి జన్మకి కావలసిన పెట్టుబడైతే ఉంది అంటారు. ఆ పెట్టుబడి అతని దగ్గరే ఉంటుంది. కానీ అది అప్పులోకి పోతే మాత్రం అది అనుభవించేందుకు వాపసు రావలసివుంటుంది. క్రెడిట్ అయితే క్రెడిట్ అనుభవించి ఇక్కడకు వాపసు రావాలి. ఇక్కడ పెట్టుబడైతే ఉంది మీ దగ్గర. ఇక్కడ పెట్టుబడి తక్కువపడుతుందనేమీ లేదు. ఈ పెట్టుబడి ఎప్పుడు తక్కువపడుతుంది? కర్తృత్వ భావన పోయినప్పుడు వదిలిపోతుంది. అప్పుడు మోక్షానికి పోతారు. లేకపోతే కర్తృత్వ భావన పోనేపోదు కదా! అహంకారం పోయినప్పుడు వదిలిపోతుంది. అహంకారం ఉన్నంతవరకు, ఆ కర్మలను అనుభవించేందుకు ఇక్కడికి ఇక్కడే అతను వాపసు వస్తుంటాడు.

**ప్రశ్నకర్త:** మిగతా యోనులన్నిటిలో నుంచి తిరిగి మనిషులలోకి వచ్చినపుడు తిరిగి ఎక్కడ జన్మ తీసుకుంటారు? జాలరి ఇంట్లోనా లేక రాజు ఇంట్లోనా?

**దాదాశ్రీ:** ఇక్కడ మనిషి యోనిలో తన సామాన్లను తయారుగా పెట్టుకుని పోయాడు కదా, దానికి తోడు ఈ అప్పు ఏదైతే చేసాడో, ఆ అప్పుని తీర్చేసి వస్తాడు, తిరిగి అక్కడికే వచ్చేస్తాడు, అదే సామాన్లతో మళ్ళీ మొదలుపెడతాడు. మనం ఏ బజారుకి వెళ్తే, అక్కడ పనులన్నీ ముగిసిన తర్వాత తిరిగి ఇంటికే కదా వస్తాము. అలాగే ఇది ఇల్లు. ఇక్కడికే వాపసు రావాలి. ఇక్కడ ఇది ఇల్లు. ఇక్కడ అహంకారం పూర్తిగా పోయిన తర్వాత ఇక్కడకు కూడా ఉండరు. మోక్షానికి పోతారు. అంతే! ఇక తర్వాత జన్మలో అహంకారం ఉపయోగించరు. అందువలన కర్మ బంధం కూడా పడదు. ఈ గేదెలకు, ఈ ఆవులకు, వీటిలో దేనికీ అహంకారం ఉండదు.

చూడటానికి ఈ గుర్రానికి అహంకారం ఉన్నట్లుగా కనిపించవచ్చు కానీ, అది డిశ్చార్జ్ అహంకారం. వాస్తవానికి అహంకారం కాదు. వాస్తవంగా అహంకారం ఉంటే కర్మ బంధం పడుతుంది. అంటే, అహంకారం కారణంగానే మళ్ళీ ఇక్కడకు (మనిషి యోని లోకి) వస్తాడు. అహంకారం పూర్తిగా పోయినట్లయితే మోక్షానికి పోతాడు.

## జంతువు నుంచి రిటర్న్ టికెట్ తీసుకున్నాడు

**ప్రశ్నకర్త:** కర్మ ఫలం వస్తుందని మీరు అన్నారు కదా, ఇది జంతువు. ఈ జంతువులు మళ్ళీ తిరిగి మనిషి జన్మలోకి రాగలుగుతాయా?

**దాదాశ్రీ:** అవే వస్తాయి. అవే ఇప్పుడు వచ్చివున్నాయి. వాటి జనాభా పెరిగిపోయింది. వాళ్ళే ఈ కల్తీలన్నీ చేస్తుంటారు.

**ప్రశ్నకర్త:** ఆ జంతువులు ఏ సత్కర్మలు చేసాయని అవి మానవులౌతాయి?

**దాదాశ్రీ:** వాటికి సత్కర్మలు చేయవలసిన పనే లేదు. నేను మీకు వివరిస్తాను. ఒక మనిషి అప్పులపాలయ్యాడు, బాకీ పడ్డాడు కనుక దివాలా తీసాడు అంటారు. అందరూ అతన్ని దివాలాకోరు అంటారు. తర్వాత అతను అప్పులు తీర్చేసాడు అంటే అప్పటికీ అతన్ని దివాలాకోరు అంటారా?

**ప్రశ్నకర్త:** లేదు అప్పుడు అనరు.

**దాదాశ్రీ:** అలాగే జంతువులలోకి పోతాడు కదా బాకీ తీర్చేయటానికి! అప్పు తీర్చేసి తిరిగి ఇక్కడకు వచ్చేస్తాడు. ఒకవేళ దేవగతికి పోతే క్రెడిట్‌ని (జమ చేసిన సొమ్ము) భోగించి, మళ్ళీ వాపసు ఇక్కడికే వస్తాడు.

## అధోగతి నియంత్రణ ఇలా జరుగుతుంది

**ప్రశ్నకర్త:** మనిషికి జంతు జన్మే లభిస్తుందని ఎలా తెలుస్తుంది?

**దాదాశ్రీ:** అతని అన్ని లక్షణాలు తెలియజేస్తాయి. ఇప్పుడు అతని ఆలోచనలు ఏవైతే వస్తాయో, అవి పశుప్రాయమైనవి వస్తాయి. ఎలా వస్తాయి? ఎవరిది

అనుభవించను? ఎవరిది తినను, ఎవరిది అలా చేయను? మృత్యు సమయంలో స్థితి ఫోటో కూడా జంతువులాగానే వస్తుంది.

**ప్రశ్నకర్త:** మామిడి టెంకె నాటితే మామిడి వస్తుంది. అలాగే మనిషి చనిపోయిన తర్వాత తిరిగి మనిషే అవుతాడా?

**దాదాశ్రీ:** ఔను. మనిషి నుంచి మనిషే, అంటే, ఈ మెటర్నిటీ వార్డ్ లో మనిషి కడుపు నుంచి కుక్కయితే పుట్టదు కదా. అర్థమౌతోంది కదా! కానీ మనిషి గతిలో ఎవరికైతే సజ్జన ఆలోచనలుంటాయో, అంటే మానవతా గుణం ఉంటుందో, వాళ్ళు తిరిగి మనిషి గతిలోకే వస్తారు. ఎవరైతే తాను అనుభవించగల హక్కు ఉండి కూడా ఇతరులకు ఇస్తారో, వాళ్ళు దైవగతికి వెళ్తారు. వాళ్ళు సూపర్ హ్యూమన్ అనబడతారు. తన స్త్రీని అనుభవిస్తే తప్పు లేదు. అది హక్కు అనబడుతుంది. కానీ అణ్‌హక్క్ (హక్కు లేకుండా) భోగించగూడదు. అలా భోగించాలనే ఆలోచన ఏదైతే ఉందో, అదే మనిషి జన్మ నుంచి జంతు జన్మకి తీసుకెళ్తుందనటానికి సంకేతం. అది వీసా. మనం అతని వీసా చూస్తే తెలిసిపోతుంది.

**ప్రశ్నకర్త:** కర్మ సిద్ధాంతం ప్రకారం, మనిషి తన కర్మను మనిషి యోనిలోనే అనుభవించవలసివుంటుంది.

**దాదాశ్రీ:** లేదు. కర్మ అయితే ఇక్కడిది ఇక్కడే అనుభవించాలి. కానీ ఆలోచనలలో ఎవరిది అనుభవించను, ఎవరిది తీసుకోను, ఎవరిది అలా చేయను, అలాంటి సంకల్పవికల్పాలు చేసినట్లయితే, అతన్ని అక్కడికి తీసుకెళ్ళటం జరుగుతుంది. ఇక్కడ చేసిన కర్మలను ఇక్కడికిక్కడే అనుభవిస్తాడు. అదేం పరవాలేదు. కళ్ళకి కనిపించే పాశవిక కర్మ చేసుంటే, వాటిని ఇక్కడే అనుభవించాల్సివుంటుంది. వాటిని ఎలా అనుభవిస్తాడు? లోకులు నిందిస్తారు. లోకులు ఛీత్కరిస్తారు. కానీ పాశవిక ఆలోచనలు వస్తే, ఇలా చేయాలి, అలా చేయాలి, ఇలా భోగించాలి అనే యోజనలతో సంకల్పవికల్పాలు చెడుగా చేస్తే, ఆ యోజనలు అతన్ని జంతుగతికి తీసుకెళ్తాయి. యోజన లోపల గట్టిగా ముద్రవేస్తుంది కదా? ముద్ర వేయదా? వాళ్ళు జంతుగతికి తీసుకెళ్ళబడతారు.

## ఇందులో భోగిస్తున్నదెవరు?

**ప్రశ్నకర్త:** మంచి కర్మ వలన పుణ్యం వస్తుంది, చెడు కర్మ వలన పాపం. ఈ పాపపుణ్యాలను అనుభవించేదెవరు? శరీరమా, ఆత్మా?

**దాదాశ్రీ:** ఆ పాపపుణ్యాలను చేసేవారెవరున్నారో వారే అనుభవిస్తారు. ఎవరు అనుభవిస్తారు? అహంకరిస్తే అహంకారం అనుభవిస్తారు. శరీరం అనుభవించదు, ఆత్మ అనుభవించదు. అహంకారమే అనుభవిస్తుంది. అహంకారం ఒకవేళ శరీరంతో కలిసివుంటే, శరీరసహితంగా అనుభవిస్తుంది. శరీరంతో సంబంధం లేకుండా చేసిన అహంకారం శరీరం లేకుండానే అనుభవిస్తారు. కేవలం మానసిక రూపంలో అనుభవిస్తారు.

**ప్రశ్నకర్త:** మృత్యువు తర్వాత స్వర్గనరకాలనేవి ఏమైనా ఉన్నాయా?

**దాదాశ్రీ:** మృత్యువు తర్వాత స్వర్గం, నరకం రెండూ ఉన్నాయి.

**ప్రశ్నకర్త:** చెడు కర్మలు చేసినట్లయితే నరకానికి ఎవరు పోతారు? ఆత్మ పోతుందా?

**దాదాశ్రీ:** అరె, ఆత్మ శరీరం రెండూ తోడుగానే ఉన్నాయి కదా!

**ప్రశ్నకర్త:** చనిపోయిన తర్వాత శరీరం ఇక్కడే వదిలిపెడతారు కదాయ

**దాదాశ్రీ:** అక్కడ కొత్త శరీరం తయారౌతుంది. నరకంలో వేరే రకమైన శరీరం తయారౌతుంది. అక్కడ పాదరసం లాంటి శరీరం ఉంటుంది.

**ప్రశ్నకర్త:** ఇక్కడ శరీరం అనుభవిస్తుందా లేక ఆత్మ అనుభవిస్తుందా?

**దాదాశ్రీ:** అహంకారం అనుభవిస్తుంది. ఎవరైతే చేసారో, నరకానికి పోయే పని చేసారో, అతను అనుభవిస్తాడు.

## హిట్లర్ ఎలాంటి కర్మని అనుభవించివుంటాడు

హిట్లర్ ఇక్కడి మనుషులను చంపాడంటే దాని ఫలితం ఎందుకు పొందలేదు? అతను ఎవరినైతే చంపాడో, వాళ్ళంతా అతనికి ఎక్కడ దొరికారు? అతనికి ఈ ప్లాన్ ఎక్కడ దొరికింది? వీళ్ళంతా ఎక్కడ దొరికారు? దొరికారు కాబట్టి చంపాడు. అది పాపం వాళ్ళ కర్మ ఫలమా? అందుకు కూడా తిరిగి నరకగతి వస్తుంది. శాస్త్రకారులు ఇంకా ముందుకెళ్ళి చెప్పారు. ఇక్కడ చనిపోయి, జగత్తులో నిందనీయుడు అయినవాడు నరకగతి లేక జంతుగతికి పోతాడు. జగత్తులో ఎప్పుడైనా ప్రశంసలు పొంది, అతని ఖ్యాతి వ్యాపించినట్లయితే దేవగతి, లేక ఎక్కువగా జరిగితే మనిషులలోకి పోతాడు. అతనికి ఫలితం వాపసైతే లభిస్తుంది. కనుక దీన్ని లోకుల తరాజులో చూడాలి.

## అధిపతి లెక్క ప్రజలతోపాటు

**ప్రశ్నకర్త:** ఏ దేశానికైనా అధిపతి ఉంటాడు కదా, లేక ధర్మగురువు అనండి, ఇప్పుడు అధికారమంతా అతని చేతుల్లో ఉంది. అతన్ని దేశనాయకుడని అంటారు. ఇప్పుడు లక్షలాదిమంది మరణిస్తున్నారు. ప్రపంచంలోని ఇతర దేశాల నుంచి అతనికి విన్నపం పంపించారు, మీరు పరిష్కరించండి అని. కాని అతను పరిష్కరించేందుకు సిద్ధంగా లేడు, లక్షలాది మంది ప్రాణాలు కోల్పోతునేవున్నారు. ఇది ఎలాంటి కర్మ? అతనితో ఋణానుబంధం, లక్షలాదిమందితో ఋణానుబంధం ఏమిటి?

**దాదాశ్రీ:** ఈ మనుషులు తమ కర్మలను అనుభవిస్తున్నారు. వాళ్ళు బంధం వేసుకోవటం లేదు, అనుభవిస్తున్నారు.

**ప్రశ్నకర్త:** మరి చంపుతున్నారే వాళ్ళు?

**దాదాశ్రీ:** వాళ్ళు కర్మ బంధాన్ని వేసుకుంటున్నారు. వాళ్ళు నరకగతికి పోతారు.

**ప్రశ్నకర్త:** వాళ్ళయితే ఇక్కడ చనిపోతురు. చంపేవాళ్ళు అందుకు నిమిత్తులౌతారు కదా? ఏ కారణం చేత?

**దాదాశ్రీ:** నిమిత్తులవబట్టే వాళ్ళు నరకానికి పోతారు.

**ప్రశ్నకర్త:** నరకానికి పోవటం సరే, కానీ, ఇది ఎలా జరిగింది? ఏ లెక్క ప్రకారం జరిగింది?

**దాదాశ్రీ:** ఆ ప్రజల లెక్క. చంపేవాని లెక్క ప్రకారం కాదు. ప్రజలు తప్పు చేయబట్టే అటువంటి నిమిత్తులు లభించారు.

ప్రజలు తప్పు చేసారు. కనుక ఎవరో ఒక నిమిత్తులు దొరుకుతారు, వారిని అంతం చేసారు. వాళ్ళందరి కర్మ వ్యక్తిగతం కాదు. అది వ్యక్తిగతం ఎప్పుడౌతుంది? మీరు ఏమీ అనకపోయినా నాలో సంతాపం మొదలౌతుందంటే అది వ్యక్తిగతం. దూరంగా ఉండి చేసే పనులు వ్యక్తిగతం కావు.

## అది సామూహిక కర్మోదయం అనబడుతుంది

**ప్రశ్నకర్త:** ఈ జగత్తులు భూకంపాలు వస్తుంటాయి. జ్వాలాముఖి పగులుతుంది కదా, అదంతా ఏ శక్తి చేస్తుంది?

**దాదాశ్రీ:** అంతా వ్యవస్థిత శక్తి..... వ్యవస్థిత శక్తి అంతా చేయిస్తుంది. ఎవిడెన్స్ ముందుండాలంతే. ఎవిడెన్స్ అంతా పోగైనా లేక కాస్త ఏమైనా పచ్చిగా ఉన్నా, లేదంటే (బాకీ) ఏమైనా కాస్త కలిసినప్పుడు పేలుతుంది భారీగా.

**ప్రశ్నకర్త:** ఏమిటి ఈ పెనుగాలులు, తుఫాన్లను కూడా వ్యవస్థితం పంపిస్తుందా?

**దాదాశ్రీ:** మరెవరు పంపుతారు? తుఫాను వచ్చినపుడు ముంబై అంతా వస్తుంది కాని కొందరు అడుగుతారు, 'తుఫాను వచ్చిందా లేదా?' అని. అలా అడుగుతారు. 'అరె భాయ్ అడుగుతున్నావా?' అంటే, 'నేనైతే చూడలేదు. మా దగ్గర

రాలేదు' అంటారు. అలాంటిదే ఇదంతా. తుఫాను ముంబైలో అందరినీ ఒకేలా తాకదు. ఒకరిని ఒక విధంగా తాకుతుంది, మరొకరి విషయంలో పూర్తిగా వాళ్ళ ఇంటినే ఎగిరిపోయేటట్లుగా చేస్తుంది. మరొకరిదైతే దుప్పటి పడివున్నా దాన్ని ఏమీ చేయదు. అంతా పద్ధతి ప్రకారం నడుస్తోంది. తుఫాను వస్తున్నదని భయపడనక్కర్లేదు. అంతా వ్యవస్థితమే పంపుతుంది.

**ప్రశ్నకర్త:** ఈ భూకంపాలు వస్తుంటాయి కదా, సైక్లోన్ వస్తుంది కదా, యుద్ధాలు జరుగుతుంటాయి, ఇదంతా హాని-వృద్ధి కారణంగా కాదా?

**దాదాశ్రీ:** లేదు. అదంతా కర్మోదయ కారణానికి ఆవల ఉంది. అందరూ కర్మోదయాన్ని అనుభవిస్తున్నారు. జనాభా పెరుగుతుంటే కూడా భూకంపాలు వస్తుంటాయి. హాని-వృద్ధి ఆధీనంలో ఉంటే అలా జరగదు కదా?

**ప్రశ్నకర్త:** ఎవరైతే అనుభవించవలసివుందో వారి ఉదయమా?

**దాదాశ్రీ:** మనుషుల ఉదయం. జంతువులది, అంతటిదీ. ఔను. సామూహిక ఉదయం జరుగుతుంది. చూడు, హిరోషిమా, నాగసాకిలో ఉదయం జరిగింది కదా!

**ప్రశ్నకర్త:** ఒక వ్యక్తి పాపం చేసినట్లుగా లోకంలో సామూహికంగా పాపం చేస్తారు. దానికి ఫలితం సామూహిక పద్ధతిలో వస్తుందా? ఒక మనిషి ఒక్కడే దొంగతనానికి పోయాడు, పదిమంది కలిసి దోపిడీకి వెళ్ళారు అంటే దాని దండన సామూహికంగా ఉంటుందా?

**దాదాశ్రీ:** ఔను. దండన సామూహికంగా ఉంటుంది. కానీ పదిమందిలో తక్కువ ఎక్కువలతో. వాళ్ళ భావం ఎలా ఉందో దాని ప్రకారం. ఒక వ్యక్తి, 'నా బాబాయి జాగాలో నన్ను బలవంతంగా తీసుకెళ్ళారు' అంటాడు, అలాంటి భావం ఉంటుంది. కనుక భావం ఎంత స్ట్రాంగ్‌గా ఉంటే, దాని ప్రకారమే లెక్క తీర్చుకోవలసివుంటుంది. కచ్చితంగా కరెక్ట్ ధర్మకాంటా లాగా.

**ప్రశ్నకర్త:** కానీ ఈ ప్రకృతి ప్రకోపం– ఎక్కడైనా ప్లేన్ పడిపోవటం, అంతమంది చనిపోవటం లేదా ఏదైనా జ్వాలాముఖి పగలటం, రెండువేల మంది హతమవటం వంటి సందర్భాలలో అందరూ కలిసి చేసిన కర్మలకు కలిగే సామూహిక దండన పరిణామమా?

**దాదాశ్రీ:** అదంతా వాళ్ళ ఖాతాలో ఉన్న లెక్క. అంతమాత్రం లెక్కలో ఉన్నవారే చిక్కుతారు అందులో. వేరేవాళ్ళు చిక్కరు. ఈ రోజు ముంబై పోయి, ఆ తర్వాత ఇక్కడ రేపు భూకంపం వచ్చి, ముంబైవాళ్ళు ఎవరైనా ఇక్కడ ఉండి, ఆ ముంబైవాళ్ళు ఇక్కడ మరణిస్తే, అదంతా వారి లెక్కలో ఉన్నదే.

**ప్రశ్నకర్త:** అంటే ఇంతమంది ఎక్కడెక్కడ మరణిస్తున్నారో, ఐదువందలు, రెండువందల మంది అలాంటి సంఖ్యలో. ఇంతకు ముందెన్నడూ ఇంత పెద్ద సంఖ్యలో చావటం చూడలేదు. ఇంతమంది సామూహికంగా చనిపోవటం చూడలేదు. ఏమిటి, సామూహికంగా ఇంత పాపం జరుగుతుందా?

**దాదాశ్రీ:** ఇంతకు ముందు సమూహమే లేదు కదా! ఎర్ర జెండా వాళ్ళు బయలుదేరితే ఎంతమంది ఉంటారు? తెల్ల జెండావాళ్ళు ఎంతమంది ఉంటారు? ఇప్పుడు సమూహాలున్నాయి కనుకనే సామూహికంగా చేసే పని ఉంటుంది. పూర్వం సమూహాలు లేవు కదా!

**ప్రశ్నకర్త:** ఔను. .... అంటే ప్రకృతి ప్రకోపం సామూహిక పరిణామమే కదా! అనావృష్టి, ఎక్కడైనా వరదలు రావటం, భూకంపం వచ్చి ఎక్కడైనా లక్షలమంది చనిపోవటం.

**దాదాశ్రీ:** అంతా ఆ మనుషుల పరిణామమే.

**ప్రశ్నకర్త:** అంటే దండన పడే సమయంలో ఎక్కడున్నా సరే లాక్కొచ్చినట్లుగా ఇక్కడికి వచ్చేస్తుందా?

**దాదాశ్రీ:** ప్రకృతే దాన్ని అక్కడికి తీసుకునివచ్చేస్తుంది, ఉడికిస్తుంది, కాల్చివేస్తుంది. వాళ్ళని ప్లేన్‌లో తీసుకునివచ్చి ప్లేన్‌ని కిందపడేస్తుంది.

**ప్రశ్నకర్త:** ఔను దాదా! ఇలాంటి ఉదాహరణలు కనిపిస్తుంటాయి. వెళ్ళవలసినవాడు ఏదో కారణం చేత ఆగిపోతాడు. అసలు వెళ్ళవద్దనే అనుకునేవాడు, అతని టికెట్ తీసుకుని కూర్చుంటాడు, ఇక ప్లేన్ పడిపోయి ముక్కలౌతుంది.

**దాదాశ్రీ:** అంతా ఖాతాలో ఉన్న లెక్క. పద్ధతి ప్రకారమే న్యాయం. సరిగ్గా ధర్మకాంటా లాగానే. ఎందుకంటే దాని యజమాని లేడు కనుక. యజమానే ఉంటే, అన్యాయం జరిగివుండేది.

**ప్రశ్నకర్త:** ఎయిర్ ఇండియా ప్లేన్ ముక్కలైంది. అది అందరిపట్ల నిమిత్తంగా జరిగిందా? వ్యవస్థితమా?

**దాదాశ్రీ:** అంతా ఖాతాలోని లెక్కే. లెక్కలో లేకపోతే ఏదీ జరగదు.

## పాప పుణ్యాల ప్లస్ మైనస్ ఉండదు

**ప్రశ్నకర్త:** పాప కర్మ, పుణ్య కర్మల ప్లస్ మైనస్ (పరస్పరం కొట్టేయటం) జరిగి నెట్ రిజల్ట్ వస్తుంది, *భోగవటే* (సుఖం లేక దుఃఖాల సారాన్ని అనుభవించే) రూపంలో?

**దాదాశ్రీ:** లేదు ప్లస్ మైనస్ అవదు. కాని భోగవటాని తగ్గించవచ్చు. ప్లస్ మైనస్ నియమమైతే, ఈ ప్రపంచం మొదలైన దగ్గరి నుంచి ఎప్పుడూ లేక అసలు ఎప్పుడూ కూడా జరగలేదు. లేకపోతే తెలివైనవాళ్ళే లాభం పొందుతారు అలా చేసి. ఎందుకంటే వంద పుణ్యకార్యాలు చేసారు, పది పాపాలు చేసారు. ఆ పదింటినీ తగ్గించి నాకు మిగిలినవి తొంభై జమచేసుకోండి అంటారు. ఇక తెలివైన వారికైతే అందరికీ మజా వస్తుంది అందరికీ. అందుకే అంటారు ఈ పుణ్యాన్ని అనుభవించు, తర్వాత ఆ పది పాపాలను అనుభవించు అని.

**ప్రశ్నకర్త:** దాదా! అహంకారం లేకుండా మేము ఏదైనా సత్కార్యం మాచేత జరిగితే లేక ఏదైనా సంస్థ లేక హాస్పిటల్ మొదలైనవాటికి డబ్బు ఇస్తే, కర్మ ప్రకారం అనుభవించవలసిందేమైనా ఉంటే తగ్గిపోతుందా, ఇది నిజమా?

**దాదాశ్రీ:** లేదు తగ్గదు. ఎక్కువ తక్కువలు జరగవు. దాని వలన వేరే కర్మ బంధం ఏర్పడుతుంది. వేరే పుణ్యబంధం పడుతుంది. కానీ ఎవరినైనా గుద్దటానికి పోతే, దాని ఫలితమైతే అనుభవించవలసిందే. లేకపోతే ఈ వ్యాపారస్తులంతా మైనస్ చేసుకుని కేవలం లాభమే పొందుతారు. ఇది అలా జరిగేది కాదు. నియమమెంతో సుందరమైనది. ఒక గుద్దు గుద్దితే దాని ఫలితం అనుభవిస్తారు. వంద పుణ్యాలలోంచి రెండు మైనస్ అవవు. రెండు పాపాలు ఉంటాయి, వంద పుణ్యాలూ ఉంటాయి. రెండిటినీ విడివిడిగా అనుభవించవలసిందే.

**ప్రశ్నకర్త:** అంటే, శుభకర్మ చేసి, అశుభకర్మ కూడా చేస్తే, రెండిటి ఫలితాలు వేరువేరుగా వస్తాయా?

**దాదాశ్రీ:** అశుభంది అశుభ ఫలితం ఎలాగూ ఇస్తుంది. శుభంది శుభ ఫలితం ఇస్తుంది. ఏదీ తక్కువా ఎక్కువా అవదు. భగవాన్ దగ్గర నియమం ఎలా ఉంటుంది? మీరు ఈరోజు శుభకర్మ చేసారు, అంటే వంద రూపాయలు దానం చేసారు అంటే వంద రూపాయలను జమ కడతారు. అలాగే ఐదు రూపాయలను ఎవరినైనా తిట్టి అప్పు తీసుకుంటే, మీ ఖాతాలో ఐదు రూపాయలు అప్పు రాయటం జరుగుతుంది. దాన్ని తొంభైఐదు చెయ్యరు. ఆ ఐదు ఖర్చుగా తీసుకుంటారు, వంద జమగాను తీసుకుంటారు. ఇందులో పక్కా. లేకపోతే ఈ వ్యాపారస్తులకు దుఃఖమనేదే రాదు. అలా జరిగినట్లయితే జమాఖర్చులు కలిపితే జమే ఉంటుంది, ఎవరూ అప్పుడు మోక్షానికే పోరు. ఇక్కడ ఎప్పుడూ పుణ్యమే ఉంటుంది. ఇక మోక్షానికి ఎవరు పోతారు? నియమం ఏమిటంటే, వంద రూపాయలు జమ అవుతాయి, ఐదు ఖర్చులో కూడా పడుతుంది. బాకీ (మైనస్) తేల్చటం జరగదు. అందువలన జమకట్టినదాన్ని ఆ మనిషి అనుభవిస్తాడు. అది పుణ్యం మంచిగా అనిపించదు. పుణ్యం ఎక్కువగా పెరిగిపోయినా పది, ఇరవై రోజులు తింటారు, పెళ్ళిళ్ళు లాంటివి జరుగుతుంటే బాగనిపించదు. విసిగిపోతారు. ఎక్కువ పుణ్యం వలన కూడా విసిగిపోతారు. ఎక్కువ పాపం ఉన్నా విసిగిపోతారు. పదిహేనురోజులపాటు సెంటు, అత్తరు పూసుకుని, బాగా తిండి తిన్నా, పొంగలి తినటానికి ఇంటికి పరిగెత్తుతారు. ఎందుకంటే అది నిజమైన సుఖం కాదు. కల్పిత సుఖం. నిజమైన సుఖం పట్ల ఎప్పుడూ అభావం

పుట్టదు. ఆత్మకి చెందిన నిజమైన సుఖం ఏదైతే ఉంటుందో, దానిపట్ల అభావం ఎప్పుడూ కలుగదు. ఇది కల్పిత సుఖం.

## కర్మబంధం నుండి ముక్తి మార్గం...

**ప్రశ్నకర్త:** పునర్జన్మలో కర్మబంధాన్ని తగ్గించుకునే మార్గమేమిటి? సాధారణంగా మనకి అనిపించేదేమిటంటే, పూర్వ జన్మలో మనం మంచి లేక చెడు కర్మలను చేసివున్నామని. మరి వాటి నుంచి తప్పించుకునే మార్గమేమిటి?

**దాదాశ్రీ:** ఎవరైనా నిన్ను వేధిస్తుంటే, పూర్వజన్మలో ఇతని పట్ల దుర్వ్యవహారం చేసానని, ఇది ఇప్పుడు దాని ఫలితమే ఇస్తోందని అర్థం చేసుకుని, శాంతి, సమతలతో దానికి పరిష్కారం తెచ్చుకోవాలి. శాంతంగా ఉండలేక మరో బీజాన్ని వేసుకుంటావు నువ్వు. అతని కోసం చెడు ఆలోచన కూడా రాకూడదు. 'నేను నా వాటాని అనుభవిస్తున్నాను. ఇతను చేసేదంతా నా పాపం మూలంగానే చేస్తున్నాడు' అనుకోవాలి. నేను నా పాపాన్నే అనుభవిస్తున్నాను అని భావిస్తే నీవు దాన్నుంచి విడుదలౌతావు. వాస్తవానికి మీ కర్మోదయం వలనే అతను మీకు దుఃఖాన్ని కలిగిస్తాడు. అతను నిమిత్తుడు. జగత్తంతా నిమిత్తమే, దుఃఖాన్ని కలిగించేవాడు, దారిలో వంద డాలర్లు తీసుకునేవాడు, అందరూ నిమిత్తులే. అంతా మీ లెక్కలోనిదే. మీకు ప్రథమ బహుమతి ఎక్కడి నుండి వచ్చింది? వీళ్ళకెందుకు రాలేదు? వంద డాలర్లు తీసుకుంటే అది బహుమతి అనిపించుకోదా?

## కర్మను అనుభవించటంలో ప్రార్థన మహత్తు

**ప్రశ్నకర్త:** నేను ఈ ప్రశ్న అడుగుతున్నాను, ప్రారబ్ధం తయారైంది, ఎవరైనా వ్యాధి బారిన పడబోతున్నారు లేదా ఏమైనా నష్టం జరుగబోతోందంటే, అప్పుడు ప్రార్థన చేయటం వలన దానిలో మార్పు చేయగలుగుతామా?

**దాదాశ్రీ:** అదేమిటంటే, ప్రారబ్ధంలో మూడు భాగాలుంటాయి. ప్రారబ్ధం మూడు రకాలుగా ఉంటుంది. ఒక రకం ఏమిటంటే, అది ప్రార్థన చేస్తే తొలగిపోతుంది.

రెండవ రకం మీరు చేసే సాధారణ పురుషార్థంతో పోతుంది. మూడవ రకం ఎలాంటిదంటే, మీరు ఎంత పురుషార్థమైనా చేయండి కానీ అనుభవించక వేరే దారి ఉండదు. చాల గాఢంగా ఉంటుంది. ఏ వ్యక్తయినా తన దుస్తుల మీద ఉమ్మేసి, దాన్ని ఉతకటానికి పోతే అది తేలిగ్గా ఉంటే నీటితో కడిగితే పోతుంది. కాని అది గాఢంగా ఉంటే?

**ప్రశ్నకర్త:** పోదు.

**దాదాశ్రీ:** అలాగే గాఢమైన కర్మని నికాచిత్ కర్మ అంటారు.

**ప్రశ్నకర్త:** కానీ కర్మ చాల గాఢమైనదైతే ప్రార్థనతో కూడా తేడా ఏమీ రాదా?

**దాదాశ్రీ:** ఎటువంటి తేడా రాదు. కానీ, ప్రార్థన వలన ఆ సమయంలో హాయిగా ఉంటుంది.

**ప్రశ్నకర్త:** అనుభవించే శక్తి లభిస్తుందా?

**దాదాశ్రీ:** లేదు. మీకు కలిగిన దుఃఖం ఏదైతే ఉందో, ఆ దుఃఖంలో ప్రార్థన కారణంగా సుఖం చోటుచేసుకుంటుంది. కానీ, ప్రార్థన నిలవటం కష్టం. సంయోగాలన్నీ ప్రతికూలంగా ఉంటే, మనసు విచిలితమైతే, ఆ సమయంలో ప్రార్థన నిలవటం కష్టం. అలాంటి సమయంలో నిలిస్తే చాల ఉత్తమమని చెప్పవచ్చు. అప్పుడు దాదా భగవాన్ లాంటి వాళ్ళని గుర్తుతెచ్చుకుని పిలిచి, ఎవరైతే శరీరంలో ఉండరో, శరీరానికి యజమాని కారో, వాళ్ళని గుర్తు తెచ్చుకుని పిలిచినట్లయితే అది నిలుస్తుంది, లేకపోతే నిలవదు.

**ప్రశ్నకర్త:** లేకపోతే ఆ సంయోగాల మధ్య ప్రార్థన గుర్తుకే రాదు?

**దాదాశ్రీ:** గుర్తే రాదు. గుర్తుకి రాకుండా మాయం చేస్తుంది, ధ్యాస కూడా ఎగిరిపోతుంది.

## దేవీ దేవతల మొక్కుల వలన కర్మబంధం ఏర్పడుతుందా?

**ప్రశ్నకర్త:** ఎవరైనా దేవీదేవతలకు మొక్కుకుంటే కర్మబంధం ఏర్పడుతుందా?

**దాదాశ్రీ:** మొక్కుల వలన కర్మబంధం తప్పక ఏర్పడుతుంది. మొక్కు అంటే వాళ్ళ నుంచి మనం వారి దయాదాక్షిణ్యాలను కోరుకుంటున్నామని. దయ అయితే దొరుకుతుంది కానీ మీరు దానికి బదులుగా చేసే దానితో కర్మ ఏర్పడుతుంది.

**ప్రశ్నకర్త:** సంత పురుషుల సహవాసంతో కర్మబంధం వదిలిపోతుందా?

**దాదాశ్రీ:** కర్మబంధం తగ్గవచ్చు, పుణ్య కర్మ బంధం ఏర్పడుతుంది. కానీ దానివలన అతనికి నష్టమేమీ కలుగదు. పాపబంధమైతే ఏర్పడదు.

## కర్మబంధం ముందు జాగృతి

**ప్రశ్నకర్త:** కర్మబంధం ఏర్పడకుండా ఉండే ఉపాయం ఏమిటి?

**దాదాశ్రీ:** చెప్పానుగా, వెంటనే భగవాన్ కి చెప్పుకోండి, 'అరెరె, నేను అలాంటి చెడు ఆలోచన చేసాను. మరి అలా వచ్చినవి వాటి లెక్క ప్రకారం అప్పటివరకు ఉంటాయి. కానీ నాకు ఇవి ఇప్పుడు ఎక్కడినుంచి వచ్చాయి అనిపించింది. నేను నా లెక్కలో వేసుకున్నాను. అందుకు నేను క్షమాపణ కోరుకుంటున్నాను. మరోసారి అలా చేయను' అని.

**ప్రశ్నకర్త:** ఎవరైనా ఖూనీ చేసి, తర్వాత పశ్చాత్తాప పడి, భగవాన్‌తో అలా చెప్పినట్లయితే, కర్మ ఎలా వదిలిపోతుంది?

**దాదాశ్రీ:** ఔను వదిలిపోతుంది. ఖూనీచేసి ఆనందపడితే చెడు కర్మ అంటుకుంటుంది కానీ, ఖూనీ చేసి పశ్చాత్తాపపడితే కర్మ తేలికైపోతుంది.

**ప్రశ్నకర్త:** ఏం చేసినా కర్మబంధమైతే పడింది కదా?

**దాదాశ్రీ:** బంధం పడి వదులుతుంది కూడా. హత్య జరిగింది కదా, ఆ కర్మ వీడిపోయింది. ఆ సమయంలో బంధం ఎలా పడుతుంది? మనసులో ఒకవేళ, ఖూనీ చెయ్యవలసిందే అనుకుంటే. అప్పుడు కొత్త బంధం ఒకటి ఏర్పడుతుంది. ఈ కర్మ వదిలినప్పుడు లేక వదులుతున్నప్పుడు పశ్చాత్తాపపడితే అది వీడిపోతుంది. కొట్టటం చాల నష్టం చేస్తుంది. కొట్టటం వలన అపకీర్తి వస్తుంది, శరీరంలో రకరకాల రోగాలు ఉత్పన్నమౌతాయి. వాటిని అనుభవించవలసివస్తుంది. ఇక్కడికిక్కడే అనుభవించాలి. కొత్తగా గాఢ కర్మేమీ అంటుకోదు. అది కర్మ ఫలం. దాన్ని అనుభవించాలి. కొట్టటం కర్మోదయం వల్లనే జరిగింది. కొట్టినందువలన కర్మఫలాన్ని అనుభవించాలి. కానీ హృదయపూర్వకంగా పశ్చాత్తాపపడితే, కొత్త కర్మ ఢీలా పడిపోతుంది. కొట్టటం వలన కొత్త కర్మ ఎప్పుడు పట్టుకుంటుంది? 'కొట్టవలసిందే' అది కొత్త కర్మ. ఇచ్ఛాపూర్వకంగా ఆనందపడుతూ కొట్టినట్లయితే గాఢమైన కర్మ అంటుకుంటుంది. అదే పశ్చాత్తాపంతో అయితే కర్మ ఢీలా పడుతుంది. ఉల్లాసంగా బంధించుకున్న కర్మ, పశ్చాత్తాపంతో నశిస్తుంది.

ఒక పేదవాడిని అతని భార్యాపిల్లలు, తినటానికి మాకు మాంసం తీసుకునిరారు అని వేధిస్తుంటే, 'డబ్బులు లేవు ఎలా తినిపించను?' అంటాడు. అందుకు అతని భార్య, 'జింకని చంపి తీసుకునిరా' అంటుంది. అతను మారుమాట్లాడకుండా జింకని చంపి తీసుకునివచ్చి తినిపిస్తాడు. దానివలన అతనికి దోషం అంటింది. అలాంటి జింకనే రాజకుమారుడు వేటాడటానికి వెళ్తాడు. అతను వేటాడి సంతోషపడ్డాడు. ఇద్దరూ జింకను చంపినవాళ్ళే. ఇతను తన సరదా కోసం చంపాడు. కానీ బీదవాడు తినటం కోసం చంపుతాడు. ఇక తిన్నవాళ్ళకి దాని ఫలితంగా మనిషి నుంచి జంతువౌతాడు ఆ పేదవాడు! రాజకుమారుడు సరదా కోసం చంపాడుకానీ తినడు. ఎదుట ఉన్నదాన్ని చంపేస్తాడు, తనకంటూ ఏ లాభం లేకుండానే. తనకీ ఏ లాభమూ లేదు, అనవసరంగా వేటాడి చంపేస్తాడు. అందువలన దాని ఫలితం అతనికి నరకగతి వస్తుంది. కర్మ ఒకలాంటిదే కానీ భావాలు వేరువేరు. బీదవాడినైతే అతని పిల్లలు వేధిస్తున్నారు. అందువలన అతన్ని పాపం తలవచ్చు. కానీ ఇతను తన సరదా కోసం జీవులను చంపుతాడు. షికారు చేసే సరదా ఉంటుంది కదా! ఆ

తర్వాత జింక అక్కడే పడివుంటుంది. రాజుకి దానితో పనేమీ లేదు. కానీ ఏమంటాడు? 'చూసావా, ఎగ్జాక్ట్ గురి చూసి కొట్టాను' అని. అలా అని పడేసాడు దాన్ని. మనం ఈ ట్రాఫిక్ లాస్ ని అర్థం చేసుకోకపోతే, ట్రాఫిక్‌లో చచ్చేపోతాము కదా, ఎదురెదురుగా! కానీ అది అందరికీ తెలుసు. 'ఇది' తెలియదు కనుక, నాలాంటి అర్థమయేటట్లుగా చెప్పే వాళ్ళు కావాలి.

## ఉరిశిక్ష వేసిన జడ్జ్‌కి ఎటువంటి బంధం పడుతుంది?

ఒక జడ్జ్ నన్ను అడిగాడు, 'అయ్యా, మీరు నాకు జ్ఞానమైతే ఇచ్చారు. ఇప్పుడు నేను కోర్టులో ఉరిశిక్ష విధించాలా లేదా?' అని. అందుకు నేను, 'ఉరిశిక్ష వేయక మీరేం చేస్తారు మరి?' అంటే, 'కానీ, అలా వేస్తే నాకు దోషం అంటుకుంటుంది' అన్నాడతను.

అప్పుడు నేను అతనికి ఒక పద్ధతిని చెప్పాను. మీరు అప్పుడు ఏం చేయాలంటే, 'హే భగవాన్, ఇలాంటి పని నా పనిలో భాగమెందుకు అయింది?' అనుకుంటూ హృదయపూర్వకంగా ప్రతిక్రమణ చేయాలి. తర్వాత, గవర్నమెంట్ నియమానుసారం పనిచేస్తూ పోవాలి.

**ప్రశ్నకర్త:** ఎవరికైనా మనం దుఃఖం కలిగించి, తర్వాత ప్రతిక్రమణ చేసినా, దానివలన అతనికి చాల భారీ స్థాయిలో హృదయానికి దెబ్బ తగిలితే, దాని వలన మనకి కర్మబంధం ఏర్పడదా?

**దాదాశ్రీ:** మనం అతని పేరుతో ప్రతిక్రమణ చేస్తూవుండాలి. అతనికి ఎంత దుఃఖం కలిగిందో అంత ప్రతిక్రమణ చేయాలి. మనమైతే ప్రతిక్రమణ చేస్తూనే వుండాలి. మనకి వేరే బాధ్యతేమీ లేదు.

ఏ పనికైనా పశ్చాత్తాపపడితే, ఆ కార్య ఫలం, రూపాయలో పన్నెండు అణాల వరకు నశిస్తుంది. ఇక ఫలితం, కాలిపోయిన తాడులా వస్తుంది. ఆ కాలిపోయిన తాడు మరుజన్మలో ఇట్టే ఎగిరిపోతుంది. ఏ క్రియైనా వ్యర్థంగా పోదు. ప్రతిక్రమణ

వలన ఈ తాడు కాలిపోతుంది. కానీ డిజైన్ అలాగే ఉండిపోతుంది. ఇక తర్వాత జన్మలో ఏం చెయ్యాలి? ఒట్టిగా విదిలించండి అంతే ఎగిరిపోతుంది.

## జపతపాల వలన కర్మ బంధం పడుతుందా లేక పోతుందా?

**ప్రశ్నకర్త:** జపతపాల వలన కర్మ బంధం పడుతుందా లేక పోతుందా?

**దాదాశ్రీ:** అందులో కర్మబంధం పడుతుంది కదా! ప్రతి పనిలోను కర్మబంధం తప్పక ఏర్పడుతుంది. రాత్రిపూట నిద్రపోతున్నపుడు కూడా కర్మబంధం ఏర్పడుతుంటుంది. ఈ జపతపాలు చేస్తారు కదా, వాటితో కర్మబంధం పెద్దదే పడుతుంది. కానీ అవి పుణ్య బంధాలు. దానివలన వచ్చే జన్మలో భౌతిక సుఖాలు ప్రాప్తిస్తాయి.

**ప్రశ్నకర్త:** అయితే కర్మను నశింపజేయటానికి ధర్మానికున్న శక్తి ఎంత?

**దాదాశ్రీ:** ధర్మం, అధర్మం రెండూ కర్మని నశింపజేస్తాయి. ప్రాపంచిక బంధాలతో కర్మ ఏర్పడితే, విజ్ఞానం ఉన్నట్లయితే వెంటనే కర్మలను నశింపజేస్తుంది. విజ్ఞానం ఉంటే కర్మ నాశనం జరుగుతుంది. ధర్మాచరణతో పుణ్యబంధం ఏర్పడుతుంది. అధర్మంతో పాప కర్మ ఏర్పడుతుంది. ఆత్మజ్ఞానంతో కర్మలు నాశనమౌతాయి, భస్మీభూతమౌతాయి.

**ప్రశ్నకర్త:** ధర్మాధర్మాలు రెండిటినీ నశింపజేసేదాన్ని ధర్మం అని ఎలా అంటాము?

**దాదాశ్రీ:** ధర్మం వలన పుణ్య కర్మ అంటుకుంటుంది, అధర్మం వలన పాప కర్మ అంటుకుంటుంది. ఇప్పుడు ఎవరైనా ఒక గుద్దు గుద్దితే ఏమౌతుంది. ఎవరైనా మిమ్మల్ని గుద్దితే మీరు ఏం చేస్తారు? అతనికో రెండు వేస్తారు కదా! డబల్ చేసి ఇస్తారు. నష్టం కలుగకుండా ఇస్తారు డబల్ చేసి. అది మీ పాపం ఉదయించిన సమయం కనుకనే అతనికి మిమ్మల్ని గుద్దాలనే ఆలోచన వచ్చింది. మీకు కలిగిన

కర్మోదయం, వేరేవాళ్ళతో కొట్టిస్తుంది. కొట్టినవాడు నిమిత్తుడయ్యాడు. ఇప్పుడు ఎవరైనా గుద్దినట్లయితే, 'మన లెక్క పూర్తయిపోయింది. నేను జమకట్టేసుకుంటాను' అనండి, జమకట్టుకోండి. ఇంతకు ముందు ఇచ్చాను, ఇప్పుడు అతను వాపసు ఇస్తున్నాడు. జమచేసుకోవాలి, మళ్ళీ అప్పు ఇవ్వవద్దు. ఇష్టమైతే అప్పు ఇవ్వండి. ఇష్టమేనా? లేదా? అయితే అతనికి కొత్త అప్పు ఇవ్వకండి.

మీది పుణ్యం ఉదయించిన కర్మయితే ఎదుటి మనిషి మంచిగా మాట్లాడుతాడు. పాపం ఉదయించిన కర్మయితే ఎదుటివాడు తిట్లు తిడతాడు. అందులో దోషం ఎవరిది? అందువలన మనం, 'నాదే ఉదయ కర్మ, ఎదుటివాడు నిమిత్తుడు' అనుకోవాలి. అలా చేసినట్లయితే తన దోషాన్ని *నిర్జర* (ఆత్మ ప్రదేశం నుంచి కర్మలను వేరుచేయటం) జరిగిపోతుంది. ఇక కొత్త బంధం ఏమీ ఏర్పడదు.

## కర్మ, అకర్మ దశల స్థితి

**ప్రశ్నకర్త:** నా ఉద్దేశ్యంలో, తప్పు ఎవరు చేసినా కర్మ అంటుకుంటుంది.

**దాదాశ్రీ:** మంచి పనికి బంధం పడదా?

**ప్రశ్నకర్త:** మంచి, చెడు రెండిటితోను కర్మబంధం ఏర్పడుతుంది కదా?

**దాదాశ్రీ:** అరె, ఈ సమయంలో కూడా మీరు కర్మ బంధాన్ని ఏర్పరచుకుంటున్నారు. ఈ సమయంలో గొప్ప పుణ్య కర్మ బంధాన్ని వేసుకుంటున్నావు. కానీ ఏ కర్మ బంధమైనా ఎప్పుడూ పడని రోజంటూ ఎప్పటికీ రాదు కదా? దానికి కారణమేమిటి?

**ప్రశ్నకర్త:** మంచో, చెడో ఏదో ఒక ప్రవృత్తి అయితే ఉంటుంది కదా?

**దాదాశ్రీ:** ఔను. కానీ అలాంటి కర్మ బంధం పడని మార్గం లేదా? భగవాన్ మహావీర్ ఏ విధంగా కర్మబంధంలోకి పడకుండా ముక్తులైయ్యుంటారు? ఈ దేహం ఉన్నంతకాలం కర్మలు ఉంటూనేవుంటాయి. మరుగుదొడ్డికి పోవాలి, అన్నీ చెయ్యాలి కదా?

**ప్రశ్నకర్త:** ఔను, కానీ కర్మబంధ ఫలాన్ని తిరిగి అనుభవించవలసి వుంటుంది కదా?

**దాదాశ్రీ:** కర్మబంధం ఉంటేనే కదా తిరిగి మరో జన్మ తప్పక వచ్చేది! అంటే కర్మ బంధం ఏర్పడితే మరో జన్మకి పోవలసిందే! కానీ ఈ జన్మలో మహావీర్‌కి మరుజన్మలోకి పోవలసిన అవసరం పడలేదు. అంటే ఏదో మార్గమైతే ఉంది కదా? కర్మ చేసిన తర్వాత కూడా కర్మ బంధం ఏర్పడనటువంటిది?

**ప్రశ్నకర్త:** ఉండేవుండాలి.

**దాదాశ్రీ:** కర్మబంధం పడగూడదనే ఇచ్ఛయితే మీకు ఉంటుందా? కర్మాచరణలో ఉంటూనే కర్మబంధం పడని విజ్ఞానం ఒకటి ఉంది. ఆ విజ్ఞానాన్ని తెలుసుకుంటే ముక్తులౌతారు.

## అజ్ఞానమే అవరోధం కాని, కర్మ కాదురా బాబూ...

**ప్రశ్నకర్త:** మన కర్మఫల స్వరూపమే ఈ జన్మ లభించటం కదా?

**దాదాశ్రీ:** ఔను. జీవితమంతా కర్మలను అనుభవించటమే అవుతుంది. ఒకవేళ రాగద్వేషాలకు పోతే, అందులోంచి మరో కొత్త కర్మ తలెత్తుతుంది. రాగద్వేషాలు లేకపోతే ఏమీ లేదు.

కర్మతో ఏ బాధా లేదు. ఈ శరీరం ఉంది కనుక కర్మ చేయటం తప్పదు. కానీ రాగద్వేషాలతోనే బాధంతా. వీతరాగులేం చెప్తారు, వీతరాగులవమని అంటారు.

ఈ ప్రపంచంలో ఏ పని చేస్తున్నా సరే, అందులో పనికి ఏ విలువా లేదు. కానీ దాని వెనుక రాగద్వేషాలుంటే అప్పుడే మరోజన్మకి ఖాతా తెరుచుకుంటుంది. రాగద్వేషాలు లేకపోతే, మీ బాధ్యతేమీ ఉండదు.

పుట్టిన దగ్గరి నుంచి చనిపోయేంత వరకు ఈ శరీరం అనివార్యం. అందులో రాగద్వేషాలున్నంతవరకే కర్మబంధం ఏర్పడుతుంది.

అందువలన వీతరాగులు ఏమంటారు, వీతరాగివై మోక్షానికి పొమ్మంటారు.

ఎవరైనా నన్ను తిట్టినట్లయితే నాకు అర్థమౌతుంది, వాళ్ళు ఈ అంబాలాల్ పటేల్‌ని తిడుతున్నారని. పుద్గల్‌ని తిడుతున్నారని. ఆత్మని వాళ్ళు తెలుసుకోనేలేరు, గుర్తించనేలేరు కనుక 'నేను' దాన్ని స్వీకరించను. 'నన్ను' స్పర్శించనేలేదు. నేను వీతరాగిగా ఉంటాను. నేను ఆ విషయంలో రాగద్వేషాలుండవు. అందువలన కేవలం ఒకటి లేక రెండు జన్మల తర్వాత అంతా అయిపోతుంది.

వీతరాగులు చెప్పేది ఇంతే, 'కర్మ కాదు అవరోధం కలిగించేది, నీ అజ్ఞానమే అవరోధం!' అని. అజ్ఞానం ఎవరిది? 'నేనెవరు' అతనిది. దేహం ఉన్నంతవరకు కర్మ నడుస్తూనేవుంటుంది. కానీ అజ్ఞానం పోతే కర్మబంధం ఆగిపోతుంది.

## కర్మ ఎప్పుడు నిర్జరమౌతుంది?

**ప్రశ్నకర్త:** కర్మలు ఎప్పుడు ఆగిపోతాయి?

**దాదాశ్రీ:** 'నేను శుద్ధాత్మను' అనే అనుభవం కలగాలి. అంటే నువ్వు శుద్ధాత్మవవగానే కర్మబంధాలు ఆగిపోతాయి. కర్మ నిర్జరమౌతూపోతుంది, కర్మ బంధం ఆగిపోతుంది.

కర్మబంధం పడకుండా ఉండే మార్గమేమిటి? స్వభావ-భావంలోకి రావాలి. 'జ్ఞానిపురుష్' ఎప్పుడైతే నీ స్వస్వరూపాన్ని నీకు తెలిసేటట్లుగా చేస్తాడో, దాని తర్వాత కర్మబంధాలు ఉండవిక. కొత్త కర్మలు చార్జ్ అవవు. పాత కర్మలు డిశ్చార్జ్ అవుతుంటాయి. కర్మలన్నీ తీరిపోయినపుడు, చివరకు మోక్షం కలుగుతుంది.

ఇందులో చెప్పిన కర్మ విషయాలు మీకు అర్థమయ్యాయా? కర్త అవుతేనే కర్మబంధం. కర్తృత్వ భావన పోతే కర్మబంధం ఉండదు. అంటే మీరు ఈ రోజు కర్మబంధం వేసుకుంటున్నారు కానీ, మీ కర్తృత్వ భావనను పోగొడతాను, ఆ తర్వాత కొత్త కర్మబంధాలు పడవు, పాత కర్మలను అనుభవిస్తుండండి. అంటే, పాత లెక్క తీరిపోతుంది, కాజ్ ఏర్పడదు. కేవలం 'ఎఫెక్ట్' మాత్రమే ఉంటుంది. తర్వాత 'ఎఫెక్ట్' ని కూడా పూర్తిగా అనుభవించిన తర్వాత, సంపూర్ణ మోక్ష ప్రాప్తి కలుగుతుంది.

**జై సచ్చిదానంద**

# తెలుగులో దాదా భగవాన్ పుస్తకాలు

| | |
|---|---|
| 1. | అన్ని చోట్లా సర్దుబాటు |
| 2. | విభేదాలను తొలగించడానికి |
| 3. | ఎలాగైనా జస్టిస్ జరిగింది |
| 4. | బాధితుడు తప్పిదము |
| 5. | క్రోధం |
| 6. | చింత |
| 7. | నేను ఎవరు? |
| 8. | భావనతో మెరుగుపడతాయి జన్మ-జన్మలు |
| 9. | మృత్యు సమయం దానికి ముందు, దాని తర్వాత... |
| 10. | ఆత్మ సాక్షాత్కారం |
| 11. | మానవ ధర్మం |
| 12. | సేవ, పరోపకారం |
| 13. | ప్రతిక్రమణ |
| 14. | భార్యాభర్తల దివ్య వ్యవహారం |
| 15. | అంతఃకరణ స్వరూపం |
| 16. | పాప-పుణ్యం |
| 17. | తల్లి-తండ్రి, పిల్లల వ్యవహారం |
| 18. | దాదా భగవాన్? |
| 19. | కర్మ విజ్ఞానం |


❖ తెలుగులో మరిన్ని పుస్తకాలు జోడించబడుతున్నాయి మరియు త్వరలో అందుబాటులోకి వస్తాయి.

❖ దాదా భగవాన్ పుస్తకాలు వివిధ భాషలలో అందుబాటులో ఉన్నాయి. గుజరాతీ, హిందీ, ఇంగ్లీష్, మరాఠీ, తెలుగు, కన్నడ, ఒరియా, మలయాళం, బెంగాలీ, పంజాబీ, అస్సామీ, తమిళం, జర్మన్, స్పానిష్, రష్యన్, మొదలైనవి.

❖ 'దాదావాణి' పత్రిక ప్రతి నెలా మూడు భాషలలో ప్రచురితమవుతుంది : గుజరాతీ, హిందీ & ఇంగ్లీష్.

❖ అన్ని దాదా భగవాన్ పుస్తకాలు మరియు మ్యాగజైన్‌లు ఆన్‌లైన్ పుస్తక దుకాణంలో కూడా అందుబాటులో ఉన్నాయి : https://store.dadabhagwan.org

## దాదా భగవాన్ ఫౌండేషన్ తెలుగు యూట్యూబ్ ఛానల్




❖ ఇది అడాలజ్ దాదా భగవాన్ ఫౌండేషన్ యొక్క అధికారిక తెలుగు యూట్యూబ్ ఛానెల్.

❖ దిగువ లింక్ నుండి తెలుగు భాషలో సత్సంగ వీడియోలను చూడండి.

**'Dada Bhagwan Foundation Telugu' Channel:**

https://dbf.adalaj.org/yttelugu

*Open Link OR*

*Scan QR*

YouTube

---

*Dada Bhagwan Foundation Youtube video channels are available in other regional languages: Gujarati, Hindi, Marathi, Bengali, Tamil, Telugu, Kannada, Malayalam, Spanish, Portuguese, etc.*

# Persons to Contact

## Dada Bhagwan Foundation


**Adalaj** : **Trimandir**, Simandhar City, Ahmedabad-Kalol Highway
P/O: Adalaj, Dist. Gandhinagar - 382421, Gujarat, India.
Tel: +91-9328661166 / 9328661177
E-mail : info@dadabhagwan.org

**Mumbai** : **Trimandir**, Rushivan, Kajupada, Borivali (E)
Tel: +91-9323528901


| | | | |
|---|---|---|---|
| **Kolkata:** | 9830093230 | **Delhi:** | 9810098564 |
| **Jaipur:** | 9351408285 | **Chennai:** | 7200740000 |
| **Bhopal:** | 9425024405 | **Patna:** | 7352723132 |
| **Indore:** | 9039936173 | **Amravati:** | 9422915064 |
| **Raipur:** | 9329644433 | **Bangalore:** | 9590979099 |
| **Chandigarh:** | 9780732237 | **Hyderabad:** | 9989877786 |
| **Kanpur:** | 9452525981 | **Pune:** | 9422660497 |
| **Bhubaneswar:** | 8763073111 | **Jalandhar**: | 9814063043 |
| **Varanasi:** | 9795228541 | **Sangli:** | 9423870798 |

| | |
|---|---|
| **USA: Dada Bhagwan Vignan Institute**<br>Tel: + 1-877-505-DADA (3232)<br>Email: info@us.dadabhagwan.org | **U.K: Dada Darshan (UK)**<br>Tel: +44 330-111-DADA (3232)<br>Email: info@uk.dadabhagwan.org |
| **Germany** : +49 700 32327474<br>**UAE** : +97 1557316937<br>**Kenya** : +25 4722722063<br>**Dubai** : +971 501364530 | **Australia** : +61 421127947<br>**Singapore** : +65 81129229<br>**New Zealand** : +64 210376434 |

Website : www.dadabhagwan.org



## కర్తృత్వ భావనతో కర్మబంధం

కర్మబంధం ఎలా పడుతుంది? 'నేను చేస్తున్నాను' అనేది కర్తృత్వ భావం. చేసేదే మరొకరు కానీ, నేను చేసాను అని ఆరోపించుకుంటారు. ఈ కర్తృత్వ భావం వలనే కర్మబంధం ఏర్పడుతుంది. 'కర్త ఎవరు?' అన్నది ఇప్పుడు తెలుసుకుంటేనే కర్మబంధం ఉండదు, ముక్తి కలుగుతుంది.

-దాదాశ్రీ

मूल दीपक से प्रकटे दीपमाला

dadabhagwan.org

9 788198 166784

Printed in India

Price ₹75